ఆంధ్రపత్రిక సంస్థ నుంచి వెలువడే
నవనవనీత పక్షపత్రిక
కలువపూలు
చదవండి.
విడి ప్రతి రూ. 1-50

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA Regd. No. H/HD 221 – Licenced to post Without prepayment – హైదరాబాదు – శుక్రవారం – 21-9-1984 – సంపుటం 71 – సంచిక 170 – పుట 8 – వెల 70 పైసలు HYDERABAD EDITION

స్వాస్ మింట్స్
అమృతాంజన్ లిమిటెడ్
వారి మీరాక గావు తయారి

విశ్వాసతీర్మానానికి 161 ఓట్లు; ప్రతిపక్షాల వాకౌట్

బలపరీక్షలో ఎన్టీఆర్ గెలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాదు, సెప్టెంబరు 20:

శ్రీ ఎన్. టి. రామారావు నాయకత్వంలోని మంత్రిమండలి పట్ల విశ్వాసాన్ని ప్రకటించే తీర్మానాన్ని రాష్ట్ర శాసనసభ గురువారం ఏకగ్రీవంగా ఆమోదించింది.

ఈ విశ్వాస తీర్మానంపై వోటింగ్ జరిగే సమయంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావుకు చెందిన తెలుగుదేశం శాసనసభ్యులుగానీ, కాంగ్రెస్ (ఐ), మజ్లిస్ పార్టీల సభ్యులు గానీ సభలో లేరు.

ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ప్రతిపాదించిన ఈ విశ్వాస తీర్మానానికి అనుకూలంగా 161 మంది వోటు వేశారనీ, ప్రతికూలంగా ఎవరూ లేరని సభాపతి శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం ప్రకటించారు.

ఇంతవరకు శ్రీ భాస్కరరావుకు మద్దతు ప్రకటించి, ఆయన మంత్రివర్గంలో మంత్రిగా ఉండిన శ్రీ ఎ. భీమ్‌రెడ్డి ఒక్కడూ ఈ రోజు సభలో శ్రీ రామారావుకు అనుకూలంగా ఓటు వేశారు.

విశ్వాస తీర్మానం ఆమోదించిన వెంటనే సభాపతి శాసనసభను నిరవధికంగా వాయిదా వేశారు.



విశ్వాస తీర్మానంపై వోటింగ్ పలితాలు సభాపతి ప్రకటించిన వెంటనే తీర్మానానికి అనుకూలంగా 161 మంది వచ్చినట్లు సభాపతి వెల్లడించగానే ముఖ్యమంత్రి శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి 111 ఉండి ఉండాలనుకుంటూ తిరిగి లెక్కించవలసిందిగా సభాపతిని కోరారు.

వోటింగ్‌లో పాల్గొన్న సభ్యుల సంఖ్యను రికార్డు చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ రామారావు, మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి సభాపతికి విజ్ఞప్తి చేశారు.

ఈ తీర్మానంపై తిరిగి లెక్కింపు జరుగుతున్న సమయంలో అంతకు సుమారు గంట క్రితం సభాపతి ఎన్నిక వంద రూపంలో ఎన్నిక జరుగుతున్న విధానానికి నిరసనగా సభ నుండి వాకౌట్ చేసిన శ్రీ నాదెండ్ల భాస్కరరావు వర్గం, కాంగ్రెస్ (ఐ) మజ్లిస్ పార్టీలకు చెందిన సభ్యులు సభలో ప్రవేశించారు.

శ్రీ భాస్కరరావు సభాపతిని ద్వేషించి, అధ్యక్షా విశ్వాస తీర్మానాన్ని చేపట్టారా అని ప్రశ్నించారు. ఈ దశలో బి. జె. పి. నాయకుడు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు లేచి ఏదో అభ్యంతరం తెలిపి సభ నుండి వెళ్లిపోయారు.

[6వ పేజీ చూడుడు]

రాజకీయాల్లో నీతిచావలేదని నిరూపించారు : ఎమ్.ఎల్.ఏ.లకు ఎన్.టి.ఆర్ అభినందన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 20:

ఆకర్షణలకు ప్రలోభాలకు, ఆపేక్షలకు ఎరలకు ఆశలకు అతీతులై, ధర్మానికి, సత్యానికి బద్ధులై, కుటుంబాలకు దూరమై ఏకోదయులు పోయినా, రన్నకొడుకులు కూలినా చలించకుండా ఆదర్శాన్ని అంటిపెట్టుకొని ఉంటూ, నాటికింకా రాజకీయాల్లో నీతిగా బ్రతుకవచ్చని మీరు నిరూపించారు. అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు తనకు మద్దతునిచ్చిన శాసన సభ్యులకు, తె. దే. కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి సాయంకాలం లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగిన ప్రజా విజయోత్సవ సభలో ముఖ్యమంత్రి శ్రీ రామారావు పట్టుసడలని నందీ బజారులో కిట్టనివుగా ఆస్వాస్థ్యం హత్య చేయబడుతుంటే అన్యాయాన్ని సహించలేక తమకు తాముగా స్పందించి, ఉద్యమించి, వీర రక్తాన్ని ధారపోసిన మహనీయమూర్తులే తెలుగునాడును పునఃప్రతిష్ఠించారన్నారు.

ఈ చరిత్రాత్మక పోరాటంలో ఒక ఉరికాదు, ఒక వాడకాదు. దేశమే వొక్కటై నిలిచిందని శ్రీ ఎన్.టి.ఆర్. పేర్కొంటూ ప్రజాస్వామ్య విధాన పరిరక్షణకై వొక్కమాటగా, వొక్కబాటగా నిలవి పోరాడిన ప్రాంతీయ జాతీయ అఖిలపక్ష నాయకులకు, ప్రజానీకానికి తాను సదా ఋణపడి వుంటానన్నారు.

శ్రీ రామారావు తన ప్రసంగాన్ని "జనని జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసి" అనే సంస్కృత నానుడితో ప్రారంభించారు. శ్రీ రామారావు వేదిక మీదకి రాగానే అశేష జనవాహిని పెక్కుమార్లు "ఎన్.టి.ఆర్ జిందాబాద్" అనే నినాదాలు చేసింది.

"తెలుగుజాతి పుట్టిన నమ్మకానికి విశ్వాసానికి ఎవరైతే ద్రోహం చేశారో, అధికార వ్యామోహంతో పదవీదాహంతో ఈనాడనే కాదు తెలుగుజాతినే వెన్నుపోటు పొడిచి తలవంపులు తెచ్చిన సమయంలో నీతికి, నిజాయితీకి కట్టుబడి అశ్రద్ధగౌరవానికి అంకితమయ్యే దక్షిణపులు ఇంకా వున్నారని నాసరసన నిలబడ్డి నా సహచరులు నిరూపించారు" అని శ్రీ ఎన్.టి.ఆర్ ఉద్వేగంలో అన్నారు.

ఒక ప్రత్యేకమైన అశయానికి అంకితమై అందరూ దుజం దుజంకలిపి సాగించి ఈ పోరాటం సాధించిన ఈ మన విజయం భారతదేశపు భవిష్యత్ రాజకీయాలకు మార్గనిర్దేశనం చేయాలి అని

[6వ పేజీ చూడుడు]

సంపాదకీయం:

శ్రీ రామారావు విజయం

బలాబలాల పరీక్షకు గురువారం ఉదయం జరిగిన రాష్ట్ర శాసన సభ సమావేశంలో కాంగ్రెస్ (ఐ), భాస్కరరావువర్గం, మజ్లిస్ సభ్యులు పాల్గొనకపోయినప్పటికీ, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు తమ బలాన్ని రుజువుచేసికొన్నారు. ఇందుకు శ్రీ రామారావు అభినందనీయులు. ఆయన పట్ల శాసన సభ విశ్వాసం ప్రకటించే తీర్మానానికి అనుకూలంగా 161 ఓట్లు వచ్చాయని సభాపతి శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం శాసనసభలో మొదట ప్రకటించారు. ఆ తర్వాత ఆయన శ్రీరామారావుకు 171 ఓట్లు వచ్చినట్లు తమ ఛాంబర్‌లో తెలిపారు. అయితే 161 అన్నా, 171 అన్నా శాసన సభలో శ్రీ రామారావుకు మెజారిటీ ఉన్నదన్న విషయం స్పష్టమయింది.

విశ్వాస తీర్మానానికి ముందు సభాపతి పదవికి జరిగిన ఎన్నికలో శ్రీ రామారావు అభ్యర్థి శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక సమయంలో కాంగ్రెస్(ఐ), నాదెండ్ల వర్గం, మజ్లిస్ సభ్యులు శాసన సభ నుంచి వాకౌట్ చేసి యీ ఎన్నికకు ఏర్పాట్లు సక్రమంగా లేవని గవర్నర్ శ్రీ శంకర్ దయాళ్ శర్మకు ఫిర్యాదు చేసారు. సభాపతి ఎన్నిక సమయంలో జరిగిన చర్చను తాత్కాలిక సభాపతి శ్రీ మహేంద్రనాథ్ సభ రికార్డు నుంచి తొలగించారు. సభలో కొంత గలభా కూడా జరిగింది. ఇది దురదృష్టకరమయిన విషయం. సభాపతిగా ఎన్నికైన శ్రీ వెంకటరత్నం శాసన సభ గౌరవాన్ని ఇనుమడింపజేసేరీతిలో తమ బాధ్యతలను నిర్వహించగలరనిఆశిస్తున్నాం

శాసన సభలో శ్రీ రామారావు తమ బలాన్ని నిర్ధారణచేసికొనడంతో, రాష్ట్రంలో నెలరోజులుగా రాజకీయ రంగంలో నెలకొన్న అస్థిర పరిస్థితి సమసిపోయిందనే భావించవచ్చు. ఇది ఎంతో హర్షదాయకం. శాసనసభ సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేసారు. ఇక ఇటు ప్రభుత్వము, ప్రజలు కూడా ప్రశాంతంగా వ్యవహరించే అవకాశం చిక్కింది. రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు ఇప్పుడు దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి. అందువల్ల తక్షణం పరిశీలించవలసిన ఇటువంటి విషయాల పట్ల ముఖ్యమంత్రి శ్రీ రామారావు శ్రద్ధ వహించగలరనే విశ్వాసం. ఇదివరలో చేసిన పొరపాట్లను ఇక చేయనని శ్రీ రామారావు ప్రకటించడాన్ని బట్టి, ఆయన మరింతగా ప్రజల విశ్వాసాన్నిపొందేరీతిలో పరిపాలనసాగించగలరనిఆశించవచ్చు.

స్పీకర్‌గా వెంకటరత్నం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, సెప్టెంబరు 10:

శాసనసభ సభాపతిగా తెలుగుదేశం (ఎన్.టి.ఆర్) పార్టీ అభ్యర్థి శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం ఎన్నికయ్యారు.

సభాపతి స్థానానికి జరిగిన ముఖాముఖి పోటీలో అధికార పార్టీ అభ్యర్థి శ్రీ వెంకటరత్నంకు 169 వోట్లు, ప్రతిపక్షాల అభ్యర్థి శ్రీ సి. విజయరామరాజుకు 9 వోట్లు వచ్చినట్లు శాసనసభ తాత్కాలిక సభాపతి శ్రీ ఎ. మహేంద్రనాథ్ ప్రకటించారు.

సభలో తీవ్ర గందరగోళం. వాకౌట్ మధ్య గురువారం సభలో సుమారు గంట పర్యవ తర్వాత సభాపతి ఎన్నికల ఫలితాలను శ్రీ మహేంద్రనాథ్ ప్రకటించారు.

సభాపతి ఎన్నికల్లో 183 మంది సభ్యులు పాల్గొన్నారనీ 178 వోట్లు చెల్లగా నాలుగు వోట్లు చెల్లలేదనీ, ఒకవోటు ఎత్తుకుపోవడం జరిగిందని శ్రీ మహేంద్రనాథ్ వివరించారు. శ్రీ వెంకటరత్నంకు 169 వోట్లు, శ్రీ విజయరామరాజుకు 9 వోట్లు వచ్చినందున, శాసనసభ సభాపతిగా శ్రీ వెంకటరత్నం ఎన్నికైనట్లు శ్రీ మహేంద్రనాథ్ ప్రకటించారు.

సభాపతిగా శ్రీ వెంకటరత్నం ఎన్నికైనట్లు ప్రకటించగానే ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు, వివిధ పార్టీ నాయకులు సర్వశ్రీ రజబ్ అలీ, ఎన్. రాఘవరెడ్డి, ఎస్. జైపాల్ రెడ్డి, కె. నరసింహారెడ్డి, ఎం. ఓంకార్ శ్రీ వెంకటరత్నంను సభాపతి స్థానం వద్దకు తీసుకువెళ్ళారు. శ్రీ మహేంద్రనాథ్ శ్రీ వెంకటరత్నంను కౌగలించుకొని అధ్యక్షస్థానంలో ఆసీనులను చేశారు.

సభాపతి స్థానంలో కూర్చునే ముందు శ్రీ వెంకటరత్నం "అందరికీ నమస్కారం" అన్నారు.

అనంతరం శ్రీ రామారావు శ్రీ వెంకటరత్నంను అభినందిస్తూ, గుంటూరులో న్యాయవాదవృత్తిచేస్తూ, పేద ప్రజలకు న్యాయం సమకూర్చేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఆయన ఇంతవరకు నిర్వ

[2వ పేజీ చూడుడు]

శ్రీకృష్ణరాయని రతవాల సీమలో శిముషీ దురంధరులయిన తిమ్మరుసు లేరి? తీయని తెలుగు వీణల తెలంగాణా మాగాణులలో లేరు శివదేవయ్య, అక్కన్న, మాదన్నల లాంటి కాకతీయ మహామంత్రులు.

ఆదికవి నన్నయాదుల కాశ్రయమైన రాజరాజ నరేంద్రులు లేరీనాడు. వీరతిక్కన నేడు సింహపురి కోటలో లేడు. మహాకవి తిక్కనార్యుడు పివాకినీ తీరాన కానరాడీనాడు.

కథలుగా, కలలుగా, జ్ఞాపకాలగా మిగిలారు నేడు మనకు రుద్రమదేవులూ, బాలచంద్రులూ, సీతారామరాజులు, ప్రకాశాల్లాంటి మహామహులూ, త్యాగధనులూ, అలాంటి నాయకులు, మరల రారా మనకూ? తిరిగి రావా ఆ బంగారు యుగాలుమరి?

తీయతీయని తెలుగు జాతికి జీవంపోసి ప్రజ్వలింపచేసే మహామనీషి వచ్చేలోగా– మన తెలుగు బావుటా అకాశాన్నంటేలోగా– నిస్వార్థ సేవతో రక్షించే నాయకుడు వచ్చేలోగా– మనము వేచియుండే ఈ యుగసంధిలో– సేవాపథంలో తప్పటడుగులతో పెనుచీకటిలో చిరుదివ్వెలా వెలిగించాము మేము.

పల్నాటి పార్థసారథి సంస్థను ఉడతాభక్తితో "చక్రి" సిమెంటుతో నిర్మిస్తాము ఆంధ్రసిద్ధివినాయకుని పుట్టిన రోజున మొదలయిన మా యంత్రాల అంకురార్పణ మన తెలుగు తల్లికి మల్లెపూల మాల కాగలదు విజయదశమిరల్లా!

జై అని ఎలుగెత్తు తెలుగోడా!
– అన్నదాత సుఖీభవ.



CHAKRI BRAND

పార్థసారథి సిమెంట్ సంస్థ
పలనాటి నరసింహపురి - భాగ్యనగరం

సభాకార్యక్రమం అంతా చట్టవిరుద్ధమే

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 19:

శ్రీ రామారావు ప్రభుత్వంపై ప్రవేశపెట్టినవిశ్వాసతీర్మానానికి 161మందిమద్దతు తెలిపారని సభలో ప్రకటించి ఆ తర్వాత బాంబర్స్‌లో 171 మంది మద్దతు ఇచ్చారని స్పీకర్ ప్రకటించడంతో నేడు శాసన సభా కార్యక్రమాలన్నీ న్యాయబద్ధ విరుద్ధంగా మారాయని మాజీ ముఖ్య మంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు చెప్పారు.

స్పీకర్ తమ బాంబర్స్‌లో ప్రకటన చేసిన తర్వాత శ్రీ నాదెండ్ల భాస్కరరావు కాంగ్రెస్ (ఐ) నాయకుడు శ్రీ కీలంచెర్ల రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ స్పీకర్ ఈ విధంగా ప్రకటన చేయడంలో అంత అర్థం ఏమిటని ప్రశ్నించారు

శాసన సభలో శ్రీ రామారావుకు 161 మంది సభ్యులు మద్దతు తెలిపినందువల్ల శ్రీ రామారావు తన వర్గానికి చెందిన 10 మంది సభ్యులను కటకంగుకు తీసుకొని కాకుండా రామకృష్ణ స్టూడియోలోనే ఉంచినట్లు స్పష్టమవుతున్నదని శ్రీ సిద్దారెడ్డి అన్నారు.

తెలుగుదేశం పార్టీలో 148 మంది సభ్యులు తనకు మద్దతు తెలుపుతున్నారని శ్రీ రామారావు ప్రకటించారని అయితే వాస్తవానికి ఆయన నేడు సభకు తీసుకొని వచ్చింది 133 మంది సభ్యులనేనని ఆయన అన్నారు.

వారితో పాటు అరగుడు భాస్కరరావు వర్గం సభ్యులు. కాంగ్రెస్‌వర ఎజెలకు చెందిన 22 మంది సభ్యులు కలిపిమొత్తం 161 మంది మద్దతు ప్రకటించారని ఆయన చెప్పారు

అయితే స్పీకర్ ఎన్నికలో అధికార పార్టీ అభ్యర్థికి 169 ఓట్లు వచ్చిన విషయాన్ని విలేకరులు ప్రస్తావించగా సభ నుంచి తొమ్మిదిమంది వాకౌట్ చేయడంతో బోగస్ ఓట్లు వేశారని ఆయన ఆరోపించారు.

161 కాదు, 171

శాసనసభలో శ్రీ ఎన్. టి. రామారావు ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానంపై అనుకూలంగా 161 కాకుండా 171ఓట్లు వచ్చాయని సభను నిరవధికంగా వాయిదావేసిన తర్వాత స్పీకర్ శ్రీ విశ్వనాథరావు వెంకటరత్నం తమ బాంబర్స్‌లో ప్రకటించారు

ఆ ఆధారే తీర్మానానికి అనుకూలంగా 161 ఓట్లువచ్చాయని సభలో తాము పోరాటంగా ప్రకటించామని ఆయన విలేఖరులతో చెప్పారు.

161 మంది మద్దతు ప్రకటించారని సభలో తాను బహిరంగంగా భావించినందువల్ల తాము ప్రకటించామని అయితే వాస్తవానికి అధికారులు లెక్కపెట్టి చూస్తే 141 మంది సభ్యులు మద్దతు ప్రకటించినట్లు వెల్లడైందని ఆయన తెలిపారు

మంత్రి శ్రీనివాసులురెడ్డి 161 సంఖ్య సర్దుకుందాడు తిరిగి లెక్కపెట్టాలని కోరినప్పుడు 161 సంఖ్య సరైనదిగా భావించి కాబట్టి లెక్కపెట్టడాన్ని ఆపు చేయించామని ఆయన చెప్పారు

మొదటిసారి కలో 70 మంది రెండవ సారి 74 మంది, మూడవ సారి 26 మంది వారిలో ఉన్న శ్రీ భాస్కరరావు వర్గానికిచెందిన నీమిరెడ్డి కూడా మద్దతుతో కలిపి మొత్తం 171 మంది మద్దతు ప్రకటించినట్లు చెప్పినట్లు ఆయన వివరించారు.

నాదెండ్ల ఎన్నిక ఓ పైసీ ప్రకటన

శాసనసభ సమావేశాన్ని స్పీకర్ శ్రీ విశ్వనాథరావు వెంకటరత్నం నిరవధికంగా వాయిదా వేసిన తర్వాత తాత్కాలిక స్పీకర్ పదవి నుంచి తొలగిస్తూ తుంబిన మహ్మద్ సలావుద్దీన్ ఒవైసీ అందరిని ఆశ్చర్యపరుస్తూ శ్రీ నాదెండ్ల భాస్కరరావు ప్రభుత్వంపై బలపరీక్ష తీర్మానాన్ని ప్రతిపాదించి ఆయన గెలిచినట్లు ప్రకటించారు.

సభ వాయిదా పడిన అనంతరం స్పీకర్ ముఖ్యమంత్రి శ్రీ రామారావు బయటికి వెళ్ళిపోయారు. శాసనసభ్యులు కూడా క్రమంగా బయటికి వెళ్ళుతున్న సందర్భంలో శ్రీ ఒవైసీ ఈ విధంగా ప్రకటించడంతో సభ నవ్వులతో ప్రతిధ్వనించింది.

సభ నుంచి బయటికి వచ్చిన తర్వాత కూడా శ్రీ ఒవైసీ విలేకరులతో ఈ విషయాన్ని ప్రకటిస్తూ శ్రీ భాస్కరరావుకు అనుకూలంగా 143 ఓట్లు వచ్చాయని బలపరీక్ష తర్వాత సభ్యులు సంతకాన తీర్మానాన్ని కూడా అమోదించారని తెలిపారు.

పాత బస్తీలో ప్రశాంతత

హైదరాబాదు, సెప్టెంబర్ 20:

కర్ఫ్యూ ఉన్న పాత బస్తీలో గత రాత్రి ఎలాంటి సంఘటనలు జరుగలేదని నగర పోలీసు కమీషనరు శ్రీ ఆర్. ప్రభాకరరావు నేటి ఉదయం చెప్పారు.

ఇతర వర్గాలు పరిస్థితిని గమనించిన తరువాత పాతబస్తీలోని 16 పోలీసు స్టేషన్ల పరిధులలో కర్ఫ్యూ సడలింపు సమయ ఉత్తర్వు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

జనగామ, సెప్టెంబర్ 20:

జనగామ తాలూకాలో 6వరగతిపరపాలా ఉద్యోగులు, ఇ. డి. సిబ్బంది నిన్నటినుండి జరిపారు.

కలెడోస్కోప్

హైద్రాబాద్‌లో కర్ఫ్యూ లేని సంవత్సరం ఏదైనా వుందేమో గుర్తుతెచ్చుకొనిచెప్పుబాబూ!

గోడకూలి 4గురు కూలీలమృతి

హైదరాబాదు, సెప్టెంబర్ 20

నల్గొండజిల్లా కొండమడుగు గ్రామంలో నిర్మాణంలోవున్న కోళ్లఫారం గోడకూలిపోయిన పరిణామంగా నలుగురు కూలీలు మరణించారు. మరో నలుగురు గాయపడ్డారు.

గాయపడిన వారిలో యిద్దరు అతికష్టమీద, బాగా గాయపడిన వీరిద్దరిని నిజాంపేట్‌లోని గాంధీ ఆస్పత్రికి పంపారు.

(8 వ కాలం తరువాయి)

వేయించుకున్నారని, శ్రీ సి. రాజగోపాలాచారి, శ్రీ కడుదాసరి, శ్రీ రామకృష్ణ హెగ్డె ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాలు పెడితే తర్వాత అనుమతించారని ఇప్పుడు శ్రీ రామారావుపై ప్రవేశపెట్టిన తీర్మానానికి మర్చ జరగనివ్వక పోవడం శోచనీయమని ఆయన విమర్శించారు.

స్పీకర్ ఎన్నికలో అక్రమాలపై గవర్నర్‌కు ప్రతిపక్షాల ఫిర్యాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20:

శాసనసభ స్పీకర్ ఎన్నికలో రహస్య బ్యాలెట్ పద్ధతిని పూర్తిగా ఉల్లంఘించడం జరిగిందని కాంగ్రెస్ (ఐ) తెలుగుదేశం (నాదెండ్ల) పార్టీ, మజ్లిస్ పార్టీలకు చెందిన శాసనసభ్యులు నేడు గవర్నర్ శ్రీ శంకర్ దయాళ్ శర్మకు ఫిర్యాదు చేశారు.

శాసనసభలో స్పీకర్ ఎన్నిక జరుగుతున్నప్పుడు సభనుంచి బారందుకు బాకాట్ చేసి బస్సులో నేరుగా రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్‌ను కలుసుకొని స్పీకరు ఎన్నికలో అక్రమాలు జరిగాయని ఆయనకు విన్నవించుకున్నారు.

గవర్నర్ దగ్గరనుండి తిరిగి శాసన సభకు వచ్చిన తర్వాత శ్రీ నాదెండ్ల భాస్కరరావు విలేఖరులతో మాట్లాడుతూ ప్రొటెంస్పీకరు తమ వాదనను వినకుండా స్పీకర్ ఎన్నిక జరిపించడంవల్ల శాసనసభను తిరిగి సమావేశ పరిచేందుకు తమందరి సమక్ష రిక్విజిషన్ నోటీసు ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

రిక్విజిషన్ నోటీసు ఇవ్వడానికి తగినంత సంఖ్యాబలం తమవద్దన ఉందని నోటీసును గవర్నర్‌కు, ఇప్పుడు ఎన్నుకున్న స్పీకర్‌కు ఇస్తామని ఆయన చెప్పారు.

స్పీకర్ ఎన్నికకు ఉద్దేశించిన బ్యాలెట్ పేపర్లకు ప్రత్యేకమైన ఇంకుతో సంబంధ్లు చేయడం. శ్రీ ఎన్. టి. రామారావు సీటుకు దగ్గరవుండి ఓటు వేయించే పద్ధతిని ప్రవేశపెట్టడం. సభ్యులు ఎవరికి ఓటు వేస్తున్నారో పైనుంచి ఇద్దరితో వైనాక్యులర్స్ ద్వారా గమనించే ఎర్పాటు చేయడం గురించి గవర్నర్‌కు చెప్పామని ఆయన వివరించారు.

సభ్యులు ఓటువేసిన తర్వాత శ్రీ ఎన్. టి. ఆరీకు బ్యాలెట్‌పత్రాన్ని చూపించాలని అదేశించారని ఓటువేసే దగ్గర గొడవకు ఉన్న తెరవెనుక కూడా ఇద్దరిని కావలా పెట్టారని ఆయనచెప్పారు.

నేడు సభ ప్రారంభం కాగానే తాను తాత్కాలిక స్పీకర్‌గా శ్రీ మహేంద్రనాథ్ నియామకంగురించి ధర్మసందేహం లేవదీయడానికి ప్రయత్నించగా తనకుమైకు కనెక్షన్ ఇవ్వలేదని తాత్కాలిక స్పీకర్ తనపైవు తనిసం చూడనైనా లేదని శ్రీ భాస్కరరావు వివరించారు.

తాత్కాలిక స్పీకర్ పదవినుంచి శ్రీ సలావుద్దీన్ ఒవైసీని తొలగించడం అక్రమమని గవర్నర్‌కుగాని, రాష్ట్ర ప్రభుత్వానికి గాని ఈ విషయంలో ఎటువంటి అధికారంలేదని ఆయన అన్నారు.

తాత్కాలిక స్పీకర్‌ను గవర్నర్ తొలగించడంవల్ల సభ కొర్వమాదీకానానికి భంగం ఏర్పడిందని ఈ విషయంలో కోర్టుకూడా శ్రీ ఒవైసీ రిట్‌ను అనుమతించి శ్రీ మహేంద్రనాథ్ నియామకం తన తీర్పుకు లోబడి ఉంటుందని అదేశించిందని ఆయన చెప్పారు.

సరయిన పద్ధతి ద్వారా శ్రీ మహేంద్రనాథ్ నియామకం జరగనందువల్ల సమావేశానికి చట్టబద్ధమైన విలువ ఉండదని సమావేశాన్ని ఏర్పరచడానికి ఆయనకు అధికారంలేదని శ్రీ భాస్కరరావు అన్నారు.

ఆగస్టు 16 న కాదు

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం హత్య అగస్టు 16 న జరగలేదని ప్రజాస్వామ్యాన్ని హత్య జేయడం, చెరపడం వంటివేదైనా జరిగి ఉంటే అవినేనేనని కాంగ్రెస్ (ఐ) లెజిస్లేటర్ పార్టీ నాయకుడు శ్రీ మదన్ మోహన్ విలేఖరులతో చెప్పారు.

నేడు శాసన సభలో స్పీకర్ పదవికి జరిగిన ఎన్నికకు పోలింగ్ బూత్ లేకపోవడం సభ్యులనెవరని మాట్లాడనివ్వడానికి తాత్కాలిక స్పీకర్ అంగీకరించక పోవడం ఇందుకు నిదర్శనాలని ఆయన అన్నారు.

తాత్కాలిక స్పీకర్ ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారని ఆయన ఆరోపించారు. తాత్కాలికస్పీకర్ నియామకం రాజ్యాంగ విరుద్ధమని భావించినప్పటికీ తమ పార్టీ సభ్యులు. నిర్మాణాన్ని ప్రదర్శించి ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా నడుచుకోవాలని యిత్నించారని ఆయన చెప్పారు.

అయితే శ్రీ భాస్కరరావు మాటాడనీకి ప్రయత్నించినప్పుడు ఆయనకు మైకు ఇవ్వలేదని, సభ్యులను మార్షల్స్ ఎత్తుకొని పోవడానికి యత్నిస్తుండగా తాము మాట్లాడడానికి యత్నించామని ఆయన వివరించారు.

శ్రీ రామారావుకు సభలో మెజారిటీ రుజువుచేసుకోకుండా చేసి ప్రజాస్వామ్యాన్ని హత్యచేశారని ఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చి మోసపడుతున్న జాతీయ ప్రతిపక్ష నాయకులు ఇప్పటి గవర్నర్ శ్రీ శంకర్‌దయాళ్ శర్మ తనిసం తలలనైనా లెక్కపెట్టకుండా శాసనసభ సమావేశం జరుగుచుండగా సభలో మెజారిటీ రుజువు చేసుకోమని చెప్పకుండా శ్రీ రామారావుకు అవకాశం ఇస్తే ఎందుకు విమర్శించడం లేదని ఆయన ప్రశ్నించారు.

తన వర్గం శాసన సభ్యులపై శ్రీ రామారావుకు నమ్మకముంటే అధికారం స్వీకరించిన తర్వాతకూడా శ్రీ రామారావు వారినిహ్యాదీయోలో ఎందుకు ఇండీకాపెట్టాడని ఆయన అన్నారు.

ఈ విషయం గురించి, ప్రజాస్వామ్య ప్రియులు, పత్రికలవారు ప్రజలకు చెప్పడి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శాసన సభ సభ్యులను భయపెట్టి శ్రీ రామారావుకు అనుకూలంగా ఓట

[4వ కాలం చూడుడు]

పబ్లిక్ నోటీసు

నా కళ్లుగంటబడిన పి.వి. పరేష్ కుమార్‌నకు ఇంటి అద్రస్సు 1-5-164, గొల్లగూడ, కలాసిగూడ సికిందరాబాదును అమ్మడానికి శ్రీ కొత్వాల్ బాలయ్య S/o అంబయ్య, 1-5-164, కలాసిగూడ, సికిందరాబాదువారు ఒక ఒప్పందం కుదుర్చుకున్నారనియు, నా కళ్లుగంటు దస్తావేజు క్రింద అడ్వాన్సు మరియు ఎర్నెస్టు మని చెల్లించినదనియు ఈ నోటీసు ద్వారా ఎందరకు తెలియజేయడమైనది. ఏ వ్యక్తికైనా అర్థంతరమున్న ఎడిలో ఇది ప్రచురించబడిన తేదీ నుండి 10 రోజులలోగా అవసరమైన డాక్యుమెంట్లతో యీక్రింది సంతకం దాచుని సంప్రదించగోరడమైనది. లేని పక్షంలో లావాదేవీలు పూర్తి చేసికొందురనియు, అటు తర్వాత వచ్చే ఏ అర్థంతరాలు తిరస్కరించబడునని తెలియజేయడమైనది.

ఆకెళ్ళ శ్రీనివాసరావు,
ఎం.కాం., ఎల్.ఎల్.బి.,
సీనియర్ సివిల్ జడ్జి,
ఆర్వోకేటు,
పీకాపర్ మండి, సికిందరాబాదు.

శ్రీ బాలాజీ పవర్ లూమ్స్ ప్రైవేట్ లిమిటెడ్

H. నెం. 1-3-79,
భైంసా- 504 103

కంపెనీ నోటీసు

రిజిస్టర్ ఆఫ్ కంపెనీస్ మండి సెక్షన్ 560 క్రింద ఈ కంపెనీ పేరును తొలగించుటకు గాను మేము రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, ఆంధ్రప్రదేశ్‌కు సంప్రదించామని ఈ నోటీసుద్వారా తెలుపడమైనది.

పవర్ లూమ్స్ ఏర్పాటు చేయుటకు ఈ కంపెనీ రైజెస్టు పొందలేకపోవడమైనది. ఈ కంపెనీ ప్రారంభమైనప్పటి నుండి ఏవిధమైనవ్యాపారకార్యకలాపాలుజరుగలేదు. కనుక, పేరును తొలగించడానికి డైరెక్టర్లు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌ను సంప్రదించాలని నిర్ణయించారు. డైరెక్టర్లకు తెలిసినంతవరకు ఏ విధమైన క్రెడిటార్సు లేరు.

కంపెనీ పేరును తొలగించడంలో ఎవరికయినా అభ్యంతరం ఉంటే ఈ నోటీసు తేదీ అగాయకు ఒక వారం రోజులలో రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, దిలాల్ అరీ లేన్, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్, కు వ్రాయవచ్చును.

(సం) ఆర్. భోజన్న
మేనేజింగ్ డైరెక్టరు.

సభలో గందరగోళం

(పేజీతరువాయి)

నిముషాలపాటు గందరగోళం సాగుతూ వుండగా తాత్కాలిక సభాపతి శ్రీ మహేంద్రనాథ్ కొందరు సభ్యులను బయటకు వంతవలనిందిగామార్షల్స్‌ను ఆదేశించారు.

సభాపతి ఎన్నిక కార్యక్రమంమినహా, శ్రీ భాస్కరరావు ప్రభృతులు చేసిన అన్ని వ్యాఖ్యలను, ప్రసంగాలను రికార్డునుండి తొలగిస్తున్నామని, వాటిని ప్రచురించరాదని, తాత్కాలిక సభాపతి పత్రికల వారిని ఆదేశించారు.

10 నిముషాల పోలింగ్ జరిగే సరికి శ్రీ కోటభాస్కరరావు (నాదెండ్లవర్గం) వోటు చేయడానికి వచ్చేసరికి గందరగోళం వాతావరణస్థాయికి చేరింది. తనకు వోటు మార్కు చేయడానికి కలం లేవ్వలేదని తనవద్దవున్న కలంవాడరాదన్నారని తాను పూర్తిచేసిన బాలెట్ ఎత్రాన్ని పెట్టెలో కాను చేయకుండా, అధికారి తమచేతికి యిమ్మన్నారని, తానుపోటుపై ముద్ర వేస్తుంటే పైనుండి వైనాక్యులర్స్‌తో చూస్తున్నారని శ్రీ కోటభాస్కరరావు ఆరోపించారు. ఆ వెంటనే మరికొందరు శ్రీ నాదెండ్లమద్దతుదారులు శ్రీ కోటభాస్కరరావుకు అండగా వెళ్ళారు.

వోట్లు వేయడానికి సభ్యుల పేర్లు పిలుస్తూనే వున్నారు. 9 గంటల వరకు గందరగోళం కొనసాగుతూనేవుంది. ఈలోగా సభ్యులు ఆవేశంతో 15 మైకులు విరిచి వేశారు. కొందరు అబెండా ప్రతులను, బడువాళ్ళను విసిరివేశారు. అయితే ఎవరూ గాయపడలేదు. సభ్యులుకూడ్చునే రెండు బల్లలుకూడా విరిగిపోవడం దూరంలోవున్న విలేఖరులకు కనిపించింది. కొంతమంది సభ్యులను తాత్కాలిక సభాపతి ఆదేశంపై మార్షల్స్ బయటకు తీసుకు వెళ్ళేటప్పుడు, ఎదురైనట్లు సభ్యులు తీవ్రంగా ప్రతిఘటించారు.

మార్షల్స్‌తో కొందరు సభ్యులుచేతులు కలుపుకున్న దృశ్యాలు కూడా ప్రెస్‌గాలరీలోని విలేఖరులకు కనిపించాయి. ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, ఆయన మిత్రాల సభ్యులు మాత్రం ఈ గొడవల్లో ఏమీ తోడ్పాటు చేసుకోలేదు.

మార్షల్స్ తనను బయటకు తీసుకు వస్తూ బాతీలో గట్టిగా కొట్టినట్లు శ్రీ నాదెండ్లవర్గానికి చెందిన శ్రీ బగ్గిడి తర్వాత ఆరోపించారు. శ్రీ గోపాలకు కడుపులో తీవ్రమైన బాధ ఏర్పడగానే ఆయనను వెలువలలాన్స్‌లో పడుండబెట్టారు. శాసనసభ వైద్యుడు వచ్చి శ్రీ గోపాల్‌కు ప్రథమ చికిత్స చేశారు. స్ట్రెచర్‌లో పడుకొబెట్టి ఆయనను అంబులెన్స్‌లో రాజ్‌భవన్‌కు తీసుకు వెళ్లారు.

ఉదయం 9-20 గంటలకు మాజీ మంత్రి శ్రీ నాదెండ్లభాస్కరరావువర్గం కాంగ్రెస్ (ఐ) మజ్లిస్ సభ్యులతో కలిసి బస్సుల్లో రాజ్‌భవన్‌కు వెళ్లారు.

వెంకటరత్నం ఎన్నిక

(1వ పేజీ తరువాయి)

హించిన పదవులకు గౌరవం తేగలిగారని అదేవిధంగా ఈ నాడు దాధ్యతా యుతమైన స్పీకర్ పదవికి ఉత్తమోత్తమ స్థాయిని, గౌరవాన్ని తెచ్చిస్తారన్నప్రగాఢ విశ్వాసాన్ని వ్యక్తపరిచారు,

ఎన్.డి.పి, పక్షన శ్రీ కె. నరసింహారెడ్డి నూతన సభాపతిని అభినందిస్తూ, ఇంతవరకు సభలో ప్రతీపక్షాలకు సరైన అవకాశాలు లభించడంలేదని, అందుకు సభాపతి సహకారం లభించాలని కోరారు.

అంతేగాక, సభాపతి అధ్వర్యంలోగల శాసన సభ్యుల వసతి గృహాలు గేట్లను పోలీసులు మూసివుంచే వ్యవహారాన్ని పరిశీలించి వసతి గృహాలన్నీ ఇనుపడింపచేసేందుకు కృషి చేయవలసిందిగా శ్రీ రెడ్డి సభాపతిని కోరారు.

కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ రజబ్ అలీ నూతన సభాపతికి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆయన నేతృత్వంలో జరక్కని అసెంబ్లీ కొనసాగగలదన్న ఆశాభావాన్ని వ్యక్త పరిచారు.

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పరిహసింపబడుతున్న దశలో సభాపతిగా శ్రీ వెంకటరత్నం ఎన్నికకావడం ముదావహమని సి. పి. ఐ. నాయకుడు శ్రీ నల్లారాఘవరెడ్డి అంటూ, శాసనసభను సక్రమంగా నడిపేందుకు కృషిచేస్తారన్న ఆశను వెలిబుచ్చారు.

ఇటీవల పరిణామాలవల్ల దెబ్బతిన్న శాసన సభ ప్రతిష్టను ఇనుమడింపచేయగలరన్న ఆశాభావాన్ని బి. జె. పి. నాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు వ్యక్త పరిచారు.

మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు శ్రీ ఎం. శంకర్ సభాపతికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆగస్టు 16 న రాష్ట్రంలో ప్రజాస్వామ్యం బూనీ చేయబడిందనీ, అయితే సెప్టెంబర్ 16 న తిరిగి శ్రీ యన్. టి. ఆర్. ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించడం తొలి విజయంకాగా, ఇప్పుడు సభలో అత్యధిక మెజారిటీ సభాపతి గెలవడం ద్వితీయ విజయ మన్నారు. పదిని హుందాగా, నిష్పక్షపాతంగా నడిపి, శ్రమజీవుల సమస్యలకు ఎక్కువ కాలాన్ని ఇచ్చేందుకు కృషి చేయగలదన్న ఆశను వెల్లడించారు.

శ్రీ వెంకటరత్నం ఎన్నికవల్ల కుభాకాంక్షలు తెలుపుతూ ఇంకా సర్వశ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి, (జనతా), పి. మహేంద్రనాథ్ (తె. దే), పి. రామచంద్రారెడ్డి, శ్రీమతి గడ్డిపాటి ప్రభృతులు మాట్లాడారు.

సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలకు సభాపతి శ్రీ వెంకటరత్నం కృతజ్ఞతలు తెలిపారు. శాసన సభ్యులు, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాలను వమ్ము చేయకుండా సాధ్యమైనంతవరకు సభ్యుల సహకారం సహకారాలతో సభా కార్యక్రమాల నిర్వహణకు కృషి చేయగలనని హామీ ఇచ్చారు.

వాసుదేవరావు మృతికి సభ సంతాపం

శాసన సభ్యుడు శ్రీ ఇ. వాసుదేవరావు మృతికి సంతాపం తెలిపే తీర్మానాన్ని సభాపతి శ్రీ వెంకటరత్నం ప్రతిపాదించగా సభ దానిని ఏకగ్రీవంగా ఆమోదించింది. శ్రీ వెంకటరత్నం తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, శ్రీ వాసుదేవరావు 1931లో విశాఖపట్నంలో జన్మించి, అక్కడే విద్యాభ్యాసం చేసి, న్యాయవాది వృత్తిని చేపట్టారని, ఆయన సుప్రసిద్ధ క్రిమినల్ లాయర్ అని అన్నారు. శ్రీరామసౌమ్యులు, నిరాడంబరుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని సభాపతి భగవంతుని ప్రార్థించారు.

శ్రీ వాసుదేవరావు గౌరవార్థం సభ రెండు నిముషాలు మౌనం పాటించింది.

భారత తంతి తపాల శాఖ

హైదరాబాదు, హైదరాబాదు వద్ద అప్పాన్ మహల్, పి & టి అపీసర్ కాంప్లెక్స్ నందు అప్రోచ్ రోడ్డు ఏర్పాటుచేయ పనికిగాను పి & టి సివిల్ విభాగం, పిడబ్ల్యుడి, సి.పి.డబ్ల్యుడి, ఎం.ఇ.ఎస్, మరియు రైల్వేలకు చెందిన అర్హులైన కాంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి & టి సివిల్ డివిజన్ నం-II, హైదరాబాద్-500027 వారిచే కోరబడుచున్నవి. అంచనా విలువ రు. 73700 దరావతు సొమ్ము రూ. 1,843 టెండర్ డాక్యుమెంట్ విలువ రు. 26. టెండరు జారీ చేయుటకు ఆఖరు తేది 29.9.84 నాడు మ. 3గం. టెండరు డాక్యుమెంట్లు జారీకై కాంట్రాక్టర్లు జాబితాలో నున్నట్లు నిదర్శనం ప్రస్తుతపు ఇన్‌కం టాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుచే సంతకం చేయబడిన పనుల జాబితాలో పాటు అనుభవం సర్టిఫికేటును దాఖలు పర్చవలెను. టెండర్లు 1-10-84 నాడు మ. 3 గం. లకు అందుకోబడి అదేరోజు మ. 3.30 గం. లకు తెరవబడును.

నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ హైదరాబాద్ (NRSA)

(భారత ప్రభుత్వం, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్ క్రింద గల స్వయం ప్రతిపతి గల సంస్థ)

టెండర్లు కోరుతూ ప్రకటన

పని పేరు:- ఎన్ ఆర్ ఎస్ ఏ క్యాంపస్, బాలానగర్ నందున్న ఇ. ఆర్. ఎస్. సతు యు. పి. ఎస్. నిర్మాణము.

అంచనా విలువ:- రూ. 85,000/-

1) పై పనిని చేయుటకై ఈ తరహా పనుల నిర్వహణలో అనుభవము గల కాంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండరు కోరబడుచున్నవి. టెండర్లను హెడ్, పనుల రిజిస్ట్రేషన్ అండ్ మెయింటెనెన్స్ డివిజన్, నేషనల్ రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ, హైదరాబాదు-501037 వారిచే తేది 3-10-1984 నాడు మ. 3 గంటల వరకు అందుకోబడును. టెండర్లను ఈ ఆఫీసు నుండి కొనుగోలు చేసిన ఫారములోనే దాఖలు చేయవలెను. సరిగ టెండర్లు వీరిచే తేది 3-10-1984 పా. 4 గం.లకు బయటకు తీయబడును లేదా తన ప్రతినిధి యొక్క మరియు హాజరు కాగోరు టెండర్ దారు లేదా వారి ప్రతినిధుల యెదుట తెరువబడును. 3-10-1984 న తేదీ మ. 3 గంటల పిదప ఎట్టి పరిస్థితులలోను ఏ టెండరూ అందుకోబడదు.

2) టెండరు ఫారం మరియు ఉద్దేశించబడిన పని జాబితా వివరాలను పెట్టు ఒకటికి వీటికై నిర్ణయించిన ఖరీదు రూ. 50/- (ఎనిమిది రూపాయలు మాత్రం) ఎన్ ఆర్ ఎస్ ఏ, హైదరాబాద్ వారి పేర్న తీసికొన్న డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా చెల్లించి ఈ క్రింది సంతకందారుని నుండి తేది 20-9-84 నుండి 1-10-84 వరకు ఏ పని రోజునైనా ఉ. 10-30 గంటల నుండి సా. 4-30 గంటల మధ్య పొందవచ్చును. ఈ సొమ్ము వాపసు చేయబడదు. తపాలా రవాణాలో జరుగు ఆలస్యంకు మరియు అందకపోయినను ఎన్ ఆర్ ఎస్ ఏ బాధ్యత వహించదు.

3) ప్రతి టెండర్‌తో పాటు ధరావతు సొమ్ము క్రింద ఎన్ ఆర్ ఎస్ ఏ, హైదరాబాద్ పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాపై గాని లేదా ఏదయినా షెడ్యూల్డ్ బ్యాంక్‌పై గాని రు. 1275/- లకు డిమాండు డ్రాఫ్ట్/బ్యాంక్ గ్యారంటీ పొంది జతపర్చి వంపవలెను.

4) పనిని ప్రారంభించమని ఉత్తర్వు ఇచ్చిన తేదీ అగాయకు 3 నెలలోగా పనిని పూర్తి చేయవలెను.

5) రు. 75,000 లేదా అంతకుపైబడిన యిటువంటి స్వభావంగల ఒక పనిని నిర్వహించివున్న సంస్థలు/కాంట్రాక్టర్లు మాత్రమే దరఖాస్తులు చేయవలెను.

Tender Notice No. NRSA. A. 21/84

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము — నీటి పారుదల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయం, ఐ. డి., ఇరిగేషన్ సర్కిల్ నెం. 3, నిజామాబాద్

టెండరు నోటీసు నెం. 4/84-85 తేది: 31-8-1984

ఈ క్రింద పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ఇటువంటి స్వభావము మరియు స్థాయిగల పనులు చేయుటలో అనుభవం గలిగిన కాంట్రాక్టర్‌లు (జి. ఓ. ఎం.ఎస్ నం 1077 తేది 10-7-1967 మరియు 1007 తేది 5-11-76 ప్రకారం రిజిస్టరైన) మరియు పేరుగల కాంట్రాక్టు సంస్థలనుండి సూపరింటెండింగ్ ఇంజనీర్, ఐ. డి, ఇరిగేషన్ సర్కిల్ నెం 3, నిజామాబాద్, వారిచే ప్రతి పనికి ఎదురుగా చూపిన తేదీనాడు మ. 3 గంటల వరకు అందుకొనబడి, అదే రోజు మ 3-30 గంటలకు హాజరయిన టెండర్‌దారులు లేదా వారి అధికార ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	పని పేరు గ్రామము, తాలూకా మరియు జిల్లా	పని యొక్క సుమారు విలువ అక్షరాలలో రూ.	కాంట్రాక్టు స్వభావము	టెండరు పెట్టుటకు అర్హతగల కాంట్రాక్టర్ల తరగతి	ధరావతు సొమ్ము మొత్తం రూ.	అమ్మకం వస్తువుతో సహా టెండర్ పెడ్యూళ్ళ బరీదు రూ	టెండర్ పెడ్యూళ్ళ జారీదుకై తలానా/డిడి ఎవరి పేర్న బొందవలసినది	పని పూర్తికి గడువు	టెండర్‌దాఖ్యు మెంట్లకై దరఖాస్తులు అందుకోబడు ఆఖరు తేది	టెండర్‌దాఖ్యు మెంట్లు జారీ చేయబడు తేది	టెండర్లు అందుకొన బడు తేది
1	2	3	4	5	6	7	8	9	10	11	12
1)	మెదక్ జిల్లా, రామాయంపేట తాలూకా, హరింపేట (గ్రామం) వద్ద హల్దీ బాగు ప్రాజెక్టు ఎడమ గట్టువద్ద మట్టి ప్రవ్యతపు పని మరియు ఇరిగేషన్ కెనాల్ పార్శ్వన్ విహెచ్ 0 00 నుండి విహెచ్. 317 వరకు సి డి & సి ఎం పనుల నిర్మాణంతో సహా.	9 28 లక్షలు	ఎల్ ఎస్.	II&అపై తరగతి	13,920	250	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.సి.డివిజన్, మెదక్.	9 నెలలు	27-9-84	8-10-84	12-10-84

విధివిధానాలు :

1) టెండర్లు ఈ కార్యాలయము వారిచే పరవరా చేయబడు నిర్ణీత ఫారములందే వుండవలెను. వీటిని సూపరింటెండింగ్ ఇంజనీరు ఐ. డి. వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, నిజామాబాద్ వారికి ప్రారంభమూలధనమైన అభ్యర్థన పెట్టుకొని దానితోపాటు టెండర్ పెడ్యూళ్ళ జారీదుకు అవసరమైన తలానా/డిమాండు డ్రాఫ్టు పంపి పొందవచ్చును టెండర్ పెడ్యూళ్ళ పోస్టు ద్వారా పంపబడవు అసక్తి

తె. దే. పార్టీ పుట్టుపూర్వోత్తరాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 20:

తెలుగుదేశం పార్టీని స్థాపించింది తానే నని మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు చేస్తున్న వాదనను తెలుగు దేశం (రామారావు) పార్టీ ఉపాధ్యక్షుడు రాష్ట్రపారిశ్రామికాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ దేవినేని నెహ్రూ ఖండించారు.

జూబిలీహిల్స్‌లోని తన అధునాతనమైన బంగళాలో అతిథికి ఎలహాలంపెట్టి రాజకీయ పార్టీ స్థాపించి న్న శ్రీ భాస్కరరావు చెబుతున్న కథలలో వాస్తవంలేదని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. తెలుగుమాట్లాడే ప్రజలహక్కులను కాపాడడానికి, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రాంతీయపార్టీ స్థాపించాలన్న ఆలోచన గురించి 1982 ఫిబ్రవరి 18 తేదీన గుం టూరుజిల్లా ఓలకలూరిపేటలో లోక్‌దళ్ పార్టీ ఎన్నికచేసిన సమావేశంలో మొదటి సారిగా వ్యక్తంచేసినట్లు ఆయన వివరించారు.

ఈ సందర్భంగా ఎర్నాకులం జైతుల్ రాజధానిలో చౌధరీ చరణ్‌సింగ్ ప్రసంగించారని ఈ సమావేశంలో ప్రసంగించిన వక్తలందరు కాంగ్రెస్(ఐ)పట్ల ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తిని నొక్కిచెప్పారని ఆయన పేర్కొన్నారు.

సమావేశం తర్వాత అందులో పాల్గొన్న డాక్టర్ యలమంచిలి శివాజీ, శ్రీ చౌదరి ప్రాంతీయపార్టీ స్థాపనగురించి చర్చలు జరిపారని తెలిపారు.

ఆ తర్వాత రాష్ట్ర లోక్‌దళ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శివాజీ మద్దాను వెళ్ళి ప్రాంతీయపార్టీ స్థాపించాలనే విషయంలో శ్రీ ఎన్.టి. రామారావుతో చర్చలు జరిపారని వర్యవసానంగా పెక్కు ఇతర పరిణామాలు కూడా తోడై తెలుగుదేశం ఆవిర్భవించిందని శ్రీ పాపిరెడ్డి తెలిపారు.

ఆ తర్వాత లోక్‌దళ్ ప్రముఖులంతా శ్రీ రామారావు పక్షాన చేరిపోయారని ఆయన వివరించారు. 1982 మార్చి అఖరున శ్రీ భాస్కరరావు పార్టీకి రాజీనామా చేసి తన ఇంట్లో సమావేశం జరపడానికి అహ్వానించారని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ (ఐ) కుంభకోణాలలో ఒక భాగస్వామిగా శ్రీ భాస్కరరావుకు చెడ్డ పేరు ఉన్నందువల్ల ఆ సమావేశంలో పాల్గొనడానికి, తమలో కొందరం అసమావేశంలో పాల్గొనడానికి ఇష్టం లేకున్నా శ్రీ భాస్కరరావులో మార్పు వచ్చివుం టుందని భావించామని ఆయన తెలిపారు. అయితే శ్రీ భాస్కరరావు ఇంతకాలానికి తన అసలు రంగుతో బయటపడ్డారని ఆయన వ్యాఖ్యానించారు.

ఏపార్టీ స్థాపనకైనా ఏ ఒక్క వ్యక్తి పూర్తిగా దాన్ని వహించలేదని తలిసి కట్టుగా చేసే కృషివల్లనే అది పార్టీ మనగలదని తెలుగుదేశం పార్టీ అందు కొక కార్యాణమని ఆయన అన్నారు.

ఇటీవల నగరంలో జరిగిన అల్లర్లలో గాయపడి ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న వారిని ఈ నెల 18 వ తేదీన పరామర్శిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ యన్. టి. రామారావు.

ఈక్వెడార్ విమాన పతనం: 50 మంది మరణం

క్విటో, సెప్టెంబరు 20:

ఒక పడుకుల రవాణా విమానం ఇక్కడ విమానాశ్రయం మంచి బయలు దేరిన కొద్దిసేపటికే ఇండ్లపై కూలిపో యింది. మైదానంలో ఆడుకుంటున్న 29 మంది పిల్లలతోసహా 50 మంది మరణించారని ఈక్వెడార్ విమానయాన అధికారులు ప్రకటించారు. విమానం కూలి పోతుండగా భూకంపం వాటి శబ్దం వినిపించింది. ఒక టెలిఫోన్ స్తంభాన్ని గ్రద్దుకోగా ముక్కచెక్కలై కాలిపోతూ కూలిపోయింది. ఒకరుర్పి, 10 ఇండ్లు నాశనమయాయి. 75 గురుగాయపడ్డారు.

విమాన శోధకులు పలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరి కొందరు మరణించ వచ్చని అనుమతి అధికారులు చెప్పారు. దేశాధ్యక్షులు శ్రీ విసెంటే హెడ్రా ప్రమాదం జరిగిన స్థలాన్ని చూశారు. మృతుల పట్ల సంతాప సూచకంగా మూడురోజులు సంతాపం పాటించాలని ఆయన ఆదేశించారు. పట్టణగలో తీ విషాదసంఘటన జరిగింది.

శుక్రవారం 8 విమానం మియామి నుంచి బయల్దేరింది. క్వయాక్విల్ వెడుతుండగా ఈ ప్రమాదం సంభవించింది.

పడవప్రమాదంలో 100 మంది మరణం

లక్నో, సెప్టెంబర్ 20:

నేపాల్‌లోని పరోండవద్ద యీ నెల 15 న సంభవించిన ఒక పడవ ప్రమాదంలో సుమారు వంద మంది ఏటిలో మునిగిపోయారని యిక్కడికి అలస్యంగా అందిన అధికార వర్తమానం తెలియజేసింది.

ఈ ప్రమాదం ఉత్తర ప్రదేశ్ నేపాల్ సరిహద్దులో వున్న రప్తినదిలో జరిగింది.

అగ్నిపర్వతాల్లో అణు బాంబులు వేసి ప్రయోగాలు

లండన్, సెప్టెంబరు 20: భూమ్యంగా ఒక నౌకలో వచ్చిన సుమారు 500 మంది ప్రయాణికులు ఉవ్వెత్తున లేచే అలలు ప్పుంటి ప్రమాదానికి వెరవక తీరపట్టణాలను వాహనం చేస్తుంది.

పరిమాణాన్ని గుర్తుకు గల ఒక విమానం అగ్నిపర్వతం మీదుగా ఎగిరి 5 కిలోటన్నుల అణ్వాయుధాన్ని క్రేటర్‌లోకి జార విడుస్తుంది. ఫలితంగా పిర్రటిన ప్రేలుడు వల్ల అగ్నిపర్వతం అంటుకొని అతి జటిలమైన కూర్పుతో ఒక నమ్మశక్యంకాని కల్లోలాన్ని సృష్టిస్తుంది.

కొత్త పరిశోధనను ఉపయోగించి సైనిక శాస్త్రవేత్తలు కొందరు, భూగర్భాలు సృష్టించి ఒక అంతిమ శత్రు తీరం సైకి పయనం, రెండవ దశలో సేనా వ్యవస్థపై పయనం వాతావరణం చేసే వదుళ్ళు వాన కురియడం, సముద్రపు దశలో వ్యవహారాల్లో భిన్నమైన ఊర్ధ్వాన్ని సృష్టించడం జరుగుతుంది.

ఇవన్నీ ప్రయోగాన్ని చూసినవే కిరణాలలో దృశ్యాలు అని అభివర్ణించారు కాని అండ్, లోని సైలర్, పాస్టిస్ ప్రమాదకర యుద్ధ క్షేత్రీయ అనే పుస్తకాన్ని బట్టి, స్పేస్‌షిప్, కాలి పక్షోధన వంత్ర పిమి నాలా తీవ్ర విషయాలుగా తీసుకున్నట్లు తెలుస్తుంది.

పరిసర వాతావరణ యుద్ధ ప్రక్రియలను అణువాలి 1977 లో జరిగిన ఒప్పందాన్ని సమీక్షించే ఒక సమావేశ గతవారం జరిగింది. ఆ ఒడంబడికపై ఎక్కువ దేశాలు సంతకాలు చేయాలని అమెరికాపిలుపు యిచ్చింది కాని ఆ ఒడంబడికను యింకా సవివరంగా తరిగి వ్రాయాలని ఆ పుస్తకంలో మాటిలం జరిగింది.

స్పేస్ ప్రభుత్వంలో కమగోవడి, పశ్చిమ జర్మనీలోని రక్షణ పరిశోధనశాలలో అత్యుత్తమైన పదిగా పరిగణింపబడిన నీరీ ప్రకారం అగ్నిపర్వతం మూడిని ప్రేలుడు సృష్టించటం వాటా తేజస్ అయి వున్నది.

ఒకటి నుండి 10 శిక్షణల అణుబాంబు 100 మైళ్ళు, అగ్నిపర్వతంలోకి తొమ్మిది కిలోమీటర్లు లోతు వాయు పులు విపరీతమయిన ప్రేలుడుకు గురై వాతావరణంలోకి తీవ్ర ఉష్ణం వంద వత్తు అని పేర్కొనబడింది.

అంతర్జాతీయ నిపుణుల, శాస్త్రవేత్తల బృందం ఆ పుస్తకంలో తెలియచేసిన దాన్ని బట్టి ఈ విధమైన దండయాత్రలు ఎనిమిదో 8 తుపాకుల అగ్నిపర్వతాలను ఉత్కంగా ఎన్నుకున్నారని తెలుస్తుంది.

దీని బట్టి భూప్రకంపనాలను సృష్టించ బానికి విస్తు అణుబాంబులు వాడి లాభాలి కంగా వేం జరిగేట్లు చేయవచ్చు. ఇట్టి యుద్ధాలు 1964 అంకారా, అల్పాక్ భూకంపంలోని సర్వనాశనం లాంటి దాన్ని సృష్టించవచ్చు.

జాగ్రత్తగా పాంచదాయక బాంబులను వాడి పర్వతాల కాలక్రమేణ పరదలను, సృష్టించవచ్చునని ఆ పుస్తకం తెలిపింది.

20 దేశాల్లో 70 పెద్ద అగ్నిపర్వతాలు తీవ్రమైనవి కలదని పుస్తకం పేర్కొన్నది.

ఆర్.టి.సి. సిబ్బంది సామూహిక దరఖాస్తు 26వ తేదీకి వాయిదా

హైదరాబాదు, సెప్టెంబరు 20:

అంతరగూలాలో, హైదరాబాదు ప్రాంతం, కరీంనగర్ ప్రాంతం, కడప ప్రాంతంలో ఆర్.టి.సి. డిపోలు వేర విధానాలలో నడిపేసే సిబ్బంది 24వ తేదీన ఇక్కడి ఆర్. టి. సి, అడ్మినిస్ట్రేటివ్ అధికారుల ముందు జరపదలచిన సామూహిక దరఖాస్తు 26వ తేదీకి వాయిదా పడింది.

ఆర్.టి.సి. సిబ్బంది సమస్యల ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. రంగారావు ఈ విషయాన్ని తెలియజేస్తూ ఒక ప్రకటన చేశారు.

నష్టాల్లోపడ్డ సారా కాంట్రాక్టర్లు

ఆలూరు, సెప్టెంబరు 20:

నాటుసారాయి తయారు చేసే వారిపై ఎక్సైజ్ శాఖ అధికారులు ఎలాంటి చర్య తీసుకోలేకపోవడం వల్ల కర్నూలు జిల్లా ఆలూరు గల ప్రభుత్వసారా కంట్రాక్టర్లు తీవ్ర నష్టానికి గురి అవుతున్నారు. 1983-84 నాటినుండి రాష్ట్రప్రభుత్వానికి ప్రతి నెల రు. 2.25 లక్షలు సారా కంట్రాక్టర్లు చెల్లిస్తున్నారు. శాలూకాలో దెబ్బైరెండు లైసెన్స్ పొందినవాడు ఉన్నాడు. నెంటిక, నెరవిక జాండా, అంగనకల్లు కొత్తపేట తంగనుదోన విన్న పోతూరు గ్రామాలలో నాటుసారాయి అమ్మకం విపరీతంగా సాగుతోంది. నాటు సారాలు తయారు చేసే వారిపై అధికారులు ఎటువంటి చర్య కూడా చేయక పోవడం చేత అధికారులు వారితో లాలూచీ పడ్డారన్న అనుమానాన్ని సారా కంట్రాక్టర్లు తెలిపారు.

1984-85 సం॥ రిం॥ గాను ప్రభుత్వం 8 లక్షలు పెంచాలని నిర్ణయం తీసుకోవడంలో కంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. గతనెలలో శాలూకాలోని అధికారి వేలం పెంచిన్నా వేయగా ఎవరూ ముందుకి రాకపోవడం చేత వేలం పాట వాయిదా వేశారు. ప్రభుత్వసారాకంట్రాక్టర్లకు ఎక్సైజ్ అధికారులు సహకారం ఎంత మాత్రం లేకపోవడంవల్ల నానాటికి బట్టీ సారాయి గ్రామాల్లో తయారుకావడంతో ప్రభుత్వ సారా అమ్మే లైసెన్స్‌దారులు తెచ్చిన స్టాకు కలబడి తీవ్రనష్టానికి గురై దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

రోజూ కంట్రాక్టర్లు ప్రభుత్వానికి రెండు లక్షల పై చిలుకుమొత్తం చెల్లించవలసి ఉంది. అలా కట్టని పక్షంలో జరిమానాతోపాటు కట్టవలసి ఉంటుంది. ఈ విషయంలో ప్రభుత్వం ఈ శాలూకాకు చెందిన కంట్రాక్టర్లకు తక్కువ ధర దిపాజిట్ చెల్లించే ఎద్దత్తిపెట్టి. నాటుసారాపైన వారిపై తగిన చర్యలు అధికారులు చేపట్టడానికి తగిన ఆదేశాలు జారీచేస్తే అటు ప్రభుత్వ సారాకి, ఇటు ప్రజలకు ఆదరణ పెరిగే అవకాశం ఉంటుంది.

ఎస్. ఎఫ్. సిబ్బంది సమస్యలు

హైదరాబాద్, సెప్టెంబర్ 20:

హైదరాబాద్ పి. ఎస్. ఉద్యోగుల సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ జి. మల్లారెడ్డి 84-85 సంవత్సరానికి అఖిల భారత ఎంప్లాయీస్ ప్రావిడెంటు ఫండ్ ఉద్యోగుల సమస్యల ఉపాధ్యక్షుడుగా ఎన్నికయ్యారు. సమస్యల ప్రధానకార్యదర్శిగా శ్రీ ఎస్. డి. శర్మ తిరిగి ఎన్నికయ్యారు

పడవ ప్రమాదంలో 100 మంది మరణం

లక్నో, సెప్టెంబర్ 20:

నేపాల్‌లోని పరోండవద్ద యీ నెల 15 న సంభవించిన ఒక పడవ ప్రమాదంలో సుమారు వంద మంది ఏటిలో మునిగిపోయారని యిక్కడికి అలస్యంగా అందిన అధికార వర్తమానం తెలియజేసింది.

ఈ ప్రమాదం ఉత్తర ప్రదేశ్ నేపాల్ సరిహద్దులో వున్న రప్తినదిలో జరిగింది.

గవర్నర్‌తో పంత్ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 20:

ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు కాంగ్రెస్ (ఐ) సీనియర్ నాయకుడు శ్రీ కె. సి. పంత్ నిన్న రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. గవర్నర్ ఏర్పాటు చేసిన విందు సందర్భంగా తాము రాజ్‌భవన్‌లో కలుసుకోవడం తటస్థించిందని శ్రీ పంత్ విలేకరులకు ఆదిగినప్పుడు తెలిపారు.

శ్రీ ఎన్. టి. ఆర్.తో మీరేమైన తర్కాలు జరిపారా అ తర్కాలకు ప్రాధాన్యత ఉందా అని అడగగా మాటిగా సమాధానం చెప్పకుండా ఇద్దరు వ్యక్తులు కలుసుకున్నప్పుడు సహజంగానే మాట్లాడతారు కదా అని శ్రీ పంత్ అన్నారు.

వేధావులకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:

దేశసమైక్యతకు ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాలని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఇచ్చిన పిలుపును దేశభక్తితో తరసా వహించాలని వివిధ రంగాలలోని 27 మంది ప్రముఖుల బృందం విజ్ఞప్తి చేసింది.

వారు సమిష్టిగా ఒక ప్రకటన చేస్తూ దేశంలో పరిణామాలు, బైట శక్తులు, మన సంప్రదాయాన్ని ఇబ్బందిపరచాలని చూస్తున్నాయన్నారు.

ప్రకటనపై సంతకాలు చేసిన వారిలో క్రమబద్ధచలనుత శ్రీ మల్కా.రాజ్ ఆనంద్, ఆర్టిస్టు శ్రీ కె. కె, హెబ్బార్. మైనూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసరు సి. డి. నరసింహయ్య, కవి శ్రీ హర్‌బన్స్‌రాయ్ బచన్, సింధీ రచయిత శ్రీ కిరత్‌బాబ్రి, డాక్టర్ రవీక్ జకరియాలు ఉన్నారు.

మత మౌఢ్యం కలవాడు దౌర్జన్య కాండలను, అంతరంగిక కలహాలను రెచ్చగొడుతూ ప్రజల సమైక్యతపై దెబ్బ తీస్తున్నారని, వారి కార్యకలాపాలమండి ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వ్యవస్థను, సామ్యవాదాన్ని కాపాడటానికి దేశభక్తుల ఉద్యమాన్ని ప్రారంభించి, సామాజిక సరి వర్తన లక్ష్యాన్ని ముందుకు తీసుకొని వెళ్ళాలని ఈ ప్రకటనలో వారు మేధావులకు విజ్ఞప్తి చేశారు.

నెల్లూరువద్ద దారికాచి ముగ్గురి హత్య, దోపిడి: దాడిలో నలుగురికి గాయాలు

నెల్లూరు, సెప్టెంబరు 19: నెల్లూరుకు పది మీలురాల దూరంలో గల కోవ్వూరు— నెల్లూరు లైపిన్ రోడ్డుపై నిన్న రాత్రి 8.10 గంటల సమయంలో నెల్లూరు చరిత్రలోనే జరగనటువంటి సంఘటన జరిగింది. వారి దోపిడీ, హత్యలు జరిగాయి. నాలుగు స్కూటర్ల మీద ప్రయాణిస్తున్న కారిని దారికాచి దోపిడీ చేసి, హత్య చేశారు. అందులో ముగ్గురు అక్కడిక్కడే మరణించారు. నలుగురికి తీవ్ర గాయాలు కాగా వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు వారి పేర్లు ఆళోకమూర్తిరెడ్డి (కాళ్ళపాలెం) అమరేంద్ర చంద్రశేఖర్‌రెడ్డి (పార్లపల్లి) మధ్యకారిని కుర్తించటం జరగలేదు. ఈ వార్త తెలియగానే పోలీసు ఎస్. పి. వారి బృందం వెంటనే ఆ ప్రదేశానికి వెళ్ళారు. పోలీసు కుక్కలను పిలిపిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. దర్యాప్తు చేస్తున్నారు.

ఎన్. టి. ఆర్. విజయాలకు గుంటూరు సన్మానాలకు సంబంధం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 19: రాజకీయ రంగంలో శ్రీ ఎన్. టి. రామారావు సాధిస్తున్న విజయాలకు, గుంటూరులో పిసి సంగీత కళాకారులకు జరుగుతున్న సన్మానాలకు అవినాభావ సంబంధమున్నట్టు ప్రముఖ నాయకులు తెలిపారు. శ్రీమతి ఎన్. భాగికి పేర్కొన్నారు.

ఇక్కడ ప్రఖ్యాత గాయకులు శ్రీ ఎన్. పి. బాలసుబ్రహ్మణ్యంకు జరిగిన అభినందనసభలో ప్రసంగిస్తూ, గత సంవత్సరం ఇదేరోజు ముఖ్యమంత్రిగా శ్రీ రామారావు హైదరాబాద్‌లో ప్రమాణ స్వీకారం చేసిన సాయంత్రం గుంటూరులో తమకు ఘనసన్మాన తోత్సవ సన్మానం జరిగిన విషయాన్ని అవి గుర్తు చేశారు.

తిరిగి గుంటూరులో శ్రీ బాలసుబ్రహ్మణ్యం అభినందన సభ జరుగుతున్న సమయంలోనే శ్రీ రామారావు వరుసగా పర్యాయంముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తనకు సన్మానం జరుగుతున్న రోజునే శ్రీ రామారావు తిరిగి ముఖ్యమంత్రి కావడం తన పూర్వజన్మ సుకృతమని శ్రీ బాలసుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

శ్రీ రామారావు తిరిగి ముఖ్యమంత్రి పదవి అలంకరించడం దేశంలో ప్రజాస్వామ్యం ఇంకా పడిపోలేదని రుజువయిందని ఆయన వ్యాఖ్యానించారు. పడగవిప్పిన దుర్మార్గవాదులకు స్థానం లేదని రాష్ట్ర ప్రజలు నిరూపించడం పట్ల హర్షం వెలిబుచ్చారు.

రాజకీయాలలో అభివివేశంలేని వారితోసహా శ్రీ ఎన్. టి. రామారావును గద్దె దింపిన పద్ధతిని ఎవ్వరూ ప్రశంసించడంలేదని అన్నారు.

సౌఖ్యంగా బసచేయండి

హోటల్ తిరుమల లాడ్జింగ్

(వేంకటేశ్వర దర్శనం)

మలక్ పేట్. హైదరాబాదు-36.

ఫోన్: 158348

* అన్ని హంగులతో ఎర్పాటు చేయబడిన గదులు. అటాచ్ బాత్/టెలిఫోన్ సౌకర్యం. రోజు వారీ/నెలసరి అద్దె పద్ధతిపై లభించును.
* ఎ/సి రెస్టారెంటుతో కూడి వున్నది.

ప్రకటన

విజయవాడలో టింబరు వ్యాపారమొత్తం శ్రీ విష్ణుబండోక్" వారు వాక్లయింపైన లక్షిట్టి రామ్మూర్తికి అనలు క్రింద రూ. 35,000 — (రూ పాయలు ముప్పైఐదు వేలు మాత్రం) అందు పైన పడ్డియుమ్నా బాకీ ఇవ్వ తేరి యున్నారు. వారు బాకీని చెల్లించ గలందులకై పైన వరుసు భాగస్తులలో ఒకరైన పెంజీ పేలు గారు తన తాలూకు విజయవాడ సీతారామపురంలోని స్థిరాస్తికి సంబంధించిన 6—12—65 వ తేదీ గల ఒరిజినల్ విక్రయ దస్తావేజును వా క్లయింటువద్ద డిపాజిటు చేయుట మూలంగా తనభాగం పేర్కొటు చేసి యుండిరి. వారు తనభాగం బాకీని వసూలు చేసుకొనుటలో వా క్లయింటుకు యిబ్బంది కలుగజేయు దురుద్దేశ్యముతో వారు పెంజీ పేలుతన ఆస్తిని తాలూకాగా నామాత్ర ప్రతిఫలాన్యముగా అన్యాక్రాంతము చేయుయత్నములో ఉన్నట్లు తెలియవచ్చింది. అట్టి అన్యాక్రాంతములు చెల్లకపోవుటయే గాక నా క్లయింటునకు ఎంతమాత్రము లైండ్ చేయకూడనియు అన్యాక్రాంతము పొందువారికి ఎట్టి హక్కులు సిద్ధించనియు ఇందువలన బహిరంగముగా అందరికిని తెలియజేయుచున్నాను.

(సం.) రి.ఆర్.ఎస్.పూర్ణచంద్రరావు,
అడ్వకేటు, విజయవాడ.

భారతి

సెప్టెంబర్ 1984

రంగుల ముఖచిత్రం!

కథలు

అటు ఆకలీ ఇటు చీకటీ — శ్రీ సోమసుందర్

అసుర సంధ్య — శ్రీ లల్లాదేవి

కవిత్వం

భిక్షాపాత్ర — శ్రీ శనగన నరసింహస్వామి

చిత్తకార్తెలో చినుకులు — శ్రీ పులికంటి కృష్ణారెడ్డి

వ్యాసాలు

ఆధునిక కవితలో రాయప్రోలు — శ్రీ శివలెంక ప్రకాశరావు

తరిగొండ వెంగమాంబ — శ్రీ గోపీకృష్ణ

నాటకం

యశోధర — డా. మాస్తి వెంకటేశ అయ్యంగార్

(అనువాదం: శ్రీ శంకరంగంటి రంగాచార్యులు)

ఇవి కాకుండా కలగూరగంప, గ్రంథసమీక్ష మొదలయిన శీర్షికలు.....

వరి పైరుకు తెగుళ్ళు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 20: పురుగు తనిఖి అధికారులు ఇట్టివారి మంగళగిరి, తుళ్ళూరు, తెనాలి, రేపల్లె, పల్లపట్ల, బాపట్ల, నల్లపాడు మరియు లలో పర్యటించి వరి పైరుకు అక్కడున్న దోమపోటు, పైరస్ తెగులులను హించినట్లు కనుగొన్నారని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ డి. సత్యేంద్రరావు ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తక్షణం పొలములలోకి దిగి, అన్ని పైరుల పరిశీలించి పురుగులు, తెగుళ్ళు ఉన్నచో తగు సస్యరక్షణ చర్యలను వెంటనే తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పెదరావూరు, తాడేపల్లి, ప్రాంతాలలో దోమలు కనిపించినవని, వాటిని నివారించడానికి హెక్టారుకు 25 నుండి 30 కిలోల చొప్పున కార్బోఫ్యురాన్ (గ్రాన్యుల్స్) గాని, 50 శాతం తెల్బులిన్ పొడిని హెక్టారుకు 2 కిలోలు, 750 లీటర్ల నీటిలో కలిపిగాని, 36 శాతం మోనోక్రోటోఫాస్ హెక్టారుకు 625 మిలీ లీటర్ల నీటిలో కలిపిగాని వాడాలనిసూచించారు.

అల్లూరు, అప్పికట్ల, కర్లపాలెం తదితర గ్రామాలలో దీపపుపురుగులు, పనుపు పచ్చని— నారింజ రంగుకు మారుతున్న వరి ఆకులు కూడా కనిపించినట్లు ఆయన చెప్పారు. దీనిని అరికట్టడానికి ఎకరాకు 625 లీటర్ల నీటిలో మిథైల్— పో—డెమిటాన్‌ను కలిపి, పైరు అంతా తడిసేటట్లు వారానికి ఒక సారి చొప్పున మూడుసార్లు పిచికారి చేయాలని సూచించారు.

రెండు శాతం యూరియాను ఒక లీటరు నీటిలో కలిపి పైరు తిరిగి వచ్చుబడుటకు కిరణ జన్య సంయోగ క్రియను అభివృద్ధిపరచుటకు పిచికారి చేయాలని ఆయన సూచించారు.

ఏనేద యాత్రా స్థలంగా పెలికాన్స్ పక్షులు వలసవచ్చే తెలినీలాపురం

చెక్కలి, సెప్టెంబరు 20 ప్రతి సంవత్సరం సైబీరియా నుండి పెలికాన్స్ అనే అపురూపమైన పక్షులు శ్రీకాకుళం జిల్లా చెక్కలి దరి తెలినీలాపురం గ్రామంలో ఉన్న చెట్లపై జూన్ నెలలో విహారం వచ్చి వరల జనవరి నెలకి నీరు, చేపలు అహారం, తరిగి పోగానే అవి వరల వాటి వస్త్రాలు పోవుటుండుటచేత రాష్ట్ర ప్రభుత్వం ఏనేద యాత్రా స్థలంగా రూపొందించే నిమిత్తం తెలినీలాపురం గ్రామంలో రెండు హెక్టార్ల భూమిని ఇటీవల సేకరించుటకు సన్నాహాలు ప్రారంభించారు. ఇటీవల పశ్చిమ గోదావరి జిల్లా పారెస్ట్ ఆఫీసరు కె. డి. ఆర్.ఆయంగార్, విశాఖపట్నం, పారెస్టు కన్జర్వేటర్ కృష్ణమూర్తి, ఈ స్థలాన్ని సందర్శించి పెలికాన్ పక్షులు నివసించుటకు గాను ఒక ఆవరు భవనాన్ని, నీటికి అహారానికి నీరు, చేపలు పెంచుటకు వీలుగా ఒక కొలనును త్రవ్వించుటకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. ఈ ప్రదేశం సహజప్రకృతి సుందరం కలిగి వుంది. సముద్ర జలాలు గల పక్షులు అతి సమీపంలో యుండుట వలనవినోదాన్ని కలుగుటకు కూడా ఆకర్షించుటలో అతిశయోక్తి కాదు. అంతే కాక దీనిని ఆసుకొని విదేశీయులకు సంపాదించే లొట్టలు పెంచుటకు కూడా అనువైన స్థలం సేకరించుటకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. (కృ)

మరియ మృతిపై దర్యాప్తు జరిపించండి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 19: విజయనగరం జిల్లాలో సాలూరు గ్రామానికి చెందిన దళిత స్త్రీ కుమారి శింగారపు మరియు మృతిపై న్యాయవిచారణ జరిపించాలని పదేశ్ కాంగ్రెస్ (ఐ) కమిటీ ఎస్.సి., ఎస్.టి., విభాగ కార్యదర్శి శ్రీ బి.సి. వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆమెను అదే గ్రామానికి చెందిన అగ్ర కులస్తులు మానభంగం చేసి, ఘోరంగా హత్య చేశారని ఆయన ఆరోపించారు. ఆమెను పనిచేసిన ప్రదేశంలో లోంగక పోవడంతో బలవంతంగా నిర్బంధించి, మానభంగం చేసి, హత్య చేశారని వివరించారు. అయితే స్థానిక పోలీసు అధికారులు అసలీకి లొంగి శవమును మాయం చేయడం చదుతున్నప్పట్లు ఆయన విమర్శించారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం, ఉరవకొండ.

(అనంతపురం జిల్లా)

ఆర్.సి.సి. నెం. 1260/84 ఎ4. తేది 12—9—84.

టెండరు నోటీసు

ఉరవకొండ గ్రామ పంచాయితీకి 1984—85 సం.నకు వెర్మ్యూరీవేర్ ల్యాంపులు 400 వాట్సు ఫిట్టింగులు ఈ క్రింద కనబరచిన వివరములు మేరకు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు తే. 25—9—84 సాయంత్రం 3.30 గంటల వరకు ఈ దిగువ సంతకము చేసిన వారికి స్వీకరింపబడును. వచ్చిన టెండర్లు అదే దినమున సాయంత్రము 4.00 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించి రశీదు టెండరుతోపాటు జతపరచి పంపుకొన వలెను. ధరావత్తు చెల్లించబడని టెండర్లు నిరాకరింపబడును. టెండరు ధరావత్తు సగటుగా పంచాయితీ కార్యాలయమున పంపు చెల్లించి రశీదు పొందవచ్చును లేదా ఉరవకొండ గ్రామ పంచాయితీకార్యనిర్వహణాధికారి గారి పేరిట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉరవకొండకు డ్రాఫ్టు తీసి పంపవచ్చును. విలువ వివరములు కాదనే వారు ఈ దిగువ సంతకము చేసిన వారినుండి తీసుకోవచ్చును.

వివరములు.	టెండరుధరావత్తు
1. వెర్మ్యూరీ వేపర్ ల్యాంపులు 400 వాట్సు ఫిట్టింగులు జతలో మరో ఒకటికి	రూ. 600—00

(సం) ఎ. జైనుల్లాబుద్దీన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad - 29.
Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938 – 1972

గంటల పంచాంగం

శ్రీ రక్తాక్షి నామ సం. భాద్రపద బ. ఏకాదశి : శుక్రవారం

1984వ సం. సెప్టెంబర్ 21: శుక్రవారం, బ. ఏకాదశి : రా. 10.38, పుష్య : రా. 9.41, వర్జ్యం: వ. 6.38 మొదలు 8.08 వరకు.

1984 వ సం. సెప్టెంబర్ 22: శనివారం, శు.బ. ద్వాదశి : సా. 7.44, శ్లేష : సా. 7.34, వర్జ్యం: వ. 9.21 మొదలు 10.49 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
వొరులకు నవి పేయకునికి వరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

శ్రీ రక్తాక్షినామ సం. భాద్రపద బ. ఏకాదశి : శుక్రవారం

అవరోధం తొలగింది

నగరాలలో ఖాళీ స్థలాలని పరిమితంచేసే చట్టం [అర్బన్ లాండ్ సీలింగ్ ఎండ్ రెగులేషన్ అక్ట్) కింద ఇళ్లు కట్టటం విషయమయి కొన్ని ఆంక్షలు ఉంటాయి. సందర్భాన్ని పట్టి కొందరికి గృహనిర్మాణం చేసుకునేందుకు అనుమతి ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉంటుంది. జూన్ 1983లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారు నగరాలలో ఖాళీ స్థలాలని పరిమితం చేసేచట్టం కింద ఇళ్లు కట్టుకునేందుకు ఎవరికీ మినహాయింపు ఇవ్వరాదని ఒక ఉత్తరవుజారీ చేశారు. ఈ ఉత్తరవు సరికాదంటూ కొన్ని సహకార గృహనిర్మాణ సంస్థలు హైకోర్టులో అర్జీ పెట్టుకున్నాయి. ప్రధాన న్యాయమూర్తి శ్రీ చెన్న కేశవరెడ్డి, న్యాయమూర్తి శ్రీ కోదండరామయ్యవీరిఅప్పీలుని విచారించి ప్రభుత్వంవారి ఉత్తరవుని కొట్టివేశారు. అర్బన్ లాండ్ సీలింగ్స్ అక్ట్‌ని ప్రవేశపెట్టినది జనం ఇళ్లు కట్టుకోవటానికి ప్రోత్సహించేఉద్దేశంతోనే తప్ప వేరే ఏఉద్దేశంతోనూ కాదని న్యాయమూర్తులు అన్నారు. ఉద్దేశాలు ఏవయినా ఆచరణలో ప్రజలకి చాలా ఇబ్బందులు కలిగాయనటంలో సందేహంలేదు. భారతదేశంలో ప్రభుత్వం మందకొడిగానే పనిచేస్తూ ఉంటుంది. భూభాగాల యాజమాన్యం వగయిరాలకి సంబంధించిన విషయాలు కోర్టులకి ఎక్కితే ఆలస్యాలు ఎలాగ ఉంటాయో వేరే చెప్పనక్కరలేదు. నగర ప్రదేశాల అభివృద్ధిపేరా, ఖాళీ స్థలాల అదుపుపేరా తీసుకు వచ్చే శాసనాలు గృహనిర్మాణ సమస్యలని తగ్గించకపోగా మరింత పెంచివేశాయని ఇంచుమించు అందరూ అంగీకరిస్తున్నారు. అసలు అర్బన్ లాండ్ సీలింగ్ ఎండ్ రెగులేషన్ అక్ట్ వచ్చినప్పుడే దేశంలోని వివిధ ప్రాంతాలకి చెందిన వారు దానిని విమర్శించారు. వారి విమర్శలని అధికారంలో ఉన్నవారు అంతగా పట్టించుకున్నట్లు తోచదు. నగరాలలో ఖాళీ స్థలాలమీద అదుపు ఉండాలని అనటం మంచిదే కాని ఆచరణలో వచ్చే ఇబ్బందుల ఫలితంగా మేలుకన్నా హానే ఎక్కువగా జరుగుతోందని చాలామందే అంటున్నారు. ప్రస్తుతపు హైకోర్టు కేసు జరగటమే హాని కలుగుతోందనటానికి ఒక నిదర్శనం. ఈ న్యాయస్థానం తీర్పు దేశం అంతటా ఎందరినో లోతుగా ఆలోచించేట్లు చెయ్యగలదని ఆశించాలి. వారి ఆలోచనల ఫలితంగా మంచి మార్పులు కొన్ని రాగలవని కూడా ఆశించాలి.

జుగుప్స కలిగించే ప్రవర్తన

జాతీయ విద్యార్థి సంఘంవారు ఇటీవలే నాగపూర్‌లో ఒక అఖిలభారత సమావేశాన్ని జరుపుకున్నారు ఈ సంస్థ కాంగ్రెస్‌ఇందిర పార్టీకి అనుబంధంగా ఉంటుంది. నాగపూర్‌లో జా.వి. సం. వారికీ, ఇతరులకీ కొన్ని ఘర్షణలు జరిగినట్లు తెలుస్తోంది కాని సమావేశం నుంచి స్వంత ఊళ్లకి తిరిగి వెళ్లిపోయేవారు కొందరు చాలా పెద్ద గందరగోళాలు సృష్టించినట్లు వార్తలు తెలుపుతున్నాయి. ఇతర ప్రయాణికులూ, రైలు స్టేషనులలో అంగళ్లు నడిపేవారూ వీరి అత్యాచారాలకి గురిఅయ్యారు. ఈ పనులు చేసినవారు స్లీపరులతో ఆగలేదు బలవంతంగా రైలు బళ్లని ఆపి ఊళ్లలోకి వెళ్లి అక్కడ కూడా అల్లరులు చేశారు. అల్లరి చేసినవారిమీద ఫిర్యాదు చేసేవారు విద్యార్థులలోనే ఉన్నారు. వారు కొత్త ఢిల్లీ చేరుకున్న తరువాత దౌర్జన్యాలకి పాలుపడిన విద్యార్థులమీద తగిన చర్యలు తీసుకొమ్మని తమ అధ్యక్షుడు శ్రీ రమేష్ చెన్నిత్‌లకీ ఒక మహజరు సమర్పించుకున్నారు. అసలు ఈ సంఘటనలమీద విచారణ జరపాలని కూడా వారు కోరుతున్నారు. కాంగ్రెసు (ఇందిర) పార్టీ వారు దీనిమీద ఒక ప్రకటన చేశారు కాని అది స్పష్టంగా ఏమీ చెప్పటం లేదని వ్యాఖ్యాతలు అంటున్నారు. అల్లరి చేసినవారు. జా వి. సం.కి చెందినవారు కొందరయితే నష్టపోయినది వారేనని ఈ ప్రకటన అంటోంది. నాగపూర్‌లో జా. వి. సం.వారికీ, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంవారికీ ఘర్షణలు జరిగినట్లు కాంగ్రెసు (ఇందిర)పార్టీవారు సూచిస్తున్నారు. విద్యార్థుల సమావేశానికివెళ్ళిన వారు ఎందుకు దుండగులలాగ ప్రవర్తించాలో అర్థంకాదు.అదర్శాల మీద ఎక్కువ విశ్వాసం ఉండవలసినది విద్యార్థి లోకంలోనే వారిలోనే దుండగుల సంఖ్య పెరిగి, అందరికీ క్షోభ కలిగించే సంఘటనలు జరిగితే ఎవరికి ప్రయోజనం? కాంగ్రెసు (ఇందిర) పార్టీ నాయకులు విద్యార్థులని వాడుకుని విభేదాలని రెచ్చగొట్టటం తప్ప అని తెలుసుకోవాలి. విద్యార్థులలో క్రమశిక్షణ లోపం ఒక భౌగోళిక సమస్య అని వారు అన్నా ఆశ్చర్యపడనక్కరలేదు.

రెసిడెన్షియల్ పాఠశాలల ప్రగతి

1972లో ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ విద్యాలయాల సంస్థ వెలుగొల్పబడింది. వట్టణాలలోనే వల్లికన్యూర్లలాంటివి నెలకొల్పబడి గ్రామీణ ప్రాంతాలకు విస్మరిస్తున్నారనే విమర్శవుండేది. అందువలన యీ సంస్థ ప్రయోగాత్మకంగా కొన్ని రెసిడెన్షియల్ పాఠశాలలను (అవాస విద్యాలయాలను) ప్రారంభించింది. అవి అనుకొన్నట్లుగానే మనమైన అభివృద్ధిని సాధించి, గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థుల్లో కూడా ప్రతిభా పాటవాలకు లోటు లేదని నిరూపించాయి.

మొదట ఆంధ్రప్రాంతం గుంటూరుజిల్లాలోని కాకిలింపురం రాయలసీమ ప్రాంతం, అనంతపురం జిల్లాలోని కోడిగినహళ్లిలోను తెలంగాణ ప్రాంతం నల్గొండజిల్లాలోని వర్వేలులోను రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభింపబడ్డాయి.తర్వాత ఖమ్మంజిల్లాలోని కిన్నెరసాని వద్ద. ఓరుగల్లు జిల్లాలోని ఎగువ పీలేరులో పెద్యాడ్డుజాతుల బాలురకు, రంగారెడ్డి జిల్లాలోని వికారాబాద్‌లో, మెదక్‌జిల్లాలోని మెదక్‌లో బాలికలకు, రంగారెడ్డిజిల్లాలోని కేసరగుట్టలో బాలురకు, కృష్ణాజిల్లాలోని పులిగడ్డలో ఆశుభ్రమైన వృత్తులు జరుపుకొంటూ బాలురకు ప్రత్యేకంగా రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభింపబడ్డాయి.

నాగార్జునసాగర్‌లో ఒక రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల. మరొక డిగ్రీకళాశాల ప్రారంభింపబడ్డాయి.

1984 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యధిక మార్కులు సంపాదించిన మొదటి 12 మందిలో 8 మంది నాగార్జునసాగర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులే. వీరందరికీ 90 శాతం కన్నా ఎక్కువ మార్కులు వచ్చాయట. అయితే రెండు, మూడు స్థానాలు వారికి లభ్యమయ్యాయి. మొదటిస్థానాన్ని కర్నూలులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి చిరంతేని ఉదయగిరి శ్రీనివాసులు వెయ్యికి 980 మార్కులు పొందాడు. వివిధ అవాస విద్యాలయాలలో మొదటి పదిస్థానాలలో ఉన్న వారందరికీ 908కు మించి మార్కులు వచ్చాయి.

పరీక్షలకు 2 లక్షల 39 వేల మంది హాజరు కాగా, 88.06 శాతం మంది ఉత్తీర్ణులయారు.

1984 మార్చిలో జరిగిన యస్. యస్. సి పరీక్షలలో మొదట పదిస్థానాలను సంపాదించిన 16 మందిలో 15 మంది రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులే!

మొదటిస్థానం, చిరంజీవి ఎం. మువిరాజులు 551 మార్కులు. రెండవస్థానం, చిరంజీవి సిద్ధా శ్రీధర్ 550 మార్కులు వచ్చాయి. (పై ఇరువురు అనంతపురంజిల్లా కోడిగిన హళ్లి విద్యార్థులు.) వివిధ అవాస విద్యాలయాల్లో మొదటి పదిస్థానాలు పొందిన విద్యార్థులందరికి 550 మార్కులకు మించి వచ్చాయి.

4,57,809 మంది విద్యార్థులు యస్. యస్. సి పరీక్షకు హాజరు కాగా 89 శాతం ఉత్తీర్ణులయ్యారు. గత సంవత్సరంకన్నా 2 శాతం ఎక్కువన్నమాట.

ప్రతి జిల్లాలో కనీసం ఒక అవాసవిద్యాలయాన్ని ప్రారంభించాలని ఆ వాదను కొన్నా. అరు పాఠశాలలను ప్రారంభించేందుకు నేడు కృషి జరుగుచున్నది. త్వరితగతిని భవనాలను నిర్మించాలని కూడా ఆదేశాలివ్వబడ్డాయి.

మొన్నటివరకు ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ విద్యాలయాల సంస్థ తరపున రెండు, సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యమున రెండు ప్రారంభించగా ఇటీవలనే సాంఘిక సంక్షేమ శాఖవారు ప్రతిజిల్లాలో మరో రెండు రెసిడెన్షియల్ పాఠశాలను ప్రారంభించాలనుకొంటున్నట్లు తెలిపారు. అవి బాల, బాలికలకు ప్రత్యేకంగా వుంటాయి.

పదవతరగతి పరీక్షల్లో నేగాక, జిల్లాస్థాయిన జరిగే పదవతరగతి పరీక్షల్లను కళ్యా, వైజ్ఞానిక ప్రదర్శనల్లోను, వ్యాసరచన, వక్తృత్వపోటీల్లోను అగ్రతాంబూలం రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులదే. పాంస్కృతిక కార్యక్రమాలలో కూడా వారిదే ప్రథమ స్థానం.

రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి, అధ్యక్షతనగల రాష్ట్ర రెసిడెన్షియల్ విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి కార్యాలయం హైదరాబాదులో వున్నది.

జిల్లా స్థాయిలోకూడా జిల్లా కలెక్టర్ అధ్యక్షులుగా కమిటీలు ఏర్పడ్డాయి

గ్రామీణ ప్రాంతాల నుండి ప్రవేశ పరీక్షల ద్వారా ఎన్నుకొనబడిన ప్రతిభావంతులయిన బాల బాలికలనే చేర్చుకొంటారు. అన్ని పాఠశాలల్లో తెలుగు ప్రధాన భాష.

పాఠశాలల దైనందిన కార్యక్రమం. తోడవవద్దకులు. మేధావులైన ఆధ్యాపకులు, చక్కని వసతి గృహాలు. పాఠశాలలేతర కార్యక్రమాల్లో శిక్షణ వలన ఎంతో ప్రగతిని యీ పాఠశాలలు పొందింగలుగు చున్నాయి.

—ఇప్కా వసంతకుమార్

యుద్ధకాండ

యామిజాల పద్మనాభస్వామి

84వ సర్గ

సనైన్యాస్త్రత్ర గచ్ఛామో యావత్తిష్ఠ సమావ్యతే
త్యజైనం నరశార్దూల మిథ్యా సంతాప మాగతమ్ 16
పీడిత హి బలం సర్వం దృష్ట్వా త్వాం శోక కర్శితమ్
ఇహత్యం వ్యవస్థాప్యాయ స్థిత : సత్వ సమాశ్రితః 17

ఇప్పుడు చెయ్యవలసే దేమిటో చెప్తున్నాను. ఆ ఇంద్రజిత్తు సంకల్పించిన హోమం పూర్తికాకముందు తగిన సైన్యముతో మేము వెళ్తాము. నువ్వు ఇక్కడ విచారాన్ని విడిచి ఉత్సాహశక్తితో ఉండాలి చూడు శోకిస్తూన్న నిన్ను చూసి యీ వానర సైన్యం అంతా నిస్సారమై వెల వెలలాడుతూ ఉంది. ఇలాగూ అంతా ఏడుస్తూ చేసే పని లేదు. అయినా విచారించడానికి అస్కారమే లేదు. అదంతా అభూత కల్పన...

లక్ష్మణం ప్రేషయాస్మాభిస్సహ సైన్యమకర్షిణః
ఏష తం నర శార్దూలో రావణిం శితై శ్శరైః
త్యాజయిష్యతి తత్కర్మ తతో వధ్యో భవిష్యతి 18

కర్తవ్యం చెప్తున్నాను అవధరించు –

లక్ష్మణుణ్ణి మాతో పంపించు. తగిన వీరులతో అక్కడికి వెళ్తాము యీ రఘువీరుడు శిశిత బాణ ప్రయోగముతో ఆ రక్కసుణ్ణి హోమపంత్రం నుంచి మళ్ళిస్తాడు. దానితో వాడు చంపడానికి పాల్పడ్డాడాడు. ముందు వాడి హోమానికివిఘ్నం చెయ్యాలి.

తస్యైతే నిశితా స్సిక్తాః పత్రి పత్రాంగవాజినః
పతత్రిణ ఇవాసాద్య క్షరాః పాస్యంతి శోణితమ్ 19

లక్ష్మణుడు ప్రయోగించే నిశిత శరాలు వాడి రక్తాన్ని అప్పుడు త్రాగడానికి సాధ్యమౌతుంది.

[ప శేషం]

మా విస్తారితం

ఆర్యా. జూన్ 6తా. దినపత్రికలోని 'గల్ఫ్ నుంచి వస్తున్నారంటే' అన్న శీర్షిక చదివితిని. ఇంజేటి బ్రదర్స్‌కి నా వందనాలు.

మేము గల్ఫ్ దేశాలలో పడే ప్రతి బాధా వివరించారు. ముఖ్యంగా నేను కూడా ఎన్నోసార్లు ఈ బాధలుపడ్డాను. దేవుడు అనుగ్రహించినా పూజారి అన్నట్లు కొంటయికిన్దమ్స్‌వారు. చూసీ చూడనట్లు ఊరుకొన్నా మనరాష్ట్రంలో ఇదొక దారుణంగా బయలుదేరింది. స్మగిలింగ్ సామాన్లు పట్టుకెళ్ళే ఏ బుద్ధిహీనుడూ అంత పట్టిగ్గా పట్టుకెళ్ళడు కదా అని, కస్టమ్స్ ఆఫీసర్లమ అని చెప్పుకొన్న వీరు ఆలోచించరా? కాదు. ఇదిఒక లందగొండివ్యాపారం. ముఖ్యంగా ఇవి నర్సాపురం, రాజోలు, జగ్గన్నపేట ఈ ప్రాంతాలలో జరుగుతున్నవి. కష్టజీవులను పీడించుకు తినే ఈ ఘరానా దొంగలను మా రాష్ట్ర ప్రభుత్వం అరికట్టేది ఎప్పుడు. గత ప్రభుత్వంలో నూ ఇదే పద్ధతిలో ఉండేది కాని క్రొత్త ప్రభుత్వంలో ఈ అక్రమాలను అరికట్టేది నాదులేరా, ఉంటే ఏరి, ఎక్కడ?

కె. స్టీవెన్, పోస్టు బాక్సు 246 మస్కట్, సల్తానెట్ ఓమెన్.

వ్యవసాయానికి ప్రోత్సాహమేది?

ఆర్యా మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యన్.టి.రామారావుగారు తాను 508253 ఎన్నికలముందు రైతుల వినయానికే ప్రాధాన్యతనిస్తాను వారికిష్టనిమ్మరాలు సమగ్రంగా పరిశీలించి రైతన్నలకు ఎంతో చేయూత నివ్వాలి అని గ్రామాలలోని రైతులముందు బహిరంగసభల్లో దొరికిన ప్రతి వినయంపై ఎన్నెన్నో ఉపన్యాసాలుదంచారు, కాని ఎలక్షన్‌లు గెలిచి రెండు సంవత్సరాలు కావచ్చినా రైతుల ప్రాథమిక అవసరాలుకూడా తీర్చడంలేదు. అతివృష్టి అనావృష్టి పీడలువట్టిన కారణంగా ఈమధ్య రైతన్నలుదాలా నష్టపోయారు.

ఎరువులు తెచ్చుకోవాలన్నా పైరుకైకిష్టపడి అర్చుచేయాలన్నా రైతు భయపడుతున్నాడు. ఎందుకంటే సహకారంలో వర్షాలు కురియనందున పంట చేతికొస్తుందో లేదో, అన్న అనుమానంతో రైతన్నలు భయాందోళనకు గురికావల్సి వస్తుంది.

ప్రభుత్వం ఈ వినయాన్ని గుర్తించి రైతులకు ఎరువుల సరఫరా వ్యక్తిగతఋణాలు ఇప్పిస్తారని ముఖ్యమంత్రి ఎన్నికల్లో చేసిన వాగ్దానం ఇపుడు నెరవేర్చుతాడని ఆశిస్తున్నాను.

వరకాల జ్ఞానేశ్వర్, తేరటుపల్లి. చండూర్ తాలూకా (నల్లగొండ) 508253

లేఖలు

విజయాభినందనలు

ఆర్యా. ప్రతిపక్షనాయకుల పోరాటంతో, అంధ్రుల ఎదురులేని తిరుగుబాటుతో గవర్నర్ రామ్‌లాల్, ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావుగార్లు రాజీనామా చేయటం, శ్రీ ఎన్. టి. రామారావుగారిని తిరిగి మంత్రివర్గం ఏర్పాటు చేయమని అహ్వానించటం, నేడు అంధ్రుల విజయానికి అవధులు లేకుండా వుంది. మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసిన అన్నగార్కి నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ ఈ కుట్ర తదుణంలో అన్నగారు యిదివరలా కాకుండా పదవులకు ఆశపడే నాయకులకు పదవులు కట్టబెట్టకుండ రాష్ట్రాభివృద్ధికిపాటుపడే నాయకులనే అధినేతలుగా ఎన్నుకోవలసినదిగాను అలాగే అన్నగారి మీద అభిమానంతో డబ్బుకు ఆశపడక పార్టీలోవున్న శాసన సభ్యులను కోటి సోదరులుగా విలువనిచ్చి గౌరవించవలసినదిగాను, తిరిగి ఆంధ్ర సోదర సోదరీమణులలో పెరిగిన అభిమానమును పెంచుకుంటూ వారి ఆశయాలను సాధ్యమైనంతవరకూ నెరవేదుస్తూ రాష్ట్రపురోభివృద్ధికిపాటుపడవలసినదిగా కోరుతూ–

కర్రి సన్యాసిరావు. ప్రధాన కార్యదర్శి. విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం, అకివీడు–534235.

ఉన్నతాధికారుల బదిలీలు

ఆర్యా, ప్రభుత్వంగాని ప్రభుత్వ దినేతలుగాని మారినప్పుడు ప్రభుత్వంలోని ఉన్నతాధికారులను బదిలీ చెయ్యటం అనవాయితీగా వస్తున్నది. కానీ ఇదిదాలా చెడు సాంప్రదాయం.గతనెలరోజులుగా ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కలిగిన మార్పులతో పోలీసు అధికారులను, ప్రధాన కార్యదర్శులను ఇతర అధికారులను ఇష్టమొచ్చిన రీతిలో స్థాన చలనం కలిగించటం శోచనీయం. ఈ విధమైన బదిలీలు అధికారుల మనోస్థైర్యాన్ని దెబ్బతీస్తాయి. తద్వారా వారి సేవల్ని కూడా ప్రభుత్వం తగిన స్థాయిలో ఉపయోగించుకోలేదు. వారిలో నిర్లిప్తత చోటుచేసుకుని విధుల యెడ అనాసక్తత ప్రదర్శించే ప్రమాదం కూడావుంది.అదేవిధంగా అధికారంలో వుండే వ్యక్తుల అండ చూచుకొని "అతి"గా ప్రవర్తించే అధికారులకు కూడా గుణపాఠం నేర్పుకోవలసిన అవసరం గత నెలరోజులుగా జరిగిన ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిణామాలు సూచించాయి.

టి. ప్రభాకరరావు. ఇంటి నెం. 21/553. పరాసుపేట, బందరు – 521002.

పలుప్రాంతాలలో విజయోత్సవాలు

బాపట్లలో

బాపట్ల, సెప్టెంబరు 20: శ్రీ యన్.టి. రామారావును మంత్రివర్గం ఏర్పాటు చేయించవలసిందిగా గవర్నరు కోరిన వార్త విన్నంతనే తాలూకాలోని పలు గ్రామాలనుంచి వేలాది కార్యకర్తలు ట్రాక్టర్లు, బండ్లమీద రామారావు చిత్రాలతో, పేళ్ల తాళాలతో, బాణసంచాలు కాల్చుకుంటూ బాపట్ల తరలివచ్చారు. పలు గ్రామాలో ఆర్. టి. సి. బస్సులను ఆపి ప్రయాణికులకు మిటాయిలు పంచారు. పూరేగింపుల అనంతరం స్థానిక యన్.జి.ఓ. హోంలోదేశం అధ్యక్షులు శ్రీ గోపాలం సాంబశివరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. సర్వశ్రీ గోపాలం, శ్రీ పాడేల్లి సాంబశివరావు, డాక్టర్ మల్లికార్జునరావు, మదానీ రావూరి శాస్త్రి, వి.వి.డి. వాయకుల ప్రసంగించారు.

ఇందోజు జరిగిన సభలో ఆ రోజు వ్యవసాయ కళాలలో తీవ్ర రక్తపోటుకు గురై మరణించిన ప్రొఫెసర్ కంబంపాటి సుబ్రహ్మణ్యంకు నివాళులర్పిస్తూ కసంతాప తీర్మానం చేశారు. (వి)

గిద్దలూరులో

గిద్దలూరు, సెప్టెంబరు 20: గత 30 రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ సంక్షోభాన్ని తొలగించుటకు గవరరు శ్రీ రామారావుని మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరినందుకు గిద్దలూరు పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు శ్రీ భరద్వాజ శాస్త్రి, వసువులేటి చిన్న భాదరువలి, బి. జె.పి. కార్యకర్తలు బాధం సత్యనారాయణ, సుద్దల కొండయ్యల నాయకత్వాన అమ్మవారి శాల నుండి పురవీధులగుండా రామారావు చిత్రపటాన్ని పెట్టుకొని రెండువందల మందితో ఎడ్లబండ్ల ఉత్సవంగా పూరేగింపు జరిపారు.

తురిమెళ్ళ గ్రామంలో గిద్దలూరు నియోజక వర్గం, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టరు శ్రీ బి. పి. రంగనాయకులు, సి. పి. యం. కార్యకర్త శ్రీ బి. కృష్ణమూర్తి నాయకత్వాన, 12 ఎద్దుల బండ్లతో రామారావు పటాన్ని పూరేగించారు. ముండ్లపాడు, కొమరాలు గ్రామాల్లో ప్రదర్శనలు జరిపారు. (క)

అత్తిలిలో

అత్తిలి, సెప్టెంబరు 20: ముఖ్యమంత్రిగా తిరిగి యన్.టి.రామారావునుఆహ్వానించవందుకు అత్తిలి నియోజక వర్గం అంతటా పండోత్సాహంతో అభిమానులు పెద్దఎత్తున పూరేగింపులు జరిపారు.

ఉపకిలి, పుంచిలి, కొమ్మర, మెయ్యేరు, విజయాభినందనలు తెలుపుతూ తమ నిరసనను తెలియజేశారు. (క)

తిరుమలలో హర్షం

తిరుమల, సెప్టెంబరు 20: శ్రీ ఎన్.టి. రామారావును మంత్రివర్గం ఏర్పాటుగా చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర గవర్నర్ శ్రీ శంకరదయాళ్ శర్మ ఆహ్వానించారన్న వార్త తెలిసిన వెంటనే తిరుమలలోని తెల్లుగు దేశం పార్టీ కార్యకర్తలు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఒంటినిండా రంగు కుంకుమలతో వీధులవెంట నృత్యాలు చేస్తూ తమ హర్షాన్ని ప్రకటించారు.

ఇదే సమయంలో కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు మధ్య స్వల్ప వాగ్వివాదాలు జరుగడంతో వెంటనే తిరుమల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పుల్లయ్య, వన్‌టవున్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గురుమూర్తి చర్యలను తీసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. (క)

చింతలపూడిలో హర్షం

చింతలపూడి, సెప్టెంబరు 2: శ్రీ ఎన్.టి. రామారావు తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్నారన్న వార్త అక్కడ తెలియగానే అన్ని వరాల ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు. అఖిలపక్ష కార్యాచరణ సమితి అధ్యక్షులు పెద్ద పూరేగింపు నిర్వహించబడి అనంతరం బహిరంగ సభ జరిగింది. ప్రజలకు మిటాయిలను వివిధ పార్టీలవారు అందచేశారు. (క)

ఒంగోలులో హర్షం

ఒంగోలు, సెప్టెంబరు 20: శ్రీ ఎన్.టి. రామారావును మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర గవర్నర్ శ్రీ శంకరదయాళ్ శర్మ ఆహ్వానించారన్న వార్త తెలిసిన వెంటనే ఒంగోలులో సర్వత్రా హర్షం వెల్లివిరిసింది. తెలుగుదేశం పార్టి కార్యకర్తలు వీధుల వెంట నృత్యాలుచేసారు. అరటి పండ్లను పంచారు. బాణాసంచాను పేల్చారు. ఒకరిపై ఒకరు రంగులనుచల్లుకున్నారు. (క)

'పోరాట పటిమతో పురోగమించాలి'

విజయవాడ, సెప్టెంబరు 20: ఎన్.టి.ఆర్. ప్రభుత్వ బర్తరఫ్ పాసిస్టు చర్యపై అఖిలపక్ష కార్యాచరణ కమిటీఇచ్చిన ఆరోపణా పిలుపులను అధిగమించి ముందుకు దూకిన ప్రజల నిరసనాగ్రహ జ్వాలల్లో నాదెండ్ల దిష్టిబొమ్మ ప్రభుత్వం మాడిపోయింది.

శ్రీమతి ఇందిరాగాంధి ఆమవరిస్తున్న ఫాసిస్ట్ విధానాలను తిప్పి కొట్టడానికిరాష్ట్రపుములో వచ్చిన విలువైన అనుభవాల వెలగులో సమైక్య సంఘటిత పోరాట పటిమతో పురోగమించటమే దేశ ప్రజల ముందున్న కర్తవ్యం అని భారత కమ్యూనిస్టు విప్లవ కారుల సమైక్యతా కేంద్రం రాష్ట్రకమిటీ తరపున శ్రీ మానం రామారావు ఒకప్రకటనలో వెల్లడించారు.

ఎన్. డి. పి. హరిజన విభాగం హర్షం

విజయవాడ, సెప్టెంబరు 20: నేషనల్ డెమొక్రాటిక్ పార్టీ పట్టణశాఖ హరిజన, గిరిజన విభాగం సమావేశమై శ్రీ ఎన్.టి. రామారావు తిరిగి ముఖ్యమంత్రి కావడం పట్ల హర్షం వెలిబుచ్చారు. సమావేశంలో శ్రీయుతులు ప్రత్తిపాటి తురక, బి. సిహెచ్. కేశవులు, రాంపిల్ల రాము, కూరపాటి అదిశేషు, పేర్నల గురువులు, గంటా వెంకటేశ్వర్లు, బత్తుల దుర్గారావు, నక్కా సూర్య నారాయణలు పాల్గొన్నారు.

—o—o—o—o—

సామర్లకోట: జనతాపార్టీ కేంద్ర నాయకత్వం ఇతర పార్టీలతో పొత్తుకోసం మంతనాలు సాగిస్తున్నందుకు, ఇతర కారణాల మూలంగా జనతాపార్టీ రాష్ట్ర కౌన్సిల్‌సభ్యుడుగా, పెద్దాపురం నియోజక వర్గ అధ్యక్షుడవటికి రాజీనామా చేస్తున్నట్లు శ్రీ వరప సూర్యనారాయణ తెలియజేశారు.

దినఫలం

21–9–1984 శుక్రవారం శకః సంః 1906 భాద్రపదం–30

* మేషం : ధనాదాయం గలదు. వ్యాపారమందు అనుకొన్న ప్రకారం కాకపోయినా, కొంతప్రగతి ఏర్పడుతుంది. రాజకీయంగా మీ ఎత్తులు పలపంతం కాగలవు.
* వృషభం : వాలుగువిధాల ప్రగతి కనిపిస్తుంది. వ్యవహారం మధ్యవర్తుల ద్వారా పరిష్కారం కానున్నది. గమనించి వ్యవహరించండి. ఉద్యోగమందుప్రగతి మాచింపగల దినం.
* మిధునం : ప్రచారంగంలో మీకు అనుకూలత ఏర్పడుతుంది. ఉద్యోగరీత్యా మీకు మేలు చేకూరగలదినం. మాతనాంశాలు గ్రహింపునకు రాగలవు.
* కర్కాటకం : అప్రయత్నంగా ధనలబ్ధి, అనాయాసంగా కార్యానుకూలత. ఉద్యోగరీత్యా పెంపు చేకూడుటకు ఆశేషణ లేనిదినం.
* సింహం : రాజకీయంగా అనుకూలం. కించిత్తు అదాయం నిర్విఘ్నంగా వసులుసాగటం, విరోధులు లొంగియుండటం, హాయి ఆనందం కనిపించటం గ్రహిస్తారు.
* కన్య : మాతనాంశాలు గ్రహిస్తారు. కానివారికో పేచీలు రాజటంతో మధ్యవర్తిత్వం కొరకు యత్నిస్తారు. సఫలీకృతులవుతారు.
* తుల : నమ్మినవారి వలన మోసం జరుగుతుంది. ఇంతవరకు చేతదక్కిన డబ్బు అరీదుటకు కొంతకాలంపట్టగలదని గ్రహిస్తారు. శ్రేయస్కరమైన దినంగాదు.
* వృశ్చికం : ప్రచారంగంలో మీకు ఏమాత్రం మేలు జరుగదు. యత్నకార్యంలో విలంబనం జరుగుతుంది. కుటుంబానందం కుంటుపడుతుంది. వ్యవహారరీత్యా మేలుగాదు.
* ధనుస్సు : శుభకార్యనిమిత్తం కొందరు అగత్యంగా ప్రయాణం చేయగలరు. అధికారరీత్యా కొందరకు ఉత్సాహం కనిపిస్తుంది. రాజకీయంగా మేలున్నది.
* మకరం : ప్రయత్న లోపం చేయకుంటే ధనలబ్ధికి, వృత్తియందు పెంపునకు ఉద్యోగరీత్యా మేలుసంభవం. మాతన వృత్తిగాని, వ్యాపారంగాని బాగా కొనసాగుతుంది.
* కుంభం : మీరు కళాకారులయితే దూరదర్శని, ఆకాశవాణి, నటనయందు, సదవకాశాలుంటాయి. రచనయందు మేలున్నది. గ్రహించి, గ్రమించండి.
* మీనం : రాజకీయంగా అనుకూలదినం, మీ తెలివితేటలు రాణించగలవు. ఉద్యోగంకొరకు చేసినయత్నాలు సత్ఫలదాయకాలే. ప్రచారంగంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

—విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి

ప.గో జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యవర్గ సమావేశం

భీమవరం, సెప్టెంబరు 20: పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (ఐ) కార్యవర్గ సమావేశం జిల్లా కన్వీనరు డా. వి. రామకృష్ణంరాజు అధ్యక్షతన జరిగినది.

జిల్లా కాంగ్రెసు (ఐ) జాయింటు కన్వీనరు శ్రీ పెమ్మరాజు జాన్‌బాబు స్వాగతం పలికారు.

డా. వి. రామకృష్ణంరాజు, శ్రీ మూలపాటి శ్రీహరిరావు, ఎటుగర్లగూడెం రామాహాన (జిల్లా జాయింటు కన్వీనరు) దారం బాబూరావు, బైరెడ్డి సూర్యనారాయణ, రామాయణపు వెంకటేశ్వరరావు, ఎం. ఎస్. మూర్తి, భూపతిరాజు రామకృష్ణంరాజు, మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ కనుమూరి బాపిరాజు, మాజీ శాసన సభ్యులు, శ్రీ జెక్కంశెట్టి వెంకటేశ్వరరావు మాజీ శాసనసభ్యులు, శ్రీ సూర్యప్రకాశరావు, మ



14 "అమ్మాయ్, ఈరోజు రామచంద్రుడి పుట్టినరోజే. బొబ్బట్లు చేస్తాను. వాడికిష్టం" అన్నది మువలమ్మగారు.

రామచంద్రం తలంటుకుని, కొత్తబట్టలు కట్టుకుని, అవిడకి నమస్కారం చేసి బొలమెక్కాడు.

తనను దగ్గరకు తీసుకుని .... కనీసం ఒక్క ముద్దయినా ఇవ్వలేదు! ఏం మనిషి!

పూర్ణం రుబ్బుతూ ఆలోచిస్తోంది విమీల.

ఈ మనిషిలో ఇంక మార్పులేదు. తనిలా మెకానికల్‌గా జీవించాల్సిందే. తన కోరికలు, ఆశలు అన్నీ సమాధి కావలసిందే.

పలిగిన పూర్ణం గిన్నెలోకి తీసుకుని చిన్న చిన్న ఉండలుగా చేసి వంటింట్లో పెట్టింది.

బొబ్బట్లు చెయ్యటం పూర్తయ్యాక "నాలుగు బొబ్బట్లు పట్టుకెళ్ళి మువనబు పెళ్ళానికిచ్చిరావే. దానికివంటే చచ్చేంత ఇష్టం. బామ్మగారూ మీరు చేసినట్లు నాకు రానే రావంటూ ఒకటే ఇదవుతుంది" అన్నది మువలావిడ.

అక్కడ రాజా ఉంటాడు!

గుండె ఒక్కసారి ఆగి, మళ్ళీ కొట్టుకుంటున్నట్లనిపించింది విమీలకు.

మువనబు ఇంటికెళ్ళిందామె. వసారాలో ఎవరూలేరు.

సావిత్రి కూడా ఎవరూ ఉన్నట్లులేరు.

మధ్య హాల్లోనే నిలబడిపోయింది ....

"అదేమిటమ్మా అలా నిలబడిపోయావ్! లోపలికిరా. ఏమిటవి? కూర్చోమ్మా" అన్నది మువనబు భార్య అభిమానంగా.

"బొబ్బట్లు. మీ కిష్టంటగా. బామ్మగారివ్వమన్నారు" అన్నది విమీల

"బామ్మగారికి చెపితే ఎంత అభిమానమో!" అంటూ ప్లేటు తీసుకుని "కూర్చోమ్మా" అన్నదావిడ.

కుర్చీలో కూర్చుని చుట్టూరా చూస్తోంది విమీల. రాజా లేడా? ఏ చిన్న శబ్దమైనా ఉలిక్కిపడి వద్దుకుంటోంది.

"కాఫీ తీస్తా ఉండమ్మా" అంటూ లేచిందావిడ.

"ఒద్దండి ఇప్పుడేం కాఫీ! నే వెడతున్నాను."

"ఫ్లాస్కులో ఉందమ్మా. రాజా అస్తమానం తాగుతుంటాడు. తెస్తా ఉండు"

ఓహో! అయితే .... అతను వెళ్ళిపోలేదన్నమాట. మరెక్కడికెళ్ళాడు? అలికిడి లేదే?

"హలో ...." సమీపంగా వినిపించిన స్వరంతో అదిరిపడిలేచింది విమీల

రాజా!

"కూర్చోండి, అదేమిటలా భయపడ్డారు?" నవ్వు దాచుకుంటూ అడిగాడతను. అతని కళ్ళామెను నఖశిఖపర్యంతం తినేసేలా చూస్తున్నాయి ....

అతని చేతిలో లెదర్ కేస్.

ఏమిటి? వెళ్ళిపోతున్నాడా? అప్పుడే!

కిర్రెత్తి ఆందోళనగా చూసింది.

"ఊరెడుతున్నాను" చిన్నగా అన్నాడు.

ఆమె కళ్ళలో .... దగరగా లాగిన కనుబొమ్మల్లో .... విడిపడిన పెదవులలో "అప్పుడేనా! మళ్ళీ ఎప్పుడొస్తారు?" అనే ప్రశ్న స్పష్టంగా కనిపించిందతనికి.

"మళ్ళీ .... వచ్చే నెలలో వస్తాను. యు నో? నేనెప్పుడూ ఇక్కడికింత ప్రీక్వెంట్‌గా రాను. ఈసారి నా మనసెందుకో నాకో రానని మొరాయిస్తోంది. మనసక్కడే ఉంచేసి, ఉట్టి శరీరంతో అక్కడెన్నాళ్ళో ఉండలేనుగదా! కాపీ .... నా మనసును స్వంతం చేసుకున్న నా దేవి చాలా కఠినాత్మురాలు. వలకరిస్తే వలకదు. అర్థించినా, ప్రార్థించినా .... కరుణించదు.

ఈసారి వచ్చినప్పుడు తప్పకు చేసైనా .... ఆ దేవిని ప్రసన్నం చేసుకుని మరీ వెడతాను ...." అతని స్వరం విలిపిగా .... విస్మారంగా .... లాలసగా వలుకుతోంది.

ఇంతలో మువనబు భార్య కాఫీతో వచ్చింది.

చటుక్కున మూడ్ మార్చుకుని "వెళ్ళొస్తా విమీ" అన్నాడు రాజా.

"మంచిది నాయనా. ఉత్తరం రాయి వెళ్ళగానే" అన్నదావిడ.

"వెళ్ళొస్తానన్నట్లు" కళ్ళతోనే చెప్పాడు విమీలకు.

అతనెళ్ళిపోయాక, అక్కడ ఒక్కక్షణం కూడా ఉండబుద్ధి కాలేదామెకు.

రెండు గుక్కలలో కాఫీ తాగేసి బయటపడింది.

"ఏమన్నదే మువనబు పెళ్ళాం?" అన్నది మువలావిడ.

"మిమ్మల్ని మెచ్చుకుంది. సంతోషపడింది" అన్నది విమీల.

ఆమెకు ఏకాంతంగా పడుకుని రాజా మాటలు పునశ్చరణ చేసుకోవాలని మువలమ్మగారు ముందు గదిలోనే అటకాయించింది.

"రామాయణంలో సుందరకాండ చదవ్వే అమ్మాయ్. ఈరోజు కామేశ్వరి రానంది" అవిడ మాటలతో గుండెలో రాయి పడింది విమీలకు.

ఇప్పుడు చదవాలనిలేదు. ఎవరితోనూ మాట్లాడాలనిలేదు. ఏకాంతం కావాలి రాజాతో ఊహాలలో పయనించాలి.

"తలనెప్పిగా ఉందండి. జ్వరంకూడా తగిలినట్లుంది. కాసేపు పడుకుని వచ్చి చదువుతాను" అంటూ ఎవరో తరుముకొస్తున్నంత వేగంగా గదిలో దూరింది విమీల.

దిండు గుండెలమీదికి లాక్కుని, కళ్ళు మూసుకుని పడుకుంది.

ఏమన్నాడు రాజా ....

తన మనసిక్కడే ఉందా! ఎవరికిచ్చాడు? ఎంత గంభీరంగా మాట్లాడుతున్నా .... ఎంత స్పష్టత!

"నా మనసు స్వంతం చేసుకున్న నా దేవి ....

ఎవరతని దేవి? తనేనా?

గుండె ఝల్లుమంది విమీలకు.

ఈసారి వచ్చినప్పుడు తప్పకు చేసైనా తనదేవిని ప్రసన్నం చేసుకుంటాట్ట!

ఆ తప్పకు ఎక్కడ .... ఎలా చేస్తాడో!

అతని మాటలలో మృదుత్వం, అల్లరి, కొంటెతనం గుర్తొచ్చి అమెకు చక్కిలిగింతలు పెడుతున్నట్లుగా ఉంది.

పెదవులు మందహాస రేఖల స్పర్శతో చిరుగా విచ్చుకుంటున్నాయి ....

ఒకరకమైన మత్తు ఆవరిస్తున్నట్లుగా ఉందామెకు. పులకలతో వణుకుతున్నాయామె మనశ్శరీరాలు ....

[ఇంకా వుంది]

కనీస సౌకర్యాలకి నోచుకోని కందుకూరు

కందుకూరు, సెప్టెంబరు 20: రాష్ట్రం అభివృద్ధి దశలో పయనిస్తున్నప్పటికీ కందుకూరు కనీస సౌకర్యాలకు నోచుకోకపోవటం శోచనీయమని తాలూకా ప్రజలు విరసవ్యక్తం చేస్తున్నారు. కందుకూరు తాలూకా ప్రారంభ దశలో ఏ విధంగా ఉన్నదో అదే స్థితిలో ఉండడం కంతవరకు ప్రభుత్వ దృష్టికి రాకపోవడంపై విచారం వ్యక్తంచేశారు. ఇది ఇలా ఉండగా నేడో రేపో కందుకూరు మునిసిపాలిటీ కాగోతున్నదని పదంతులు వస్తున్నాయి. నానాటికీ కందుకూరు జనాభాలోను, వ్యాపారంలోను, విద్యలోను జనసందోహంలో క్రిక్కిరిసి ఉండడం పరిపాటి.

బస్‌స్టాండ్ లేదు

డివిజన్ కేంద్రగ్రామమైన కందుకూరులో కనీసం బస్సులు నిలుచుటకు బస్టాండు లేకపోవడం విచారకరం. డివిజన్ కేంద్రం కావడం చేత ప్రభుత్వ కార్యాలయాలకు, కోర్టులకు, వ్యాపారసంస్థల కొరకు డివిజన్‌లోని గ్రామాల ప్రజలు కందుకూరు రాక తప్పనిసరి. అయితే అనేక గ్రామాలకు బస్సు సౌకర్యాలు లేక ఏదో బాధలు పడి కందుకూరు చేరుకున్నా తిరిగి పోయే వరకు యిబ్బందికరంగానే ఉంటుంది.

చిన్న చిన్న గ్రామాలలో బస్ షెల్టర్లు అన్నీ ఉన్నాయి. కానీ కందుకూరులో లేవు. కనీసం అన్ని బస్టాండులో సైతం షెల్టరులు లేని కారణంగా ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ ఉండడం తప్ప ఏమీ చేయలేరు.

ఇదిలా ఉండగా కందుకూరు వైపు నుండి కొంగరాయకొండ వైపుగాని, కనిగిరి వైపు గాని బస్సు నడుపాయం సరిగా లేక పోవడం విచారకరం.

స్పీడ్ బ్రేకర్లు లేవు

ఇక్కడి ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు కొంగరాయకొండ, కనిగిరి మెయిన్ రోడ్డు పైనే ఉన్నాయి. బ్యాంకు, పోలీసు కార్యాలయం సబ్ కలెక్టరు కార్యాలయం వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో కళాశాలలు ఉన్నాయి. ఈ రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లు లేని కారణం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ స్పీడ్ బ్రేకర్ల ఆవశ్యకత గురించి ప్రజలు ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రయోజనం లేక పోయిందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

పాఠశాల దుస్థితి

ఊళ్లలోని మారు మూల ప్రాంతాలలో కొలుపం పాఠశాలల ప్రారంభం అత్యంత గతిక భవన సముదాయం పూర్తి చేయుటకు నిధులు జరుగుతున్నాయి. కాని అనేక సంవత్సరాల క్రితం నిర్మించిన కందుకూరు హైస్కూలు మాత్రం ఎదుగూ బొదుగూ లేకుండా తండిలా నిలారకరం. హైస్కూలు ప్రారంభ దశలో ఉన్న ఫర్నీచర్, అధ్యాపక సిబ్బంది వసతులు తప్ప ఏలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. అయితే ఇటీవల భవనము దాయం కొంత పూర్తి చేశారు.

ఈ హైస్కూలు పరిధిలోనే ఒక పరాయం సందర్శించిన దాని అభివృద్ధి బాగా జేటుతెల్లవుతుంది. ప్రాథమిక పాఠశాలలో సమీప బాల్బాసుటకు బల్లలుంటాయేమో గాని ఈ హైస్కూలులో మాత్రం బెంచీలులేవు. పిల్లల సంగతి ఎట్లా ఉన్నా ఉపాధ్యాయ సిబ్బందికైనా ఉన్నారుగాంచే అదీ శూన్యం. ఈ స్కూలులో సమారు 1500 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేయుచున్నారు. విద్యార్థులకు ఈ స్కూలులో ముఖ్యంగా పల్లెల నుండి వచ్చు విద్యార్థులకు తెచ్చుకొన్న భోజనాలు చేయుటకు కనీసం నుంచి నీరు త్రాగుటకు ఏలాంటి వసతి లేక పిల్లలు రోడ్డు వెంబడి, పొలాట్ల వెంబడి తిరగాల్సిన పరిస్థితి నెలకొన్నది. విద్యార్థులు అనేక సంలుగా విరసవ తెలియజేస్తున్నా అధికారులు సౌకర్యాలను ఏర్పరచకుండా మాత్రం పెట్టడం జరుగుతోంది. పబ్లిక్ పరీక్షలు కూడా 3 గం. విద్యార్థులు వేంపై కూర్చోవి వ్రాయుటలె. అధ్యాపక సిబ్బందిని బదిలీలు చేసి పూర్తి చేయుడా తప్ప క్రొత్త సిబ్బందిని అవసరమయిన మేరకు నియమించక పోవడం విచారకరం ఆటస్థలం ప్రస్తుతం ప్రజలకు బహిరంగ పెరుగుదొడ్డిగా ఉపయోగపడుతోంది.

ప్రభాశాల స్థితి

సుమారు 17 సంవత్సరాల క్రితం తిక్కవరపు రామిరెడ్డి పేరు మీద ఆర్థిక సహాయంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్థాపించారు. రాష్ట్రంలో నుంచి పేరు సంపాదించుకొన్న కళాశాలలో కందుకూరు కళాశాల ఒకటి. అయితే ఈ కళాశాల ప్రారంభంలో ఏయే అరకాలలో అయితే మొదలు పెట్టారో అంతకు మించిలేంలో అభివృద్ధి దశలో ప్రవేశించక పోవడం విచారకరం. అయితే ఒక్క భవన సముదాయాన్ని నిర్మించుకోవడంలో మాత్రం ఎదురులేని విధంగా నిలిచింది.

ప్రాథమిక పాఠశాలలు

ప్రాథమిక పాఠశాలలందు స్థితి మరీ తీవ్రంగా ఉంది. స్థానిక అవసరాలను వారి పాలేంలో గల ప్రాథమిక పాఠశాలపై శ్రద్ధ లేక ఉత్త బోధనలు గుంజలు తప్ప గోడలు కూడా లేని స్థితిలో అలంకార ప్రాయంగా ఉన్నది. పక్కనే ఉన్న రేడియో రూం పంచలోనూ, చెట్టుక్రింద తరగతులు జరుగుతున్నాయి. పోస్టాఫీసు వద్ద గల అప్పర్ ప్రైమరీ పాఠశాల పంచల్లో, పడి పోయిన, పడిపోయే గదులలో నిర్వహిస్తున్నారు.

అగ్నిమాపక కేంద్రం

కందుకూరు డివిజన్ ముఖ్య కేంద్రం కావడంచేత ఇటీవలి కాలంలో అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కాని ఇంత కాలంబట్టి రేకుల షెడ్డు చుట్టూ తడికెలతో ఏర్పాటు చేసుకుని తాలూకా కార్యాలయంలో ఒకవైపు వుంటున్నారు.

నేటివరకు అగ్నిమాపక కేంద్రం కార్యాలయానికి వోచుకో లేదు. డివిజన్‌లో తెల్లా ఈ ఒక్క అగ్నిమాపక యంత్రం తప్ప ఏలాంటి అభివృద్ధి లేదు.

ఆస్పత్రి

తాలూకాలో పెద్ద ప్రభుత్వ ఆస్పత్రి కందుకూరు దే. ఈ ప్రాంతంలో బడుగువర్గ ప్రజలు ఎక్కువ కాని ఈ ఆస్పత్రి ప్రారంభంలో కంటే ఏలాంటి అభివృద్ధి చెందలేదు. మరీ ఘోరంగా అధ్వాన్నంగా ఉంది ప్రజలకు ఇబ్బందిగా ఉంది. సుమారు ఆరు మాసాలకు సైబడి లేడి డాక్టరుము బదిలీ చేసి నేటికీ ఏలాంటి చర్యలు తీసుకోవక పోవడం పై ప్రజలు తీవ్ర ఆగ్రహ వ్యక్తికి గురి అవుతున్నారు. ఇద్దరు డాక్టర్ల పని ఒక్క డాక్టరే చేయలేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అంతే కాకుండా ఆస్పత్రికి సరిపడు సిబ్బంది లేదు. ఇదిలా వుండగా 30 పడకల ఆస్పత్రి భవన సముదాయం అయితే పూర్తి కావస్తోంది. కాని సిబ్బందిని గురించి ఏ అధికారి పట్టించుకోకపోవడం వల్ల 30 పడకల ఆస్పత్రి సముదాయం పూర్తి అయిన తర్వాత కూడా ఇదే బాధ పడవలసి వస్తుందేమోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

రక్షిత మంచినీటి పథకం

కందుకూరుకు మంచినీటికి చాలా ఇబ్బందిగా వుండటం చేత ప్రభుత్వం రక్షిత మంచి నీటి పథకాన్ని మంజూరు చేసి పూర్తి చేశారు. ఈ పథకానికి అత్మకూరు వద్దకుండి మన్నేరు నీరు తీసుకురావలసి వుంది. కాని త్రవ్వకం జరిగింది. కాని పాలకు మని పూర్తి అయి నీరు వదలగా మేమ ప్లాస్టిక్ పైపు పగిలి పోయి రెండు కాల్వలు కావడం తప్ప మరేమీ జరగడం లేదు. పాలకులో వచ్చిన నీరు కారుతూ వృధా అవుతూంటుంది.

ఇదిలా వుండగా ఈ పథకం రద్దు చేసి మాచవరం వద్ద మన్నేరు నుండి నాపాడు, కొండముడుసుపాలెంలకు నీరు మళ్ళాయి చేస్తూ కందుకూరుకు నీరు తేవాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాని ఏది ఏమైనా ఇంకా కొన్ని సంవత్సరాలు కందుకూరుకు నుంచి నీరు వచ్చే పరిస్థితి చేరుకోలేదని పిస్తోంది.

రాంగ్ నంబర్ల బెడద

గ్రామంలో సుమారు 100 పైన కనెక్షనులు వున్నాయి. కాని నంబరింగ్ చేస్తే రాంగ్ నంబరు రావడం లేక మూగపోయి వుండడమో జరుగుతుంది. మద్యాహ్న ప్రాంతాలకు పరేషరి. ఒంగోలుకు పోను పెడితో గంటల తరబడి వుండవలసి వచ్చే.

ఒక వేళ దొరికితే రాంగ్‌నంబరు పలకడం లేక డయల్‌లోనే నివబడక పోవడమో జరుగుతుంది.

ఇంతే కాకుండా కందుకూరులో సైరన్, పెర్కు, డ్రంయినేజి, సినిమాహాళ్లల్లో పరైన వసతులు లాంటివి లేక పోవడం విచారకరం. కనుక ఈ కందుకూరు పట్టణ దుస్థితిని గమనించి వెంటనే తగు చర్యలు తీసుకుని అధికారులు నడుం బిగించాల్సిన అవసరం ఎంతైనా వున్నదని ప్రజలు కోరుతున్నారు. (క)



నిడుబ్రోలు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ శాస్త్రి

పొన్నూరు, సెప్టెంబరు 20: నిడుబ్రోలు శ్రీ పెనుమాటి బుచ్చివాయుడు కళాశాలలో ప్రిన్సిపాల్‌గా శ్రీ ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి నియమింపబడ్డారు.

సెప్టెంబరు 15వ ఆంధ్రాయూనివర్శిటీ అడ్మిషన్‌కమిటీ వారు కళాశాలలో సమావేశమై శ్రీ శాస్త్రిని ప్రిన్సిపాల్‌గా నియమించారు.

శ్రీ శాస్త్రి బి. ఎ. (ఆనర్స్) ఎం. ఎ. 1955లో లెక్చరర్‌గా కళాశాలలో ప్రవేశించి 1957లో సీనియర్ లెక్చరర్, 1962లో పరిత్ర శాఖాధ్యక్షులుగా, 1976సం.లో సైన్స్ ప్రిన్సిపాల్‌గా ఒక్కొక్కమెట్టు ఎదిగి నేడు కళాశాలకు ప్రిన్సిపాల్‌గా నియమింప బడ్డారు. (క)

ఖమ్మం జిల్లాకు మరో 8 స్టేట్ బాంక్ ఆఫ్ హైదరాబాద్ శాఖలు

ఖమ్మం, సెప్టెంబరు 20: స్టేట్‌బాంక్ ఆఫ్ హైదరాబాదువి ఖమ్మం జిల్లాలో బాంకులేని ప్రాంతాలలో విస్తరించ సంకల్పించాము. ఇప్పుడున్న 17 శాఖలను ఈ సంవత్సరంలో 25 శాఖలకు పెంచుతాము అని రీజియల్ మేనేజరు శ్రీ పి.వి. బాపిరాజు ఈనెల 11న రు. 4.60 లక్షల వ్యయంతో మంజూరైన4ట్రాక్టర్లను జిల్లాస్థాయి పెద్దలాలకుల ఆర్థిక సహాయ సంస్థకు అందచేయటానికి ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ అన్నారు.

జిల్లా షెడ్యూలు కుల, జాతుల కార్పొరేషను నిర్మించిన సేవా సముదాయ భవనంలోని దుకాణాలలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకొనేందుకుగాను బలహీన వర్గాల వారికి బాంక్ ఉదారంగా పెట్టుబడి మొత్తాన్ని ఇస్తుందని ఆయన అన్నారు.

ముఖ్యఅతిథిగా పాల్గొంటూ జిల్లా కలెక్టరు శ్రీ పి. కె. రస్తోగి ఆ ట్రాక్టర్లను తాలూకా కేంద్రాలనుండి గ్రామాల్లోని పౌకదుకాణాలకు, బియ్యం, విత్యావసర వస్తువులను తీసుకొని పోవటానికి వినియోగిస్తామని అన్నారు.

రుణాలు తీర్చుకలిగే విధంగా లాభసాటి ఉపాధులకు రుణాలిచ్చి, వినియోగ విధానాల్లో కూడా రుణాలు మంజూరుచేసేవన్నట్లుచొరవ తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.బాంక్ మేనేజరు శ్రీ కె. కామేశ్వరరావు ముందుగా స్వాగతం చెప్పారు. కౌంటింగ్ కలెక్టరు శ్రీ శ్రీనివాసరావు, వల్‌నెరబుల్ ప్రాజెక్ట్ డైరెక్టరు శ్రీ డి. ఆర్. గర్వాలుకూడా సమావేశానికి హాజరైనారు. శ్రీ పి. వి. బాపిరాజు 4 ట్రాక్టర్లు తాళంచెవులు జిల్లా కలెక్టరుకు స్వాధీన మొనర్చారు. (క)

'ఎన్టీఆర్ కొన్ని ఏళ్లు ప్రజాసేవ చేయాలి'

గుడివాడ, సెప్టెంబరు 20: ప్రజాస్వామ్య సంప్రదాయాల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రజలు జరిపిన ఆందోళన ఫలించింది. ప్రభుత్వ స్థానకు ఎన్. టి. ఆర్. మ గవర్నర్ అహ్వానించడం హర్షనీయం. శ్రీ రామారావు ఆరోగ్యం బ గుపడాలని, మరికొన్నిసంవత్సరాలు ఆయన రాష్ట్రప్రజకు సేవచేయగలరని ఆశిస్తూ, కొత్తమంత్రులకు, అఖిలాంధ్ర ప్రజానీకానికి అభినందనలు తెలుపు తున్నాను అని కృష్ణాజిల్లా లోక్‌దళ్‌పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ టి. దయానంద మహర్షి ప్రకటిస్తున్నారు.

రాష్ట్ర రిటైరుడు ఉపాధ్యాయ సభ

విజయవాడ, సెప్టెంబరు 20: ప్రభుత్వేతర రిటైరుడు ఉపాధ్యాయుల సంఘ సమావేశం సంఘాధ్యక్షులు శ్రీ పి. శ్రీరామమూర్తి అధ్యక్షతన స్థానిక వాణి నికేతన్‌లో జరిగింది.

సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ఎల్. బసవాచారి స్వాగతం చెప్పారు.

ఉపాధ్యాయ పింఛనుదారుల సమస్యలపైన, టీచర్స్ వెల్ఫేర్ పత్రిక ప్రచురణపైన, తదితరసమస్యలపైన చక్కటి ప్రసంగించారు.

తీర్మానాల ఆమోదం తదుపరి శ్రీ ఎల్. బసవాచారి వందన సమర్పణ చేశారు.

నిడదవోలు కళాశాల విద్యార్థి సంఘం

నిడదవోలు, సెప్టెంబరు 20: స్థానిక ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల విద్యార్థి యూనియన్ ప్రారంభోత్సవం ప్రిన్సిపాల్ శ్రీ కె. రామమోహనరావు అధ్యక్షతను జరిగింది. ముఖ్యఅతిథులుగా విద్యాభివృద్ధిసంఘం, అధ్యక్ష కార్యదర్శులు శ్రీ బూర్లపల్లి లక్ష్మీపతి, శ్రీ పి. కె. బి. దేవరి, చాగల్లు వి. వి. యస్. మగర్సు ప్లాంటు మేనేజరు శ్రీ పి. హెచ్. సుబ్బరావు పాల్గొన్నారు.

కార్యదర్శి శ్రీ వి. సత్యనారాయణ స్వాగతం పలికారు. అధ్యక్షులుగా శ్రీ పి. వి. యస్. రామలింగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీ యం. భాస్కరరావు ఎన్నికయ్యారు. శ్రీ పి. మువీర్ ఖాన్ కృతజ్ఞతలు తెలిపారు.

కాలేజీ అభివృద్ధికి ముఖ్య దాత శ్రీ సుబ్బారావును ఎన్నుంది, విద్యార్థుల తరపున శ్రీ రామమోహనరావు సన్మానించారు.

మహిళా ప్రతినిధి శ్రీ కుమారి యస్. శేషలక్ష్మి వందన సమర్పణ చేశారు. (క)

మహిళా కళాశాల విద్యార్థిని సంఘం

నిడదవోలు, సెప్టెంబరు 20: స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీకళాశాల విద్యార్థినుల సంఘ ప్రారంభోత్సవం ప్రిన్సిపాల్ శ్రీ యస్. వీరకంటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

చాగల్లు మగర్సు ప్లాంటు మేనేజరు శ్రీ పి. సుబ్బారావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. శెట్టరరు శ్రీ ఎం. కృష్ణారావు స్వాగత మివ్వగా కార్యదర్శి కుమారి గౌరీశ్వరి వందన సమర్పణ చేశారు. (క)

నేషనల్ డెమోక్రటిక్ పార్టీ సభ్యుని హర్షం

విజయవాడ, సెప్టెంబరు 20: మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ ఎన్. టి. రామారావును రాష్ట్ర గవర్నర్ శ్రీ శంకర్ దయాల్ శర్మ ఆహ్వానించడం హర్షించదగ్గ విషయమని, ఈ విషయంలో తమపార్టీ వాయకుడు శ్రీ మర్రి చెన్నారెడ్డి, రాష్ట్ర కమిటి తీసుకున్న నిర్ణయం సరియైనదిగా విరూపిత మైనదని నేషనల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కన్వీనర్ సభ్యుడు శ్రీ జి. సోమదాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అక్టోబరులో శ్రీకాకుళంలో నాటక, నాటిక పోటీలు

శ్రీకాకుళం, సెప్టెంబరు 20 : 1984 అక్టోబరు నెలలో ఆంధ్రప్రదేశ్ నాటకఅకాడమీ జిల్లా సాంస్కృతిక వ్యవహారాల మండలి సమిష్టి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి, నాటక, నాటిక పోటీలు నిర్వహించబడతాయని జిల్లా పౌర సంబంధాధికారి, సాంస్కృతిక మండలి కన్వీనరు శ్రీ ఎస్. ఎస్. రామారావు తెలిపారు.

అభిలాషకులు దరఖాస్తులను నియమ నిబంధనావలి కన్వీనరు మండి తెప్పించుకొని పూర్తి చేసి వారికి తిరిగి సెప్టెంబరు 30వ తేదీ లోపు చేర్చేట్లు పంపాలి. భోజన వసతి, పారితోషికాలు గలవు. దరఖాస్తులు వచ్చిన దరి ఎలా నగదు బహుమతి ప్రకటిస్తారు. పోటీల తేదీలు అభ్యర్థులకు పంపుతారు. (క)

చల్లపల్లి సంఘటన: డి. ఎస్. పి. వివరణ

బందరు, సెప్టెంబరు 20 : చల్లపల్లిలో ప్రేలుడు పదార్థాలు అన్న వార్తలోని వివరాల మీద డి.ఎస్.పి శ్రీ ఎం. వెంకటేశ్వరెడ్డి ఇలా వివరించారు.

అవి ఐ.టి.ఐ.కి చెందిన వారిలో తల ఎత్తిన విభేదాల వల్ల వచ్చి పుంటాయన్నది నిరి కాదని, ప్రస్తుతంలో జరిగిన ఉద్యమానికి కూడా చెందినది కాదని, నీటి పై దర్యాప్తు జరుగుతోందని వివరించారు. (ఎ)

గుడివాడలో 13వ తేదీన మధ్యాహ్నం కురిసిన అధికవర్షానికి గుడివాడ బంటుమిల్లిరోడ్డులో కిలాయంపడ్డ రోడ్డుపై నీరునిలిచినప్పటి దృశ్యం

మహానామ రహితం

పూర్వకాలంలో ఉత్తమ కళా సృష్టి చేసిన మహానుభావులు కొందరు తమ పేరు ప్రకటించుకునేవారుకాదు. చేసిన రచనకానీ, చెక్కిన శిల్పంగానీ గొప్ప ప్రేరణతో కూడుకుని వుండేది కాబట్టి, దానిని వెలువరించడంలోనే వేరొక అనిర్వచనీయ ఆనందాన్ని అనుభవించేవారు. ప్రేరణ తనసొంతం కాదు కాబట్టి, అది స్పష్టంగా ఏదో లోతులనుండి తన్నుకువస్తున్నట్లు తెలుస్తూ వుండేది కాబట్టి. ఆ కళా సృష్టికి తమపేరు తగిలించుకునేవారు కాదు.

కొంతకాలానికి గ్రంథకర్త పేరు ప్రకటించుకోడం అనవాయితీ అయింది కానీ ఆ కాలంలోకూడా రచయిత తాను నిమిత్తమాత్రుడనని, తనను కలలోనో మరేదో స్థితిలోనో భలాని దేవత కవి పింది తనని ఆ కళాసృష్టికి పురికొల్పిందని చెప్పి వ్రాసేవారు. మరి కొంత కాలానికి రచయితలు, కళా ప్రవర్తలు తమ పేరు ఊరు పుట్టిగా దాటుకునేమర్యాద పాటించడం మొదలెటారు. సర్వ హక్కులూ గ్రంథకర్తవని, కాపీరైటు హక్కులు ఉల్లంఘించినట్లయితే చర్య గైకొనబడుతుందనీ ప్రకటించే వారు బయలుదేరారు. ఇలాంటివారిలో ఎక్కువ మందికి పెద్దగా ప్రేరణలేదు సరిగదా ఉపజ్ఞకూడా లేదు. అహంభావం మాత్రం దండిగా వున్నది.

అజ్ఞాతమూర్తులు

తామా తనపేరు ప్రపంచంలో నాలుగు కాలాంపాటు (నాలుగు దశాబ్దాలైనా సరిపెట్టుకుంటారు. అత్యంతరం లేదు!) ఉండిపోవాలనే తాపత్రయంతో నేటికాలం వారు గ్రంథాలు రచించి సన్మానాలకై ఎదురు చూస్తుంటారు. జీవితంలో అనామకంగా ఉండిపోయి రచన చేయడంలోగానీ దానం చేయడంలో గానీ ఉన్న అసాధారణమైన ఆనందామృతాతి స్వానుభవంలో తెలియాలేగాని మరో విధంగా చెప్తే అర్థమయ్యేది కాదు. ఇటువంటి అజ్ఞాతమూర్తులు ఎక్కడో అరుదుగా కనిపిస్తారు, మిగతా వారు ఇలా అజ్ఞాతంగా వుండాలని ప్రయత్నించడం శుద్ధ దండుగ. తమకుండే సహజ అహంభావంతో బ్రతకడమే మేలు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లు ఈ సహజ అహంభావులు పేరు దాచుకుని ఏదైనా ఉత్తమకార్యం చేసినా, తత్సంబంధగా తమ పేరు ఎప్పుడు బయటికి వస్తుందా అని తహతహ లాడుతుంటారు. ఇంకా రాలేదేమని వారినీ వీరినీ గద్దిస్తున్నట్లు కనిపిస్తుంటుంది. ఇలాంటి పేరుదాచుకునే కావట్యంకన్నా పేరు నిరాఘాటంగా ప్రకటించుకోవడమే మేలు.

గుడ్ సమారిటన్

ఓబర్‌లిన్ అనే జర్మన్ ధర్మదాత ఒకమారు ఒక మంచుతుఫాన్‌లో చిక్కుకొని దారి తప్పిపోయాడు. విపరీతమైన ఆ మంచువర్షంలో మునిగిపోతున్న అతడికి తన మరణ మాసన్నమైనదనే అనుమానం వచ్చింది. అటువంటి విపత్కర సమయంలో. ఒక బండి తోలేవాడు అతణ్ణి ప్రాణాపాయం నుండి కాపాడాడు. ఓబర్‌లిన్ అతడికే బహుమతి ఇవ్వజూపినా, అతడు స్వీకరించలేదు.

"నీ పేరైనా చెప్పు. నా ప్రాణదాతగా గుర్తుంచుకుంటాను." అని బ్రతిమాలాడు ఓబర్‌లిన్.

"బైబిల్‌లోని యోగ్యుడైన సమరియుడి కథ చదివే వుంటాడు. అతడి పేరేమిటో చెప్పండి" అని అడిగాడు ఆ బండి తోలేవాడు.

"అతడి పేరు బైబిల్ గ్రంథంలో సమోదు చేయలేదే" అన్నాడు ఓబర్‌లిన్ ఆ కథని నెమరు వేసుకుంటూ.

"అలాగైతే నా పేరు కూడా చెప్పు చెప్పంటూ బలవంత పెట్టకుండా వదిలెయ్యండి" అన్నాడు ఆ బండితోలే వాడు విసయంగా.

— నీలప్రసాద్

భారతీయ ఖాద్య నిగమ FOOD CORPORATION OF INDIA

ఇంజినీరింగ్ డివిజన్ II
అరండల్‌పేట, మెయిన్‌రోడ్, గుంటూరు_522002.
Tender Engg.II/15/(7)/ANS/J MKT/83.84.
ఇంజనీరింగ్ కంట్రాక్టర్ల నియామకం

ఈదిగువ తెలియ పర్చిన పనులలో 1నుండి 4 బిటు పనులకు గాదిచిన ఐదు సంవత్సరములలోపూ ఒక్కొక్కటి రూ. 1 లక్ష విలువగల కనీసం పూర్తయినపనులను 5వ బిటు పనికి ఒక్కొక్కటి రు. 3 లక్షలు విలువగలిగిన మూడు పనులను సంతృప్తికరంగా నిర్వహించి ఉన్నట్ల సి.పి. డబ్ల్యు. డి, ఎం. ఇ. ఎస్, రైల్వేస్,సిఎండ్‌టి కేంద్ర ప్రభుత్వ పబ్లిక్ రంగ సంస్థలలో తగిన తరగతిలో గుర్తించ బడిన బిల్డింగ్ కాంట్రాక్టర్లుగా పనిచేసి యున్న కాంట్రాక్టర్లనుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఈదిగువ పనుల నిర్

20వ తేదీ గురువారంనాడు శాసన సభలో కాంగ్రెస్(ఐ) నాయకుడు శ్రీ ఎ. మదన్‌మోహన్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. భాస్కరరావు, మాజీ హోంమంత్రి శ్రీ సి. జగన్నాథరావు ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీకి చెందిన ఇతర శాసన సభ్యులు గవర్నరు డాక్టర్ ఎస్. డి. శర్మను కలుసుకున్న సందర్భంలో తీసిన ఫోటో.

విజయోత్సవ సభ విశేషాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 20:

నేడు లాల్‌బహదూర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన "ప్రజా విజయోత్సవసభ"కు లక్షిత సంఖ్యలో ప్రజలు హాజరయినారు. ఎక్కడి చూచినా జనసందోహమే.

"ఎన్. టి. ఆర్, జిందాబాద్". 'అటల్ బిహారీ జిందాబాద్' 'లాంగ్ లివ్ డెమొక్రసీ' లాంటి నినాదాలతో స్టేడియం ప్రతిధ్వనించింది. తొలుత జనం పలకగానే వున్నా రాసుగాను చీమకూడా చొర లేనంతగా సభాస్థలి నిండిపోయింది.

కొన్ని పండర్వాళ్లో అయితే జనంలో తొక్కిసలాట ఏర్పడటంవలన పోలీసులు కొద్దిసేపు స్వల్పంగా లాఠీ ఛార్జి చేశారు. లాఠీలనుపైతం లెక్కచేయక తమ అభిమాన నాయకుడిని చూడాలనే కోరికతో ప్రజలు స్టేడియం లోపలికి దూసుకు వచ్చారు. భారతీయ జనతాపార్టీ, తెలుగు దేశంపార్టీ, కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు పార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వక్తలకాలు వక్తలతో అంతటా రెపరెపలాడాయి.

రెండు వరా వేదికలు ప్రేక్షకులకు స్టేడియంలో కనపడేటట్లు అందంగా అలంకరించబడిన ప్రధాన వరా వేదిక ప్రక్కనే మరో వేదిక కూడా వుంది. "ప్రజా విజయోత్సవ సభ" "ఈ నాటి తెలుగువాతి ప్రతిభ నిలిపిన గౌరవ శాసన సభ్యులు" అని రాసివున్న బ్యానర్ ఆ వేదికపై వ్రేలాడుతోంది.

వనస్థలిపురం శాసన సభ్యురాలు కుమారి కాంతిరెడ్డి ప్రముఖ హుడావుడిగా తిరుగుతూ మహిళా కార్యకర్తలకు సభా కార్యక్రమాలు చెబుతూండటం కనిపించింది. మంత్రి శ్రీ చేగొండి హరిరామ జోగయ్య కొంతమంది శాసన సభ్యులతో కార్యకర్తలతో మాటా మంతీలో మునిగిపోయి వున్నారు. అంతలో మంత్రి శ్రీ ఆనంద గజపతిరాజు, తర్వాత శ్రీమతి ప్రతిభా భారతి, శ్రీజిషాకీర్ వొచ్చారు. శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ రావటంతోనే సభలో హర్షధ్వానాలు మిన్నంటాయి. ఆయన వేదికపైకి అడుగుపెట్టగానే సభ మొత్తం లేచి నిలబడి చప్పట్లతో స్వాగతం పలికారు. కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ జక్కివన్‌రాం, బి. జె. పి. అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయ్, శ్రీ హెచ్. ఎన్. బహుగుణ, శ్రీ ఎం. వెంకటస్వామి, శ్రీ శరద్‌యాదవ్, డా. ఫారూక్ అబ్దుల్లా, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు, కర్ణాటక విద్యాశాఖ మంత్రి శ్రీ రఘుపతి, బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి శ్రీమతి సవిత అంబేద్కర్, శ్రీ కుందూరి రాజేశ్వరరావు, శ్రీ ఎం. వెంకయ్య నాయుడు ప్రభృతులు ప్రధాన వేదికపై ఆసీనులయ్యారు.

శ్రీ ఎన్. టి. ఆర్‌కు మద్దతు నిచ్చిన 148 మంది శాసన సభ్యులతో పాటు 17 మంది ప్రతిపక్ష శాసన సభ్యులంతా మరో వేదికపై ఆసీనులయ్యారు.

ప్రజాస్వామ్య రక్షణకై జరిగిన పోరాటంలో తనకు సహకరించిన జాతీయ పార్టీ నాయకులను శ్రీరామారావు దుర్భాలు వలతో సత్కరించి, దార్జినార్ భవనాలు మెమెంటోలు బహూకరించారు. డి.ఎం.కే అధ్యక్షుడు శ్రీ కరుణానిధి తమ పార్టీ చిహ్నంగల మాలని శ్రీ ఎన్. టి. ఆర్, మెడలో వేసి, మెమెంటోని బహూకరించారు. తదుపరి శ్రీ ఎన్. టి. ఆర్ శాసన సభ్యులందర్నీ పుష్పమాలాలంకృతులను చేసి అభినందన పత్రాన్నిచ్చి సత్కరించారు.

శ్రీవసంత నాగేశ్వరరావుని వో ప్రతిభా విశేషాలు వలకరించారు. "ఏమిటి పూర్తిగా రూపం మారిపోయిందే" అని అయన్ని కుశలమడిగారు.

"నా ప్రతం ముగిసింది పరితం. అవిరిందింది, నాదెండ్ల దిగేదాకా గడ్డం తీయనని మనసులోనే ప్రతిజ్ఞ చేసికున్నాను. ఆమేరకే నాదెండ్లదిగిపోయారు. వాగ్దానమా పోయింది. అంతేః మళ్ళీ కలుస్తా డ్రదిరీ" అంటూ శ్రీ నాగేశ్వరరావు అదే హుడావుడితో వెళ్ళిపోయారు.

"సోదరులారా. ఆడపడుచులారా, అరవంలో మాట్లాడుతున్నాను. మన్నించండి" అంటూ డి. ఎం. కె. పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. కరుణానిధి తన ఉపన్యాసాన్ని తెలుగులో ప్రారంభించి. అటు తర్వాత తమిళంలో ప్రసంగించారు. విశేషమేమంటే, శ్రీ కరుణానిధి తమిళ ప్రసంగాన్ని కర్ణాటక విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. రఘుపతి తెలుగులోకి అనువదించారు.

"తెలుగుదేశం సోదరీ సోదరులారా ప్రజాస్వామ్యాన్ని రక్షించుకున్నందుకు మీకు నా అభినందనలు" అని భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పాయ్ తొలుత తెలుగులో మాట్లాడుతూ తన ప్రసంగాన్ని హిందీలో కొనసాగించారు.

పాతబస్తీలో కత్తిపోటు సంఘటన

హైదరాబాదు, సెప్టెంబరు 20:

కర్ఫ్యూ అమలులోవున్న పాతబస్తీలోని కామాటిపురా ప్రాంతంలో జరిగిన కత్తిపోటు సంఘటన మినహాయిస్తే పాతబస్తీ పరిస్థితి ప్రశాంతంగా వుందని పోలీసులు వెల్లడించారు. ఈనాటి ఘటనలో గాయపడిన 30 ఏళ్ళ యువకుడిని హాస్పిటల్‌లో చేర్చారు. అతను ప్రమాద స్థితినుండి బయటపడినట్లు తెలుస్తోంది. గురువారం రాత్రి పరిస్థితి సమీక్షించిన మీదట పాతబస్తీలోని 16 పోలీసు శాఖాంతర్గత గల ప్రాంతంలో కర్ఫ్యూని సడలించటం జరుగుతుందని నగర కమీషనర్ శ్రీ ప్రభాకర్‌రావు వెల్లడించారు.

విజయవాడ నుండి వస్తున్న ఒక మటార్ వాన్‌ని సోదాచేయగా 22 బోర్ రివాల్వర్ ఒకటి దొరికిందని. వంగవీటి మోహన్ రంగాతో సహా వాన్‌లోని 12 మందిని అరెస్టు చేయడం జరిగిందని పోలీసులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

కారుబాంబుప్రేలుడు

వీరూట్, సెప్టెంబరు 20:

తూర్పు వీరూట్ శివారులోని అమెరికన్ రాయబార కార్యాలయం వద్ద వంతెనపైన కారు బాంబు ప్రేలుడులో కనీసం 15 మంది మరణించారు. 18 మంది గాయపడ్డారు.

గాయపడినవారిలో అమెరికా రాయబారి శ్రీ రెజినాల్డ్ బార్టోలీ మ్యూ, బ్రిటిష్ రాయబారి శ్రీ డేవిడ్ మియర్స్ వున్నారు.

ప్రేలుడు సంభవించిన సమయంలో వారిద్దరు బస్సు అంతస్తులో వున్నారు. ప్రేలుడు కారణంగా భవనంలోని ఐదు అంతస్తుల ముందుభాగాలు పూర్తిగా ధ్వంసమయినాయి. అవరణంలోని 16 కారులు ముక్కలుచెక్కలైనాయి.

డిప్లమాటిక్ కాలనీ ప్రాంతం ఒక కారు అనేక కాంక్రీట్ గోడలను తప్పించుకొని రాయబార కార్యాలయానికి చేరుకుందని, ఆ వెంటనే ప్రేలుడు సంభవించిందని తెలుస్తోంది.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, సెప్టెంబరు 20:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈ విధంగా వున్నాయి:

నియ్యలు		
కుమారి పాతవి	రు.	260.00
హంప పాతవి	రు.	255.00
కొత్తవి	రు.	235.00
తొమ్మలు పెద్దవి	రు.	235.00
చక్కవి	రు.	165.00
మొక్కజొన్న లోకల్	రు.	145.00
రాగులు	రూ	140.00
పప్పులు	రు.	135.00
గోధుమ		
బన్సీ	రు.	330.00
కర్నూలు	రు.	235.00
అమృతసర్	రు.	530.00
నువ్వులు	రు.	725.00
మిర్చి మేనిరకం	రు.	1450.00
వనమకొమ్ములు పొట్టివి	రు.	1520.00
ఉల్లిపాయలు	రు.	78.00
దనియాలు	రు.	600.00
దింతకంతలు	రు.	1630.00
నిల్లం		
అనకాపల్లి రకం	రు.	430.00
విజయాలు రకం	రు.	310.00
కూరగాయలు 10 కేజీల ధర		
సొప్పాంగంతో		
బంగాళా దుంపలు	రు.	16.00
టమాటాలు	రు.	25.00
బెండకాయలు	రు.	32.00
వంకాయలు	రు.	20.00
వచ్చిమిర్చి	రు.	30.00
అరటిపళ్ళు గెల (పచ్చవి)		32.00
మోసంబి (100)	రు.	35.00
యాపిల్		
రాయల్ డెలిషియస్	రు.	230.00
బ్రాడిఆనాట్‌షాహి(కేజీ)	రు.	5.00

ప్రోటెం స్పీకర్ బర్తరఫ్ అన్యాయం

హైదరాబాదు, సెప్టెంబర్ 20:

ప్రోటెం స్పీకర్‌ను గవర్నర్ బర్తరఫ్ చేయడం అక్రమం, అన్యాయమేగాకుండా చెడ్డది కూడానని శాసనమండలిలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ కె. కేశవరావు ఒక ప్రకటనలో విమర్శించారు.

ప్రోటెం స్పీకరనే పదము రాజ్యాంగంలో లేదని, స్పీకరుపదవి ఖాళీ అయినప్పుడు సభావతిగా వ్యవహరించేందుకు శాసన సభ సభ్యుని నియమించే అధికారం గవర్నరుకు వుందని, అలా నియమితులైన వారికి సభావతికి వున్న పూర్తి హక్కులు, విశేషాధికారాలు వుంటాయని, కనుక ప్రోటెం స్పీకరును తొలగించాలంటే స్పీకరును తొలగించడానికి అనుసరించే పద్ధతులనే అనుసరించవలసి వుంటుందని, కనుక ప్రోటెం స్పీకరును బర్తరఫ్ చేయడం నీతిబాహ్యమేగాకుండా రాజ్యాంగాన్ని దగా చేయడం కూడనని శ్రీ కేశవరావు విమర్శించారు.

ప్రోటెం స్పీకరు పదవికి శాసన సభ్యులలో అందరికంటే సీనియర్ సభ్యునిపేరు సిఫార్సు చేయమని శ్రీ భాస్కరరావు ప్రభుత్వాన్ని కోరిన గవర్నరు ఇప్పుడు సీనియారిటీలో వాల్మవ వారైన వ్యక్తిని ప్రోటెం స్పీకరుగా నియమించడం వింతగా వుందని అయన అన్నారు.



లాల్‌బహదూర్ స్టేడియంలో ప్రతిపక్ష నాయకులు శ్రీయుతులు ఫరూక్ అబ్దుల్లా, జ్యోతిబసు, జగ్‌జీవన్‌రామ్, వాజ్‌పేయీలతో ముఖ్యమంత్రి శ్రీ రామారావు.

రాజకీయాల్లో నీతిచావలేదని నిరూపించారు

(1వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు పూర్తి విశ్వాసంగించిన పోరాటంలో చేయూత నిచ్చిన రాజకీయ నాయకులకు, పత్రికా విలేకరులకు, పత్రికా సంపాదకులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు అందజేశారు.

భారత రాజ్యాంగ విధానానికి విరుద్ధంగా వ్యవహరించిన నిరంకుశ పరిపాలనా పద్ధతికి వ్యతిరేకంగా జాతి వొక్కటై పాల్గొనిన మహాసంగ్రామమిది అని అయన అన్నారు.

శ్రీ రామారావు కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డెకు, తనకు మద్దతు నిచ్చిన శాసన సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ కొందరు దేవుడికి గోరంత పత్రి అన్నట్లు వారిని తనాడు గౌరవించడమంటే జాతి తనను తాను సన్మానించుకున్నట్లు అవుతుంది. అని చెప్పగానే "చేయి తిరిగిన జైలుగోడ గతమెంతో ఘనకీర్తి గలవోడా" అనేపాట వినిపించింది. అపాట పూర్తయ్యేలోగా శ్రీ రామారావు తనకు మద్దతు నిచ్చిన శాసన సభ్యులందరినీ పూలమాలలతో సత్కరించాడు.

పార్లమెంటు సభ్యుడు, కె. వి. పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఉపేంద్ర తొలుత స్వాగతం పలికాడు.

పైనాపిటీని మెజారిటీగా మార్చినందుకు ప్రజలకృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయోత్సవం ద్రోహులైనవారిని ఈ విజయోత్సవం ద్రోహులనేంతగా చేసిన వారికు కనువిప్పు కలిగిస్తుందని శ్రీ ఉపేంద్ర తన స్వాగతోపన్యాసంలో అన్నారు.

రాజ్‌భవన్ దగ్గిర ప్రజాస్వామ్యం అత్యంత హేయంగా హత్య చేయబడి సమాధి తిరిగి దాని పునరుద్ధరణకు కృషి చేసింది ప్రజలు పత్రికలు ప్రజా ప్రతినిధులేనని ఆయన అన్నారు.

వేదికపై జాతీయస్థాయి నాయకులు శ్రీ అటల్‌బిహారీవాజ్‌పాయ్, బాబూజగ్జీవన్‌రామ్, శ్రీ దండ్రి రాజేశ్వరరావు, డా. ఫారూక్ అబ్దుల్లా, శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ప్రభృతులు ఆసీనులై వున్నారు.

ఎన్టీఆర్ గెలవడం

(1వ పేజీ తరువాయి)

పాడు.

తీర్మానాన్ని చేపట్టడం, వరిశాలు కూడా ప్రకటించడం కూడా జరిగిపోయిందనీ మీరు కొంచెం ఆలస్యంగా వచ్చారని సభాపతి శ్రీ వెంకటరత్నం అంటూ తీర్మానానికి అనుకూలంగా 161 వోట్లు వచ్చాయనీ, ప్రతికూలంగా ఏమీ లేవని అన్నారు.

విశ్వాస తీర్మానంపై చర్చ జరగాలని శ్రీ భాస్కరరావు డిమాండ్ చేసారు. గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి. ఇటీవల మైసూర్‌లో జరిగిన సంఘటనలను ప్రస్తావించారు.

మీదు ఆలస్యంగా వచ్చారని సభాపతి శ్రీ భాస్కరరావు నుద్దేశించి అని, వోటింగ్ జరిగడం వరితం ప్రకటించడం గూడా జరిగిపోయిందనీ. తీర్మానానికి అనుకూలంగా 161 వోట్లు వచ్చాయనీ ప్రతికూలంగా ఏమీ లేవనీ, తీర్మానాన్ని సభ ఆమోదించిందని తెలిపి, సభను నిరవధికంగా వాయిదా వేశారు.

ఈ దశలో శ్రీ భాస్కరరావు వర్గం వాడు శ్రీ ఎన్. టి. ఆర్, వర్గం వాడు "సిగ్గు" "సిగ్గు" అంటూ ఒకరి నుద్దేశించి మరొకరు నినాదాలు చేశారు.

మొదట్లో విశ్వాస తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ రామారావు ప్రతిపాదించగానే మంత్రి శ్రీ త్రినాథరెడ్డి లేచి, ఈ తీర్మానంపై వోటింగ్‌ను సభ రికార్డు చేయాలనీ, కనుక దివిజన్ పెడితే బాగుంటుందని సభాపతి నుద్దేశించి అన్నారు.

దానితో తీర్మానానికి అనుకూలంగా ఉన్న వారు నిలబడవలసిందిగా సభాపతి కోరగా. శ్రీ భాస్కరరావు మంత్రి వర్గంలో సభ్యుడయిన శ్రీ ఎ. భీమ్‌రెడ్డితో సహా శ్రీ రామారావు వర్గానికి చెందిన తెలుగు దేశం, సి. పి. ఐ. ఉభయ కమ్యూనిస్టు పార్టీలు, సి. పి. ఎం; ఎన్. డి. పి. పార్టీల సభ్యులు నిలబడ్డారు.

అంతకుముందు సభాపతి ఎన్నిక రహస్యంగా జరగనందుకు నిరసనగా శ్రీ భాస్కరరావు వర్గం వాడు కాంగ్రెస్ (ఐ). ఎజ్లిస్ పార్టీల వాడు సభ నుండి వాకౌట్ చేయగా, శ్రీ భీమ్‌రెడ్డి ఒక్కడు సభలో కూర్చొంది పోయాడు.

మాజీ మంత్రులు శ్రీయుతులు మోదినేని కిషన్‌రావు, ఎన్. వి. బ్రహ్మారెడ్డి, పి. రామస్వామి, ప్రభృతులు కొంతసేపు శ్రీ భీమ్‌రెడ్డితో మాట్లాడి సభ నుండి వెళ్ళిపోయారు. వారు వెళ్ళిన కొంతసేపటికి శ్రీ భీమ్‌రెడ్డి సభ బయటకు వెళ్ళి తిరిగి సభాపతి ఎన్నిక వోట్లలెక్కింపుయుండవలలో కి ప్రవేశించాడు

శ్రీమతిగాంధీవల్ల ప్రజాస్వామ్యానికి ప్రమాదం: ప్రతిపక్షాల హెచ్చరిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 20:

శ్రీమతి ఇందిరాగాంధి నుండి దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడుతున్నదనీ, ప్రజలు అప్రమత్తంగా మెలిగి ఆ ముప్పును ప్రతిఘటించాలని జాతీయ ప్రతిపక్ష నాయకులు నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమాన్ని ఢిల్లీ వరకు విస్తరింపచేసి, ఎర్రకోటపైన గూడా ప్రజాస్వామ్య పతాకను ఎగుర వేయవలసిన అవసరముందని వారు చెప్పారు.

శ్రీ ఎన్. టి. ఆర్. ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని లాల్‌బహదూర్ స్టేడియంలో అభినందన కార్యాచరణ సమితి ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవ సభలో వక్తలుగా ప్రతిపక్షనాయకులు ప్రసంగిస్తూ, అందరూ ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ప్రజానీకం ఇచ్చిన చేయూతను చేసారు ప్రశంసించారు.

ఈ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు అధ్యక్షత వహించారు.

కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్ మొదట ప్రసంగిస్తూ, ఆంధ్రలో జమ్మూ-కాశ్మీర్‌లో శ్రీమతి గాంధీ ప్రజాస్వామ్యాన్ని హత్యచేస్తే ప్రతిఘటించడానికి జాతీయ ప్రతిపక్ష నాయకులతో పాటు దేశప్రజలు గూడా సిద్ధ కాగా, శ్రీ రామారావు అందుకు కేంద్ర బిందువై చరిత్రలో కొత్త అధ్యాయం సృష్టించారని అన్నారు.

ఇందిరా కాంగ్రెస్ పార్టీ కారణంగా దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ఏర్పడుతున్న ప్రమాదాన్ని నివారించడానికి ప్రజలు సిద్ధం కావాలని అయన కోరారు. అధ్యక్షపాలన ప్రవేశ పెట్టడాన్ని గురించి శ్రీమతి గాంధి చర్చిస్తున్నదనీ, దీనిని జాగ్రత్తగా గమనించాలని అయన ప్రజలను కోరారు.

ఎ. ఐ. సి. అధ్యక్షుడు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి మాట్లాడుతూ, పాండిచ్చేరి, సిక్కిం, జమ్మూ-కాశ్మీర్‌లలో వరుసగా ప్రజాస్వామ్యం హత్య కావింపబడిందనీ అయితే ఆంధ్రప్రదేశ్‌లో హత్యజరిగిన వెంటనే ప్రజలు హత్య చేసిన వారిని పట్టుకొన్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవహారం ఇంతటితో సమసిపోలేదని, శ్రీ రాజీవ్‌గాంధీ చేసిన ప్రకటనను అయన ప్రస్తావిస్తూ కనీసం రెండవసారి గూడా కాంగ్రెస్ (ఐ) తన కుతంత్రాలను కొనసాగించ వచ్చునని, అవిషయంలో అప్రమత్తంగా మెలగాలని అయన కోరారు.

ఆంధ్రలో ప్రజాసామ్యాన్ని పునరుద్ధరించి ప్రతిపక్షాలు మొదటి విజయం మాత్రమే సాధించాయనీ, ఇందిరాగాంధి పదవినుండి దిగేవరకు పోరాటం చేసి ఢిల్లీలో గూడా ప్రజాస్వామ్య వాతావరణం ఎగుర వేయవలసి ఉన్నదని అయన అన్నారు.

కాంగ్రెస్ (ఎస్) నాయకుడు శ్రీ కారద్ పవర్ ప్రసంగిస్తూ ప్రతిపక్షాలన్నీ ఒక్కటై తమ శక్తి ఏమిటో చూపించి అనైక్యత ఒక్కటేనని, అమెను, అమె దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడగలవని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభమైన ఉద్యమం ఇక్కడితో ఆగిపోదని అయన చెప్పారు.

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు మాట్లాడుతూ, పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్నందున దేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలన్నిటినీ పడగొట్టడానికి కాంగ్రెస్ (ఐ) ఎంతకం వేస్తున్నందున ప్రస్తుత ఉద్యమం ప్రతిపక్షాలకు ఎంతో ముఖ్యమైనదని అన్నారు.

జమ్మూ-కాశ్మీర్. ఆంధ్ర ప్రదేశ్‌లలో వరుసగా ప్రభుత్వాలను పడగొట్టడానికి శ్రీమతి గాంధి ప్రయత్నాలు చేసిందనీ, ప్రభుత్వాలను పడగొట్టడానికి ఏ సాకూ దొరక్కపోతే తనచేతిలో ఉన్న ఇంటెలిజెన్స్ బ్యూరోదేనా జమ్మూ-కాశ్మీర్‌లో ఆమె స్వయంగా శాంతి భద్రతల సమస్యను రెచ్చగొట్టిందని అయన ఆరోపించారు.

ప్రతిపక్షాలమధ్య విభేదాలు ఉన్నప్పటికీ దేశ ప్రజలకు, ప్రజాస్వామ్యానికి శ్రీమతి గాంధి పెద్ద శత్రువైనందువల్ల అన్నిపార్టీలు ఒక్కటై ప్రజాస్వామ్యం ఆత్మగౌరవం పరిరక్షణకు సమిష్టిగా పనిచేయాలని అయిన సూచించారు.

కాశ్మీరు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ ఫరూక్ అబ్దుల్లా ఎంతో ఉద్వేగంతో మాటాడుతూ కాశ్మీరులో గవర్నరు శ్రీ జగ్‌మోహన్‌ను తిరిగి పంపేవరకు. ముఖ్యమంత్రి శ్రీ గులాంషాను గద్దె దింపేవరకు శ్రీమతి గాంధిని, కాంగ్రెస్‌ను దేశం అంతటా అడిపేవరకు తాను విశ్రమించ బోదలేదని అన్నారు.

అయితే ఈ లక్ష్యసాధనకు హిందువులు, ముస్లిములు పరస్పరం సోదర భావంతో మెలగాలని తాను కోరుకుంటున్నానని అయన చెప్పారు.

కాశ్మీరులో తనను పాకిస్తానిగా, బిరిస్తానిగా చిత్రీకరించారనీ, హైదరాబాదు పార్టీలో మతకలహాలు లేకపోతే ఎన్. టి. ఆర్. ప్రభుత్వాన్ని గూడా ఏదో రకంగా అస్థిరపరిచే చేయటానికి ప్రయత్నిస్తారని అయన చెప్పారు.

కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే మాట్లాడుతూ, దేశాన్ని తన పార్టీ తప్ప మరే పార్టీవారూ పరిపాలించలేరని కాంగ్రెస్ (ఐ) వారికి ఒక దురభిప్రాయం వున్నదని, ప్రతిపక్ష నాయకుల్లో దేశాన్ని పరిపాలించగల శక్తి వివేకాలకు కొదువ ఏమీ లేదని చెప్పారు.

డెమొక్రాటిక్ సోషలిస్టుపార్టీనాయకుడు శ్రీ హెచ్. ఎన్. బహుగుణ ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్యాన్ని హత్యచేసిన ఢిల్లీ దర్బార్ ప్రజాశక్తిముందు తలవంచక తప్పలేదని అన్నారు.

శ్రీ రామారావు ప్రారంభించిన ఉద్యమము వల్ల దేశంలో ప్రజాచైతన్యం పెల్లుబికిందనీ. అయనపై మరింత బాధ్యత పడిందని అన్నారు. ప్రజాస్వామ్యం పతనం కావడాన్ని ప్రజలు హర్షించరని అయన చెప్పారు.

రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమతి శ్రీమతి సవిత అంబేద్కర్ మాట్లాడుతూ, శ్రీమతి ఇందిరా గాంధికి అయుధం ప్రతిపక్షాలకు జరిగిన పరాజయం ఒక్కటేనని, అమెను, అమె పార్టీని ఓడించడానికి ప్రతిపక్షాలన్నీకలిసి ఒకపార్టీగా రూపొందాలనీ, అందరికీ ఒకే నాయకుడు, ఒకే జెండా ఉండాలని అమె సూచించారు.

సి. పి. ఎం. నాయకుడు శ్రీ ఎం. బసవపున్నయ్య ప్రసంగిస్తూ శ్రీమతి గాంధి తీసుకొన్న చర్యవల్ల అయిదుగురు ఎత్తుకున్న శ్రీ ఎన్. టి. ఆర్. అరడుగుల ఎత్తు పెరిగారని. అయన ఇంతకు ముందు ఎమైనా తప్పులు చేసి వుండే వాటిని కప్పిపెట్టేట్లు చేసి ఆంధ్రప్రజలలో అయనకు ఆత్మగౌరవాన్ని కల్పించినందుకు శ్రీమతి గాంధికి అభినందనలు తెలపాలన్నారు.

సి. పి. ఐ. లెఫ్ట్‌ఫ్రంట్ పార్టీ నాయకుడు శ్రీ రిజబ్‌అలీ, సి.పి.ఎం. నాయకుడు శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, సి. పి. ఐ నాయకుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు, రిపబ్లికన్ పార్టీ నాయకులు శ్రీ మతి జె. ఈశ్వరీబాబు, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎం. బి. కారీ, జమ్మూ-కాశ్మీర్ శాసన సభ్యుడు శ్రీ భీమ్ సింగు గూడా సభలో ప్రసంగించారు.

కర్ఫ్యూ ఉన్న ప్రాంతాలలో కార్పొరేషన్ వైద్యసేవ

హైదరాబాదు, సెప్టెంబరు 20:

కర్ఫ్యూ విధించిన ప్రాంతాలలో వైద్య సదుపాయం కోసం ఎదురుచూసే ముట్టడివాడల వివరాలను సహాయార్థం హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వైద్య బృందాలను ఒక్కొక్క డాక్టరు అధ్వర్యంలో ఏర్పాటు చేసి పంపారు. తొలిపారీ చాంచల్‌గూడకు చెందిన రాజనరసింహా గారి కాలనీలో 80 మంది రోగులకు చిన్న చిన్న రోగాలను నయం చేయడం జరిగింది. ఈ బృందాలు ప్రతి రోజు ఉదయం నడిమంటి మధ్యాహ్నం 2-టోంట వరకు కర్ఫ్యూ ప్రాంతాలలో పర్యటిస్తున్నాయి.

సి. పి. ఐ. పిలుపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 20:

దేశంలో అధ్యక్షతరహా పాలన వేళలో ఏకరక్షాదివత్యం చేయాలనుకొని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ చేస్తున్న యత్నాన్ని ప్రజలంతా దిన్నం చేయవలసిందిగా కమ్యూనిస్ట్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కుందూరి రాజేశ్వరరావు పిలుపు ఇచ్చారు.

హైదరాబాదులోని లాల్ బహదూర్ స్టేడియంలో అవిలవక్ష కార్యాచరణ సమితి ఏర్పాటు చేసిన ప్రజా విజయోత్సవ సభలో శ్రీ రాజేశ్వరరావు ప్రసంగిస్తూ. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఇందిరా కాంగ్రెస్‌కు మెజారిటీరాదని అపార్టీ కి చెందిన నాయకులే అనుకొంటున్నారనీ, అందువల్ల దేశంలో అధ్యక్షతరహా పాలనకు శ్రీమతి గాంధి చేసే కుట్రలను భగ్నం చేయవలసిన అవసరత ఉన్నదని అన్నారు.

శ్రీమతి గాంధి అనేకరాష్ట్రాలలో ప్రజాస్వామ్యాన్ని బూడిదచేసి, అఖరికి ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టి ఉనికిలో దిగజారిపోయిందని అన్నారు. ఎన్ని అభిప్రాయ భేదాలున్నా వివిధ పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చి. ప్రజలను సమీకరించి శ్రీమతి గాంధిని ఓడించి. ప్రజాస్వామ్యాన్ని రక్షించిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కిందని అయన అన్నారు.

ఇంతటితో ఈ సమరం పూర్తికాలేదనీ, ఇంకా ముందుకు పోవలసి ఉన్నదని అయన అన్నారు.

దేశంలో నిరుద్యోగం, జాతీనత్వం, అకలి మంటలే గాక పేద ప్రజల సమస్యలు పరిష్కరించబడవలసి ఉన్నదని అయన అన్నారు. దేశ ఐక్యత రక్షణ విషయాలలో ప్రతిపక్షాలు ఏమాత్రం సహకరించ వేయవని అయన హెచ్చరించ లేదేన గాంధి భవన్‌లో జరుగుతుంది, మంత్రికి గుర్తు చేశారు.

డి. ఎం. కె పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎం. కరుణానిధి మాట్లాడుతూ, ఈ విజయం ప్రజాస్వామ్యానికి లభించినదే గాక, ఆత్మగౌరవానికి లభించిన విజయమన్నారు రాష్ట్రాలలో ప్రజా ప్రభుత్వాలను పడగొట్టే గజదొంగ పట్టుబడినట్లు తెలిపారు. ఈ విజయం ద్వారా శ్రీ ఎన్. టి. ఆర్. కు, అయనకు మద్దతు నిచ్చిన శాసన సభ్యులకేగాక, ఆంధ్ర ప్రజలకూ కీర్తి వచ్చిందన్నారు.

రాష్ట్రాలకు హెచ్చు అధికారాలు కావాలనే పోరాటం కొనసాగించాలనీ. గవర్నర్ పదవిని రద్దుచేయాలని శ్రీరరుణానిధి డిమాండ్ చేశారు.

రాష్ట్రపతి శాసన సభలో జనతా పార్టీ నాయకులు శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి ఈ విజయం ఏ ఒక్క వ్యక్తిదో, పార్టీదో కాదనీ. ప్రజలందరి విజయమనీ అన్నారు. ప్రస్తుత పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందన్నారు. ఈ విప్లవ విజయ వాతావరణాన్ని ఢిల్లీలోని ఎర్రకోటపై ఎగురవేసే దాకా పోరాటం అవసరమనీ, తమహక్కుల కృషిలో అంతా భాగస్వాములు కావాలని అయన విజ్ఞప్తి చేశారు.

29న ఇం. కాం. సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 20:

ర

ధర్మవరంలో మంచినీటి కొరత

ధర్మవరం, సెప్టెంబరు 20:
ధర్మవరంలో ఇటీవల మంచినీటి కొరత ఎర్పడింది. కొళాయిలలో సకాలంలో మంచినీరు రావడం లేదు. కొత్త పేట, శేషుబాబు గీతానగరు కోట, మొదలయిన ప్రాంతాలలో ఇదే పరిస్థితి ఏర్పడింది.

బోరింగులు అక్కడక్కడ ఉన్నాయి, కానీ ఇటీవల అవి కూడా కొన్ని పని చేయడం లేదని ప్రజలు అరోపిస్తున్నారు. తుక వేళ వర్షం వస్తే మాత్రం కొళాయిల్లో కొద్ది నీరు రాక తప్పదు. ఇది కూడా మిచారించాలని వారు కోరుతున్నారు.

జీవిత భీమా సమావేశం

ఇటీవల ఇక్కడ మంజా హోటల్ నందు లైఫ్ ఇన్సూరెన్స్ సమావేశం జరిగింది.

దీనికి కడప రీజనల్ మేనేజర్ శ్రీ కె. నాగేశ్వరరావు అధ్యక్షత వహించి తమ సంస్థ సుదీర్ఘమా కాని జీవిత భీమా విలువలు గురించి తెలియ జేశారు. స్థానిక బ్రాంచ్ మేనేజరు శ్రీ యు. వి. వెంకట్ "వేర్ల్డ్ డెవలప్ మెంట్ అవేనర్లు శ్రీ జి. విజయకుమార్, శ్రీ కె. రామచంద్ర రెడ్డి ఇరవై ఏజెంటు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భూమి పట్టాస్థలాలకు విజ్ఞప్తి

ఇక్కడ వున్న గ్రామంలో నొల్లపల్లిలో ప్రభుత్వం వారు ఇచ్చినవి అ పూరి గ్రామస్థులకు అక్కడే కొంత నివాస స్థలాన్ని ఇండ్లస్థలాలకై కేటాయించి ఎన్నుకుంటి ప్రభుత్వం వారని రద్దుచేసి దం వారికి బదులుగా ఇంకా కావున ఆ గ్రామప్రజలకు అ చుట్టుప్రక్కల లే స్థలాన్ని కేటాయించి ఇవ్వాలని అగ్రామ ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

బస్సు సర్వీసుకై విజ్ఞప్తి

ఇదివరలో ధర్మవరం నుంచి చిగిచెర్ల వయా అనంతపురానికి అర్జీసి బస్సు నడిపేవారు. కానీ ప్రస్తుతం అదిరద్దు చేయడంవలన ప్రజలకు చాలా ఇబ్బందిగా వుందని పల్లెవాసులు విన్నవించుకొంటున్నా అర్జీసీ అధికారులు గమనించడ లేదని పౌరులు తెలుపుతున్నారు. పల్లె పల్లెకు బస్సుసౌకర్యం ఏమైనట్లూ పైవర్గీసును తిరిగి ప్రారంభించాలని వారు కోరుతున్నారు.

కోవెలకుంట్ల కళాకారుముద్వతి

కోవెలకుంట్ల, సెప్టెంబరు 20:
కోవెలకుంట్ల ప్రముఖ్య జూనియర్ కళాశాల అవరణలో సహితీ సాంస్కృతిక సంస్థ "కళాకుముద్వతి" ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పాండురంగయ్య నేతృత్వంలో జరిగింది. అధ్యక్షత వహించారు. శ్రీ జి.వి. సుబ్బారెడ్డి ప్రారంభించారు. విద్వాన్ శ్రీ బత్తుల వెంకట సుబ్బయ్యని తెలుగు పండితుడు శ్రీ బి. శ్రీరాములు సభికులకు పరిచయం చేశారు.

సంస్థ అధ్యక్షులు డా॥ డి. నరసింహారెడ్డిగారు శ్రీ బత్తుల వెంకటసుబ్బయ్యని సన్మానించారు. ఉత్సవం కళాకుముద్వతి సభ్యులుగా ఉండి, జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను పొందిన స్థానిక ఎలిమెంటరీ పాఠశాల ఉపాధ్యాయిని శ్రీమతి ఎస్.వి.ఎ ఇందిరిని శ్రీమతి నాగలక్ష్మి, తెలుగు పండితుడు శ్రీ బి. రాములుని శ్రీ యం. పాండురంగయ్య సంస్థ తరపున పూలమాలలతో సత్కరించారు.

డా॥ రాజేంద్రప్రసాద్ శత జయంతి ఉత్సవాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:
భారత తొలి రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాద్ శతజయంతి ఉత్సవాలు డిసెంబరు 3న ఢిల్లీలో, పాట్నాలో కూడా జరుగుతాయి.

ప్రధాని శ్రీమతి గాంధి అధ్యక్షతన జరిగిన ఈ శతజయంతి ఉత్సవకమిటి సమావేశం ఈనిర్ణయం జరిపింది. కేంద్ర సమాచార, సాంస్కృతికశాఖ ఈ సందర్భాన ఒక ప్రత్యేక డాక్యుమెంటరీని తయారు చేస్తున్నది. కమ్యూనికేషన్లశాఖ ఒక ప్రత్యేక తపాలాస్టాంపు విడుదల చేస్తుంది.

సిఖ్ఖు అతివాదుల కార్యకలాపాలు: బ్రిటన్ హామీ

లండన్, సెప్టెంబరు 20:
తమ దేశంలో నివసిస్తున్న సిక్కు అతివాదులుగాని, మరెవరుగాని భారతదేశానికి వ్యతిరేకంగా చట్ట విరుద్ధమైన పనులకు పాల్పడడాన్ని సహించబోమని బ్రిటిష్ ప్రభుత్వం భారత ప్రభుత్వానికి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది.

భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎం. కె. రసగోత్ర, బ్రిటిష్ విదేశాంగశాఖకార్యదర్శి శ్రీ అంతోనీ అక్లాండ్‌తో మంగళవారంనాడు జరిపిన చర్చల్లో శ్రీ అంతోనీ ఈ హామీ యిచ్చారు.

కరీంనగర్ సారస్వత మిత్రమండలి

హన్మకొండ, సెప్టెంబరు 20
హన్మకొండ సాహిత్య సాంస్కృతిక సంస్థ మిత్రమండలి, వారు సాహితీబంధు శ్రీ దాసరి కృష్ణారెడ్డి అధ్యక్షతలో హన్మకొండ టి. టి. బలో ఎర్పాటు చేసిన సాహిత్య సమావేశంలో ప్రఖ్యాత ఉర్దూకవి శ్రీ కాళోజి రామేశ్వరావు ఉర్దూ వ్యంగ్య కవిత్వం గురించి ప్రసంగించారు. కవిత చదివి వినిపించారు. తమ స్వీయ ఉర్దూ వ్యంగ్య కవిత చదివి వినిపించారు.

ప్రముఖ న్యాయవాది శ్రీ జి. వీరంజీవరావు ప్రసంగించారు. శ్రీ కె. భద్రయ్య రిటైర్డు డి. ఇ. వోగాడు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

తర్వాత జరిగిన కవి సమ్మేళనంలో సర్వ శ్రీ అవాల దామోదర్ రెడ్డి, కీలం రాజేశం, పొట్లపల్లి శ్రీనివాసరావు, శివపురం శైలజ, మురళీకృష్ణ, పి. రాధాకిషన్, బి. చంద్రశేఖర్ రాజేంద్ర ప్రసాద్ ప్రభృతులు పాల్గొన్నారు.

సంస్థ కార్యదర్శి శ్రీ పొట్లపల్లి శ్రీనివాసరావు ఆహ్వానం పలుకగా శ్రీ శివపురం రాయ కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్. టి. ఆర్. అడుగు జాడల్లో అబ్దుల్లా

అహ్మదాబాదు, సెప్టెంబరు 20:
ఆంధ్రప్రదేశ్‌లో జరిగిందాన్ని అదర్శంగా తీసుకొని కాశ్మీరుకూడా షా ప్రభుత్వాన్ని పడగొడతానని గవర్నరు శ్రీ జగ్ మోహన్‌ను ఢిల్లీకి తిప్పి పంపుతామని జమ్మూ - కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి డా॥ ఫరూఖ్ అబ్దుల్లా అన్నారు.

ఇక్కడ ఒక సభలో మాట్లాడుతూ. ఇందిరా కాంగ్రెస్‌లో చేరుతు కలవనందుకే తన ప్రభుత్వాన్ని పడగొట్టారని. తనను తొలగించినప్పుడు ప్రజల మనసుల్లో కొన్ని సందేహాలు ఏర్పడినప్పటికీ ఇప్పుడు శ్రీ ఎన్.టి. రామారావు తొలగింపులో అవన్నీ పటా పంచలయినాయని అయన అన్నారు.

'అంక్టాడ్'పై అమెరికా విమర్శ

జనీవా, సెప్టెంబరు 20:
"అక్టాడ్" పని తీరును అమెరికా విమర్శించింది. 'అంక్టాడ్' పాలక వర్గం సమావేశంలో అమెరికా విదేశాంగ శాఖ ఉప సహాయమంత్రి శ్రీ రిచర్డ్ బుధవారం మాట్లాడుతూ, అక్టాడ్ మరింత సమర్థంగా, ప్రయోజనదాయకంగా పని చేయాలని సూచించారు.

చాలాసార్లు 'అంక్టాడ్' చేసే తీర్మానాలు రాజకీయ ఉద్దేశ్యంతో జరిగాయని, అవసరమైన నిష్కలమైన కార్యకలాపాలను సమయం వృధాచేశారని శ్రీ రిచర్డ్ అన్నారు.

ఈ వారం 'అంక్టాడ్' 20వ వార్షిక ఉత్సవాలు జరుగుతున్నాయి. 'అంక్టాడ్' పాశ్చాత్య వ్యతిరేక ధోరణి అనుసరిస్తున్నారని అమెరికా దాని మిత్రదేశాలు కొన్నాళ్ళుగా విమర్శిస్తున్నాయి. వర్ధమాన దేశాలు "అంక్టాడ్" ను గట్టిగా సమర్థిస్తున్నాయి.

'అంధాకానూన్' చిత్ర నిర్మాతపై దావా కొట్టివేత

అలహాబాదు, సెప్టెంబరు 20:
హిందీ చిత్రం "అంధాకానూన్" నిర్మాత, దర్శకుడు, ఎగ్జిబిటరు 22 మంది నటీనటులపై మగ్గురు న్యాయవాదులు వేసిన దావాను హైకోర్టు కొట్టివేసింది. సెన్సారు బోర్డు అనుమతించిన ఈ చిత్రం కోర్టు ధిక్కారం క్రిందకురాదని న్యాయమూర్తులు శ్రీ బి. ఎస్. కటూ, శ్రీ ఎస్. ముఖర్జీ తమ తీర్పులో పేర్కొన్నారు. తమ నటులలో అమితాబ్‌బచన్, హేమమాలిని, రేనారాయ్, ధర్మేంద్ర వున్నారు.



ఈ నెల 15న బెంగుళూరులో ప్రధాని శ్రీమతి గాంధి ఆర్మీ జవానుల నుద్దేశించి ప్రసంగించినప్పటి చిత్రం

పాక్ అణుకేంద్రాలపై దాడికి సలహా వార్తలు: రసగోత్ర ఖండన

వాషింగ్టన్, సెప్టెంబరు 20:
పాకిస్తాన్ అణుశక్తి కేంద్రాలపై ముందుగా దెబ్బతీయాలని కొందరు సలహాదారులు భారతప్రధానికి సూచించారనికొన్ని అమెరికా పత్రికలలో వచ్చిన వార్తలు నిజంకావని భారతవిదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ యం. కె. రసగోత్ర అమెరికా రాజకీయ వ్యవహారాల ఉపమంత్రి శ్రీ రిచర్డు ఆర్మిటాజ్‌కు చెప్పారని తెలుస్తున్నది.

సోమవారంనాడు జరిగిన ఈ చర్చలు సుహృద్భావన వాతావరణంలో జరిగాయని చెప్పారు. త్రైపాక్షిక, అంతర్జాతీయ అంశాలు, శ్రీలంక సమస్యకూడా ప్రస్తావనకు వచ్చాయి. అయితేఇవి అనధికార చర్చలు మాత్రమే.

బ్రెరరిస్టులకు పాకిస్తాన్‌లో శిక్షణ

ఇదిఇలావుండగా పంజాబ్‌లో సైనిక చర్య సమయంలో తీవ్రవాదులకు శిక్షణ ఇవ్వడానికి పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లో కాంపులు నెలకొల్పినట్టు పూంఛ్‌కు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

విమానం దారి మళ్ళింపు, పిరుపుదాడి జరపడం వంటి అంశాలపో నీరికి శిక్షణ ఇస్తున్నారట. ఇటీవల పంజాబులో సైన్యానికి పట్టుబడిన కొందరు ఉగ్రవాదులు ఈ విషయం వెల్లడించారని చెప్తున్నారు.

ఇ. తేగాక కాశ్మీర్, పంజాబ్‌రాష్ట్రాల్లో విద్రోహ చర్యలను అణచాలనీ చేసేందుకు పాకిస్తాన్ ఒక సంస్థను కూడా ఏర్పాటు చేసినట్టు సరిహద్దు అవల నుంచి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పాకిస్తాన్ తన గెరిల్లా సైన్యాన్ని మూడు దళాలుగా విభజించిందట. జిహాద్ ఖ, రజాకారులు, పారకమాండోలు. ఈ దళాలకు వేర్వేరు బాధ్యతలు అప్పగించారు.

★ డైరీపాలు 'వయా' హెూటల్

వరంగల్, సెప్టెంబరు 20:
వరంగల్ డైరీవారు సరఫరాచేసే పాలు సక్రమంగా వినియోగదారులకు అందటంలేదు. పాల అమ్మకందార్లు తమకు వచ్చిన పాలను శేషుకు 2 నుండి 4 రూపాయల ఎక్కువకు హోటల్‌వారికి విక్రయించిన తర్వాతే వినియోగదారులకు అమ్మకున్నారు.

ఇక పాల కాళ్లనువస్తే అమ్మకందార్లకు పండగే. వారు కొరిచే లీటరు పావు పోట్టపడి ఎక్కడో ఒకచోట దిన్న రంధ్రం ఉంటుంది. లీటరుపాలు కొంటే వచ్చేది ముప్పావు లీటరు పాలు మాత్రమే.

ఈ విషయంపై ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా కూడా అధికారులు పట్టించుకోవడం లేదు.

లాంప్‌రామ్ కార్మికుల దుస్థితి

మంచిర్యాల, సెప్టెంబరు 20
సింగరేణి గనుల్లో ఉత్పత్తికి ప్రధానంగా తోడ్పడే లాంప్‌రూమ్ కార్మికుల అభివృద్ధిని యాజమాన్యం వారు ఏ మాత్రం పట్టి చుకోక పోవడం శోచనీయమని, సంవత్సరాల తరబడి పని చేసిన వారికి ప్రమోషన్ పాలసీ అనేది గాని, ఇతర విభాగాలతో పాటు రేడర్ స్కీమ్ అనేదిగాని లేకపోవడం చాలా దారుణమని సింగరేణి బొగ్గు గనుల కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ చింతల సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలియ జేశారు.

కార్మికులు దుష్ట దాలాలనమ్మి మోసపోరాదని, అందరూ కలిసి కట్టుగా కార్యసాధనకు తోడ్పడాలని అయన కోరారు.

జూదంఆడుతున్న 21మంది అరెస్ట్

కంగనపల, సెప్టెంబరు 20:
ధర్మవరంలో ఒక ఇంటిపై పోలీసులు దాడిచేసి జూదం ఆడుతున్న 21 మందిని అరెస్ట్ చేశారు. వారినుండి 1,150 రూపాయల రొక్కం స్వాధీనపరచు కొన్నారు. వారిని రిమాండ్‌కుపంపి. ఒక్కొక్కరికి రు. 50 ల వంతున జరిమానా కోర్టు వారు విధించారని సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ రెడ్డన్న తెలిపారు.

జ్యోతిషశాస్త్రవేత్త సుబ్రమణ్యశాస్త్రులుమృతి

అనంతపురం, సెప్టెంబరు 20:
ప్రముఖ జ్యోతిష శాస్త్ర ప్రవీణులు, సంస్కృత విద్వాంసులు అయిన శ్రీ మేడవరం సుబ్రమణ్యశాస్త్రులు తమ 85వ ఏట 14వతేదీ తెల్లవారు జామున పరలోకం చెందారు. వీరికి కుమారులు అయన మరణ సమయంలో వేదపఠనం చేశారు. అనేక మంది పట్టణవాసులు శ్రీ శాస్త్రికి అంతిమ సారిగా వీడ్కోలు చెప్పి, ఆత్మశాంతికి ప్రార్థించారు. వీరికి ఇద్దరు కూతుళ్లు భార్య ఉన్నారు.

సన్మానం

అనంతపురం, సెప్టెంబర్ 20:
రామచంద్రనగరు యిందిరి రెసిన్యూ కాలనీలో శ్రీ రామాలయమందు రెసిన్యూ కాలనీ కమిటీవారు, పురపాలకసంఘపు వైస్ చైర్మన్ అప్పుడు చైర్మన్ ఇన్ బర్డిగా వున్న శ్రీయన్. రామారావును ఆలయ మర్యాదలతో యీనెల 12వతేదీన గొప్పగా సన్మానించారు. సభకు శ్రీ కాటంరెడ్డిగారు అధ్యక్షత వహించారు. దేవాలయ కమిటీయును కిరీటకరించి. ఈ దేవాలయ నిర్మాణములో శ్రీ యన్. రామారావుగారి సహాయ సేవలను శ్రీ రెడ్డి కొనియాడారు. తన్ను ఘనంగా సన్మానం చేసినందుకు రామారావు అందరికి అభినందనలు తెలిపారు. ఈ వార్డుకౌన్సిలరు మరియు దేవాలయ కమిటీ మెంబరు శ్రీ పుండరీకాక్షిరెడ్డి వందనసమర్పణ చేసారు.

పదవీ విరమణ వయస్సుహెచ్చింపు పట్లహర్షం

ఇక్కట్టం, సెప్టెంబరు 20
ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ 55 నుండి 58 సం॥ పెంచినందులకు అనంతపురం జిల్లా హయ్యర్ గ్రేడ్ ఉపాధ్యాయుల సంఘము తరపున ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సదీసాబ్ కృతజ్ఞతలను తెల్పారు.

అదేవిధంగా 15 సం॥ ల సర్వీసు గల ఉపాధ్యాయులు ప్రాయవలసియున్న ప్రమోషన్ పేస్టు అవసరము లేకుండ వారికి ప్రమోషన్ స్కేలు యిచ్చే ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని అర్థించారు.

నగరంలో కార్డియో వాస్క్యులర్ కేంద్రం ఏర్పాటుకు రాఫిల్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20
హైదరాబాదులో సి. డి. దేశముఖ్ కార్డియో వాస్క్యులర్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధనా కేంద్రం ఏర్పాటు నిధుల సేకరణ నిమిత్తం ఒకరాఫిల్ ప్రారంభించబడినది. శ్రీ సి. డి. దేశముఖ్, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ హైదరాబాదులో తమ నివాస భవనాన్ని ఆత్మార్పణిక హృద్రోగ చికిత్సా కేంద్రం ఏర్పాటుకు ఉచితంగా ఇచ్చారు. శ్రీ దేశముఖ్ కూడా గుండె వ్యాధితో బాధపడ్డారు.

రాఫిల్ కమిటిచైర్మన్ శ్రీ ఆనందం విలేకరులతో మాట్లాడుతూ భవననిర్మాణం ఇంకమీంచు పూర్తయిందని కాని ఖరీదయిన సాధన సామాగ్రిని దిగుమతి చేసుకోవలసి వుందని చెప్పారు.

ఈ కేంద్రం నిర్మాణం పూర్తవగానే ఓపెన్‌హార్ట్ బైపాస్ సర్జరికి సౌకర్యాలు అందుతాయి. ఈ రాఫిల్ టికెట్ కొనుగోలు చేసే ప్రతిఒక్కరికి ఏదోఒకబహుమతి లభిస్తుంది. ఒక్కో టికెట్ వెల రు. 600, మొత్తం లక్ష టికెట్లు జారీ చేయబడ్డాయి.

నిజామాబాదు జిల్లా సంపాదకుల సంఘం

నిజామాబాదు, సెప్టెంబర్ 20:
అధ్యక్షులు శ్రీ బి. రాందాస్(నేటి), ఉపాధ్యక్షులు శ్రీ అక్బర్ ఇంతాజ్ (హమారా హిందుస్తాన్) శ్రీ కె. వి. కృష్ణయ్య (తెలుగురైతు). కార్యదర్శి శ్రీ జమీల్ (గూండ్), సంయుక్త కార్యదర్శి శ్రీ కె. స్వామిప్రకాశ్ (అగ్నిపూలు); అర్థనైజింగ్ శ్రీ సూర్యప్రకాశ్ రెడ్డి (జన్మభూమి), కోశాధికారి శ్రీ యూసఫ్ అన్సారి (ప్రజ) మరో 9మంది సభ్యులు ఉన్నారు.

జంట నగరాలలో సినిమాలు

సుందరం:
ఎదురులేని మొనగాడు - సుదర్శన్ 70
ప్రకాశ్, ప్రభుత్వ రామ్, శ్రీమతి ఎల్. పి. విజేతలు
జస్టిస్ చక్రవర్తి - సుదర్శన్ 35
మీరా, శోభన, మంజు, కోణార్క్, శ్రీధర్, రాధిక, సత్యం
ఇంటిగుట్టు - సుభాష్, విజయశాంతి
మిరాడిల్స్, శ్రీరమణ, షా, శ్రీరామ
దుంతంలో కంటాబాబు - సంధ్య-70 రాజేశ్వర్,
అభిమన్యుడు - సంధ్య-35, అంజలి.
ఉద్దండుడు - రాజ్యలక్ష్మి
ఇల్లాలు ప్రియురాలు - వెంకటేశ్
ధాదేంత్ - దేవి
సర్దార్ - దీపక్
బలరాముడు - సుదర్శన్-70,
మంగమ్మగారిమనవడు - కాకామనోహర్,
పగబట్టినసింహం - సంగం
ఆనందభైరవి - రామ్
రామాయణంలో భాగవతం - శాంతి మంజు, శోభన మీరా.
రాజు - బాలాజి
నవమోహిని - సత్య
మెరుపుదాడి - శివమహర్.

హిందీ:
వర్జ్ అవుర్ ఖానూన్ - దిలీప్‌షాద్
అర్థసత్య - సదరాజ్
తేరేమేరే బీచ్‌మే - వెంకటరమణ
హైసియత్ - విక్రాంతి
కాంయాబ్ - రామకృష్ణ-70. లండా. ప్రభాత్-35
గంగా కి సౌగంధ్ - విమల్
గీతా మేరా నామ్ - ప్లాజా
ధరం అవుర్ ఖానూన్ - పరమేశ్వరి
బాజీ - గోకుల్
పక్ - రాయల్
అజ్ఞాత్ అవాజ్ - రామకృష్ణ-35, రాధా మిలన్, అజంతా
హీరో - సప్న
షోలే - రామచంద్రా
ఇంతేహా - అమ్మద్
మాలి - మహేశ్వరి
కుర్బానీ - ప్రభాత్
బదేకి ఆగ్ - అమరావతి
టిర్‌ఏక్ మందిర్ - రాయల్
కానూన్‌కాత్యారేగా - సంతోష్
నవరంగ్. ప్రభాత్ 35 నటరాజ్70
దీవార్ - దిల్షాద్
ఏజెంట్ వినోద్ - నవరంగ్
మేరీ ఆదాలత్ - జత
లోవర్ - కరుర్
అందర్.బాహర్ - సూర్య.రాజా. అమరావతి, లండా.
కిమల్, మిలన్, సూరజ్
విధాత - దీపక్

ఇంగ్లీషు:
ఎంపైర్ స్ట్రైక్స్‌బాక్ - అనంద్
అఫ్ కౌన్ - పద్మావతి
ఏ కాన్‌ఫిడేట్ వర్ ఎ కిల్లర్ - కిరోర్
గోయింగ్ స్టడీ - స్టెర్లింగ్
కోమా - అనంద్ (6.30; 9.30)
పూలింగ్ ఎ రౌండ్ - శ్రీనివాస
పాకిస్థాన్ బాదికాక్ - లిబర్టీ
మాడ్ మాక్స్ 2 - టివోలి
కమ్ టు అఫ్ సెవన్ స్టెప్స్ - క్యామ్
బోర్‌డర్‌నేస్ - ప్రభాత్ 70
బర్ అవ్‌బీటర్స్ - శ్రీనివాస

డక్‌మూసకర్ - ప్రభాత్ 70
స్నేక్ ఇన్ ది మంక్‌స్‌పాట్ - స్టెర్లింగు

అయోధ్య:
హాస్పిటిహైంద్ ది వాల్ - లిండాలాండ్

ఉదయం సినిమాలు

తెలుగు:
మిస్టర్ విజయ్ - దేవి
ఉద్దండుడు - వెంకటరమణ
ఇల్లాలు ప్రియురాలు - అంజలి
మంగమ్మగారి మనవడు - సుభాష్, పవరింగ్
ఆనందభైరవి - శతావతి
రాజా - ప్రకాశ్
బొబ్బిలి బ్రహ్మన్న - సంధ్య 70
నవమోహిని - విక్రాజి, శ్రీనివాస
రాజాసింగు - దీపక్, మంజు
యుగళ - సుదర్శన్ 70
కొత్త అల్లుడు - గోకుల్
పేట్ భారతం - వెంకటేశ్
విశ్వరూపం - మీరా
అడవిదాసి పవాలి - సంధ్య 25. సంగీత్
సంతోషిమాత ప్రతమహాత్మ్యం - సంగం. రాజేశ్వర్(11వం)
ఎదురులేనిమొనగాడు - సుదర్శన్ 70 ప్రభాత్. శ్రీరమణ, రామ్, శివమహల్, గీత, షా, లత.
కోడలమ్మ మొగుడు - అమరావతి (11-16)
బిలోముడు - అజంతా 70, విక్రాంతి

హిందీ:
అర్థసత్య - స్వప్న
ఉత్కర్ష - కిషోర్
ఎక్‌దిన్‌కా బాహుకా - దిలీప్‌షాద్,
హుదూగా సంపాత్ - కోభన,
కేర్ కేర్‌మే - లండా.
ఎక్‌ఆన్ హైహమ్ - ప్రభాత్-70
బేతాబ్ - మహేశ్వరి,
డిస్కో డ్యాన్సర్ - పరమేశ్వరి,
సనంతేరకసం - అనంద్,
మోహన్‌తోపి హాజరీ హై - సంతోష్ సంగీత్.
పుర్‌ఏక్ మందిర్ - రామకృష్ణ-35
ఎక్‌దూజేకేలియే - ప్రభాత్-35
అన్వారీ బహు - జమ్‌రూడ్
జన్ - లిబర్టీ
సనమ్ తేరేకసమ్ - అనంద్
దిక్ మాస్కర్ - అనంద్

ఇంగ్లీషు:
ది గార్డ్స్ మస్టీ క్రేజా - సంగీత్.

పంజాబు సమస్య: సిక్కుల సహకారం అవసరం: నందా

జయపూర్, సెప్టెంబర్ 20:
సిక్కుల సహకారం లేకుండా పంజాబు సమస్యకు పరిష్కారాన్ని కనుగొనలేమని గాంధేయవాది, మాజీ కేంద్ర మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అభిప్రాయపడుతున్నారు.



జమాయత్ - ఇ - ఇస్లామి, తమర్ - ఇ - మల్లత్, అమారత్ - ఇ - మల్లత్, ముస్లింలీగ నాయకులు ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును కలుసుకున్నప్పటి చిత్రం. ఇందులో ఎం. ఎల్. సి. శ్రీ ఎం. బేగ్, శ్రీ సయ్యద్ వికారుద్దీన్‌లు కూడా వున్నారు.

20 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. భాస్కరరావు శాసన సభలో ప్రవేశించే ముందు భద్రతాసిబ్బంది వారిని పరీక్షిస్తున్నదృశ్యం,

కంబాలపాడులో అక్షరాస్యత దినోత్సవం

బనగానపల్లి సెప్టెంబరు 20:
బనగానపల్లి వయోజన విద్యాప్రాజెక్టు వారు 8 వ తేదీ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం డోన్, పాలూరు కంభాలపాడు గ్రామంలో జరిపారు. సభకు అధ్యక్షులుగా శ్రీ కె. ఇ. లక్ష్మన్న ముఖ్య అతిథిగా శ్రీ టి. నాగభూషణం చెన్నై వయోజన విద్యా ఉపసంచాలకులు (కడప) వారు పాల్గొన్నారు. గ్రామసర్పంచ్ శ్రీ కె. ఇ. శేషాద్రి పాల్గొన్నారు.

రైలుప్రయాణీకులకు గిరాయిలు పంపిణీ

విశాఖపట్నం, సెప్టెంబరు 20:
శ్రీ ఎన్. టి. రామారావు తిరిగి ముఖ్యమంత్రి అయిన సందర్భంగా, ఇక్కడి నుండి బెంగుళూరు వెళ్లే కర్ణాటక ఎక్స్‌ప్రెస్‌ను ఆపి ఘనంగా తెలుగు యువతీయువకులు 10 కిరణ్ బిరాయి రైలు ప్రయాణీకులకు పంపిణీ చేశారు. పట్టణ ప్రజలు ఉత్సాహంగా జరిపారు. శ్రీ పి. పోచిరెడ్డి శ్రీ కృష్ణ ఉత్సాహంగా సభకు నాయకత్వం వహించారు.

వెండి, బంగారు ధరలు

బొంబాయి, సెప్టెంబరు 20:

వెండి అరకిలోధర	రు.	3575.00
ముగింపు ధర	రు.	3570.00
స్టాండర్డు బంగారం	రు.	1985.00
ముగింపు ధర	రు.	1990.00
22 కారట్ల బంగారం	రు.	1820.00
ముగింపు ధర	రు.	1824.00

మార్షల్స్ కొట్టడంవల్ల స్పృహతప్పి పడిపోయిన శ్రీ బగ్గిడి గోపాలన్‌ను శాసన సభ నుండి బైటికి తీసుకుని వస్తున్న శాసన సభ్యులు శ్రీయుతులు రామమునిరెడ్డి, టి. జీవన్‌రెడ్డి, పి. రామస్వామి, డా. శంకరరావు తదితరులు.

సగంలో ఆగిపోయిన శింగనమల తా॥ కార్యాలయ భవనం

శింగనమల, సెప్టెంబరు 20

2.75 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన శింగనమల తాలూకా కార్యాలయ భవన నిర్మాణం కిటికీలవరకు వచ్చి ఆగిపోయిందని, కంట్రాక్టరు మధ్యలో పని విరమించు కొనడంవల్లనే భవనం యింతవరకూ పూర్తికాలేదని, తక్షణమే ప్రభుత్వం యిందుకు తగిన చర్యలు తీసుకోవాలని శింగనమల గ్రామవాసులు కోరారు.

స్థానికులు శ్రీ దాట్ల సత్యనారాయణ ఒకటిన్నర ఎకరం భూమిని శ్రీ బండి వెంకటనారాయణ అర ఎకరం భూమిని ఈ భవన నిర్మాణం కోసం 1981 సంవత్సరంలో ఉచితంగా యిచ్చారు.

శింగనమలకు తారు రోడ్డు

గత 35 సంవత్సరాలుగా ఎలాంటి మరమ్మత్తులకు నోచుకోని శింగనమల బస్టాండు రోడ్డు రూ 1.20 లక్షల వ్యయంతో కాస్త రోడ్డుగా మార్చడానికి నిర్ణయించినట్లు సమితి అధ్యక్షుడు శ్రీ అలం వెంకటనాయుడు యిక్కడ తెలియజేశారు.

ఈ మొత్తాన్ని 40 వైసల గ్రాంటు క్రింద ఖర్చు పెట్టవలసి యిందుకై ఎస్టిమేట్లు సూర్తయ్యాయని పెండ్లి నిలిపిన వెంటనే పని ప్రారంభించ బడుతుందని ఆయన చెప్పారు.

ఉపాధి హామీ పథకం

ఉపాధి హామీ పథకం క్రింద భూవసతిలేని వారికి అదనపు పొలాలు గిడుగు విగ్రహం కోసం కి 8.40 లక్షల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు తల్లా ఎరివలో వారి ఆమోదం కోసం పంపటం జరిగిందని సమితి అధ్యక్షులు శ్రీ అలం వెంకటనాయుడు తెలిపారు.

శింగనమల సమితి పరిధిలోని పెరవలి గూగూరు, వెంకటాంపల్లె, దుగుమర్రి, నార్పల, నేలకం చెరువు, రేగడికొత్తూరు, గార్లదిన్నె, అనంతపల్లె, కల్లుమాడి, సన్నూరు, రొట్టిపురం, నడిమిదొడ్డి, కె. కె. అగ్రహారం, కలూరు, ఆర్. ఎస్. కోటపల్లె, ఇండ్లిపల్లె, ఇలూరు, కల్లూరు గ్రామాలకు యీ సౌకర్యం లభిస్తుందని ఆయన అన్నారు (కం)

జనగామలో ఉచిత ఆరోగ్యపరీక్ష

జనగామ, సెప్టెంబరు 20:

వరంగల్లు కాకతీయ మెడికల్ కాలేజి కళ్ అధ్యక్షులు శ్రీ కె. ఆనందయ్య ప్రకాశం వైద్యశిబిరం సహాయంతో హైదరాబాదు లయన్స్ క్లబ్ తాలూకాలోని ఇండిగంపల్ గ్రామంలో ఈనెల 14న ఉచిత ఆరోగ్యపరీక్ష కేంద్రాన్ని నిర్వహించారు. 458 మంది స్త్రీలు, 169 మంది పిల్లలను పరీక్షించి రూ. 6 వేల విలువయిన మందులను పంచిపెట్టారు. డా. సి. ఎస్. మూర్తి అధ్యక్షతలో ఈ శిబిరం నడిపింది.

కరీంనగర్ జిల్లా తెలంగాణా 4వ తరగతి ఉద్యోగుల కార్యవర్గం

కరీంనగర్, సెప్టెంబరు 20:

కరీంనగర్ పట్టణములో పనిచేసే యావన్మంది నాలుగవతరగతి ఉద్యోగోద్యోగులు కాత్కాలిక కార్యవర్గం:

శ్రీ డి. వెంకటయ్య - చైర్మన్ (యస్. ఇ. ఆర్. అండ్. బి. వర్కిల్), శ్రీ బి. మల్లేశం- వైస్ చైర్మన్, (లేబర్ ఆఫీస్) శ్రీ యం. డి. హసన్- కోశాధికారి. (పటౌరి ఆఫీస్). శ్రీ గుండా అర్జున్- మెంబర్, (ఐ. బి. డివిజన్) శ్రీ యమ్. తుకారాం- మెంబర్ (పేవన్ కోర్టు). పైవారు నిటి సంఘ ఎన్నికలు జరిగేవరకు కార్యవర్గాలను నిర్వహిస్తారని తామందరికి తెలియచేయుచున్నాము.

అమడగూరులో దొంగ తనాలు

అమడగూరు, సెప్టెంబర్ 20:

అమడగూరులో ఈ మధ్య దొంగతనాలు జరుగుచున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

అమడగూరులోని టీచర్ శ్రీ కె. రామచంద్రారెడ్డి యింటిలో దొంగలు కొరబడి దాదాపు రు. 25 వేల విలువైన నగలను, పట్టుచీరలను, యితర వస్తువులను దోచుకొని వెళ్ళారు.

వండగ శలవుల కారణంగా టీచర్ శ్రీ రెడ్డి అమడగూరులోని యింటికి తాళంవేసి తమస్వగ్రామానికి వండుగ కొరకుగాను వెళ్ళిన సందర్భంగా గతనెల 29వ తేదీ రాత్రిదొంగలు తాళంతీసివేసి యింట్లో ప్రవేశించి బంగారు గొలుసు, ఉంగరం, మెడగజ్జెలు, పట్టుచీర గెజ్జెలు, టార్చిలైటుతోబాటు ఇతర వస్తువులు దొంగిలించుకొని వెళ్ళారు.

ఓ. డి. సి. పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేయగా సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వాగన్న ఆధ్వర్యంలో పోలీసులు కేసుదర్యాప్తు చేస్తున్నారు.

బెంగుళూరు సమీపంలోని ఎలహంకలో రైల్వే వీల్, యాక్సిల్ కర్మాగారాన్ని ప్రధాని శ్రీమతి గాంధీ ఈ నెల 15న ప్రారంభించారు. ఈ కర్మాగారం రు. 150 కోట్ల ప్రపంచ బాంకు సహాయంతో నిర్మించారు.

అవినీతి కబంధ హస్తాల్లో ఇరుక్కున్న పాలనా యంత్రాంగం

సత్యపురం, సెప్టెంబరు 20:

ఇవాళ పరిపాలనా యంత్రాంగం సమాజం మొత్తం అవినీతి కబంధ హస్తాల్లో చిక్కుకు పోయివుందని రాష్ట్రీయ సంఘటన్ మంచ్ అధ్యక్షులు శ్రీమతి మేనకాగాంధీ అన్నారు.

29 నూ జాల ఆర్థిక కార్యక్రమం అనేది యీ దేశం పై జరుగుతున్న అతి పెద్ద దగా అని యిక్కడి ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ ఆమె ఆరోపించారు.

ఇటీవల ఎన్.ఎస్.యు.ఐ. సభకు వచ్చిన ప్రతిసారి ప్రవర్తించిన తీరువల్ల శ్రీమతి మేనకా గాంధీ తీవ్ర అధిక్షేపన తెలియ జేశారు.

శ్రీమతి మేనకాగాంధీ విదర్భలో రెండు రోజులపాటు పర్యటించడానికిగాను ఢిల్లీనుంచి మంగళవారం వాడు యిక్కడికి విమానంలో వచ్చారు.

పాల్కురికి సోమన సమాధి

బెంగుళూరు, సెప్టెంబరు 20:

వదునాల్గవ శతాబ్దానికి చెందినతెలుగు కవి పాల్కురికి సోమనాథుడు బెంగుళూరు జిల్లా మాగడి తాలూకాలోని కల్యగ్రామ సమీపంలో సమాధి అయ్యాడంటే ఆశ్చర్యం కలుగక మానదని బెంగుళూరునుండి శ్రీ మట్టపరాజు ఆశ్వద్దినారాయణ తెలియ జేశారు.

పాల్కురి సోమనాథుడు కల్యలోని శివరక్షక రాలు తిన్నమ్మ కీర్తిప్రతిష్టలను విని శిష్యగణంతో వెళ్లి అమెను దర్శిస్తాడు. విధివశాత్తు సోమన శైవేక్యంఅయి అక్కడే సమాధి కావటాన్ని తన్నదివీర శైవపురాణాలు ముక్తకంఠంతో ఘోషిస్తున్నాయి. కల్యదగ్గర గట్టమీది చిన్నమ గుహ ప్రక్కనవున్న వృషభమూర్తిగల చిన్నకట్టడాన్ని పాలకురికి సోమన సమాధిగా నిర్ణయించారు. డా. యమ్. విద్యానందమూర్తి, యస్. శివన్న, వి. సిద్ధగంగయ్యల పాయంతో ఈ పరిశోధన కావించారు.

తన్నదే అదికవి పంప సమాధి కరీంనగరజిల్లా జమ్మలగుట్టవద్ద ఉండటం, తెలుగు శివకవి పాల్కురికి సోమన కర్నాటకలో శివైక్యం కావటం ఆశ్చర్యకరమైన సంగతి. కర్నాటక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఈ కన్నడాంధ్ర కవి శేఖరుల సమాధులపై తగిన స్మారకమందిరాలు నిర్మించటానికి కృషిచేయాలని తద్వారా, కన్నడాంధ్ర సాహిత్యసేతువు బలపడటానికి దోహదం అవుతుందని శ్రీ పట్టపరాజు అన్నారు.

సమితి సమావేశాలు ప్రారంభం

ఐక్యరాజ్యసమితి, సెప్టెంబర్ 20:

ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం 18వ తేదీన ప్రారంభమయింది. మూడు మాసాలపాటు జరుగుతుంది. ప్రాక్పశ్చిమాల మధ్య శత్రుత్వాన్ని తగ్గించడంలో ఈ సమావేశం తోడ్పడగలదని అణ్వస్త్ర నిరాయుధీకరణపై తిరిగి చర్చలకు దోహదం చేస్తుందని ఆశిస్తున్నారు. ఈ నెల 28న వైట్‌హౌస్‌వద్ద శ్రీ రీగన్ సోవియట్ విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికోను కలుసుకోబోతున్నారు. ఇది శుభసూచనగా భావించబడుతున్నది.

శ్రీ గ్రోమికో తదితర సోవియట్ ప్రతినిధులను తీసుకువస్తున్న ఒక ఏరోఫ్లాట్ విమానం న్యూయార్కు వద్ద దిగింది.

సోమవారంనాడు శ్రీ రీగన్ సర్వప్రతినిధి సమావేశంలో ప్రసంగిస్తారు. శ్రీ గ్రోమికో మరునాడు మాట్లాడతారు, ఉభయుల ధోరణి వైట్‌హౌస్ సమావేశానికి దోహదం చేస్తుంది. పైగా సమావేశ మంతకూ అనుకూలవాతావరణం కల్పిస్తుంది.

చైతన్య, కిరణ్ ఉత్తరంపై దర్యాప్తు: దక్షిణ మధ్య రైల్వే యూనియన్ విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 20

దక్షిణ మధ్య రైల్వే యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ.వి. కే. చైతన్య, డివిజనల్ సెక్రటరీ శ్రీ పి. ఎస్. కిరణ్ నాదెండ్ల భాస్కరరావుకి, విధానమండలికి ప్రాణహాయం కలుగజేస్తామని రాసిన ఉత్తరంపై ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుని వి బిచే దర్యాప్తు చేయించాలని యూనియన్ అసిస్టెంటు జనరల్ సెక్రటరీ శ్రీ ఎస్. సుందరేశన్ స్థానిక యూనియన్ బ్రాంచ్ అత్యవసర సమావేశంలో మాట్లాడుతూ విజ్ఞప్తి చేశారు.

ఒక పత్రిక విలేకరుల సమావేశంలో శ్రీ నాదెండ్ల భాస్కరరావు ఈ ఉత్తరాన్ని విలేకరులకు చూపెట్టినట్లు శ్రీ సుందరేశన్ తెలియ జేశారు. ఆ ఉత్తరంపై పోర్టరీ సంతకాలు చేసి ఎవరో పంపినట్లు, అసలు అటువంటి ఉత్తరం వ్రాయలేదని శ్రీ చైతన్య, శ్రీ కిరణ ప్రకటించారు. అటువంటి ఉత్తరం వ్రాసినవ్యక్తిని పట్టుకోవాలనే యూనియన్‌వారు ఉద్యమం చేపట్టారని శ్రీ సుందరేశన్ అన్నారు.

ముఖ్యమంత్రిగా శ్రీ ఎన్. టి. ఆర్. తిరిగి వచ్చినందుకు వారు హర్షాన్ని వ్యక్తం చేశారు.

బస్సు ప్రమాదంలో ముగ్గురి మృతి

బరోడా, సెప్టెంబరు 20

ఇక్కడకు 35 కి॥ మీటర్లదూరంలో వున్న బండారి గ్రామం వద్ద రాత్రి రవాణా సంస్థ బస్సు ఒక బహానాన్ని గుద్దు కొనడంవల్ల ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. మరో 14 మంది గాయపడ్డారు. ఈ బస్సు మోటా పాండా నుంచి అహ్మదాబాదు వెడుతూ ప్రమాదానికి గురయిందని, గాయపడిన వారంతా పురుషులేనని, వారు ఎస్.ఎస్. టి. ఆసుపత్రిలో చేర్చబడ్డారని గ్రామీణ పోలీసు కేంద్రం తెలియ జేసింది.

ద. అఫ్రికాలో తొలి బహుళజాతి ప్రభుత్వం

కేప్‌టవున్, సెప్టెంబర్ 20:

దేశంలో తొలిసారిగా ఒకబహుళజాతి మంత్రి వర్గం క్రొత్త రాజ్యాంగం ప్రకారం ప్రమాణస్వీకారం చేసింది. అయితే మిశ్రమజాతి వారిలోను భారతీయులలోను ఇంకా తీవ్రమైన తొలగిపోలేదు. అలానే హెంద్రిక్స్, అమిరుద్దీన్ కాజీలిద్దరు మంత్రిపదవులు స్వీకరిస్తారని మొదట భావించబడింది. కాని రాజ్యాన్ని నియామకానికి కొద్దిసేపటి ముందుగా ప్రతినిధిసభా దాటి పార్టీవారు తాము ఇండియన్ చేంబర్‌లో నేషనల్ పీపుల్స్ పార్టీనుంచి మెజారిటీ రాబట్టుకున్నామని తెలిపారు. రంగజాతివారి లేబర్ పార్టీలో చీలిక తప్పదని "సాపా" వార్తాసంస్థ వెల్లడించింది.

ఎన్టీఆర్ విజయంపై హర్షం

ముస్తాబాద్, సెప్టెంబరు 20:

ముస్తాబాద్ కరీంనగరి జిల్లా సిరిసిల్లా తాలూకా ఎన్టీ ఆర్ తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని గవర్నరు ఆహ్వానించడం పట్ల ఇక్కడి ప్రజలు అనందోత్సవాలతో లారీలలో ట్రాక్టర్లలో ఎన్టీ ఆర్ జిందాబాద్ అని నినాదాలు చేస్తూ బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు.

సభకు నేరల నియోజక వర్గం తెలుగుదేశం అధ్యక్షులు శ్రీ ఎలి రాజేశ్వరరావు అధ్యక్షత వహించారు.

అఖిలపక్ష నాయకులు శ్రీయుతులు ప్రభాకరరావు రాజారెడ్డి (సి.పి.ఐ.) టి. గోపాలరావు, సి.పి.ఐ. తెలుగుదేశంపార్టీ నాయకులు శ్రీ విజయ దామోదరరావు, యం. రాజు, యం. మల్లారెడ్డి టి. రంగారెడ్, జహీరంగ సభలో ప్రసంగించారు.

నియోజక వర్గములో ని ముస్తాబాద్, పోతుగల్, గూడెం, ఇల్లంతకుంట, గంభీరావుపేట, లింగన్నపేట, కొత్తపల్లి అనేక గ్రామాలలో కూడా ఎన్టీఆర్ విజయంపై ప్రజలు ఆనందోత్సవాలతో ఊరేగింపులు జరిపినారు.

దారిదోపిడీలో నలుగురి హత్య

నెల్లూరు, సెప్టెంబరు 20:

కోడూరు పట్టణ శివారులలో గురువారాత్రి జరిగిన దారిదోపిడీలో దొంగలు ముగ్గురిని హతమార్చారని మరో నలుగురిని గాయపరిచారని పోలీసులు తెలియజేశారు.

దోపిడీదారులు నాలుగు స్కూటర్లను ధ్వంసంచేసి ప్రక్కనవున్న పొలాలలో దాచివేశారు. వారిని పట్టుకొనడానికి పోలీసు కుక్కలను రప్పించారు.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:

మహారాష్ట్ర మాజీముఖ్యమంత్రి శ్రీ ఎ. ఆర్. అంతులే నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకుని రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి వివరించారు.

తె. దే. చీలికతో ఇందిరా కాంగ్రెస్‌కు సంబంధం లేదు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల రాజకీయ పరిణామాలకు ఇందిరా కాంగ్రెస్‌దే బాధ్యత అనే ఆరోపణను అ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు శ్రీ ఎస్. డి. రమేష్‌బాబు ఖండించారు.

తెలుగుదేశం పార్టీ దానంతట అదే చీలిపోయిందని ఆయన అన్నారు.

ఒక పార్టీ నాయకునిపై 60-65 మంది శాసన సభ్యులు తిరుగుబాటు చేసినపుడు. ఆ నాయకుడు యీ విధమైన ఆరోపణలు చేయడం సమంజసం అనిపించుకోదని ఆయన వ్యాఖ్యానించారు.

హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన గృహ దహనాలకు, హత్యాకాండకు అస్థిర పరిస్థితి సాధనానికి ప్రతి ఏజెంటే బాధ్యత అని ఆయన ఆరోపించారు.

గుర్తు తెలియని శవం

తాడిపత్రి, సెప్టెంబరు 20

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా ఎల్లనూరు పోలీసుస్టేషన్ పరిధిలోని మల్లాగుండ్లి గ్రామంవద్ద గట్టమీద గుర్తుతెలియని శవం ఉన్నదని పోలీసులు తనిఖీచేస్తున్నట్లుగా సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ పి. పొన్నుస్వామి తెలిపారు.

ఆ వ్యక్తి వయస్సు 40 సంవత్సరాలు వుండవచ్చునని, బామనాయి, నలుపురంగు కలిగివుండి, సుమారు 6 అడుగుల ఎత్తు కలదని. ఒక కాటన్ షర్టు జనియను, ఎర్రని కాటన్ డ్రాయరు, ఒక ఎర్రని మొలతాడు వున్నదని, వారసులైన వారు గుర్తు పట్టుటకుగాను యల్లనూరు పోలీసుస్టేషనుకు వచ్చి అతను కలిగి వున్నవస్తువులను గుర్తు పట్టవలసిందిగా సబ్ ఇన్‌స్పెక్టరు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

తపాలశాఖ సిబ్బంది సమ్మె

దేశవ్యాప్తముగా తపాలాశాఖ వారు తలపెట్టిన జీతపుసమ్మెను తాడిపత్రిలోని యన్, ఎఫ్ పి.టి.ఇ. సంఘానికి చెందిన తపాల ఉద్యోగులు, ఎఫ్. ఎన్. పి. టి. ఓ. ఉద్యోగసంఘాలు కూడా సమ్మెలో పాల్గొని సమ్మె విజయవంతం చేసినట్లుగా తాడిపత్రి బ్రాంచి సెక్రటరీ శ్రీ జి. డి. కాదర్ బాదన్ తెలిపారు.

కాల్పులపై న్యాయ విచారణ

ఆగస్టు నెల 17వ తేదీన అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో జరిగిన పోలీసు కాల్పులపై ఈ నెల 11, 12వ తేదీలలో జరుగవలసిన సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ న్యాయవిచారణ ఈ నెల 26, 27వ తారీఖులలో జరుగుతుందని, ప్రజలు తమ అభిప్రాయాలను ఆ తేదీలలో తాడిపత్రి తాలూకా కార్యాలయంలో సబ్ డివిజనల్ మేజిస్ట్రేటుకు తెలియపరచ వచ్చునని తహశీల్దారు శ్రీ కె. చంద్రశేఖర్ పత్రికల వారికి తెలిపారు.

తాలూకాలో వర్షం

తాడిపత్రి తాలూకాలో కొన్ని చోట్ల భారీగాను, కొన్ని ప్రాంతాలలో తేలిక పాటి వర్షం పడింది. ఈ వర్షం వల్ల రైతులకు కొద్దిపాటి ఊరట వచ్చినట్లయింది, కాని వంట దిగుబడి బాగా తగ్గిపోగలదు. వేరుశనగ పంట ఇప్పటికే తాలూకాలో కొన్నిచోట్ల ఎండిపోయింది. తాడిపత్రిలో 19.4 మిల్లిమీటర్లు, యాడికిలో 49.0 మిల్లిమీటర్ల వర్షం పడినట్లు రికార్డు అయినది.

కరీంనగరంలో వినోబా జయంతి

కరీంనగర్, సెప్టెంబరు 20:

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి పక్షాన కరీంనగర్‌లో పూజ్య ఆచార్య వినోబా భావేగా జన్మదిన సందర్భం పురస్కరించుకొని ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు శ్రీ వై. హనుమంతరావు అధ్యక్షతన సభ జరిగింది. రాష్ట్ర సర్వోదయ మండలి కార్యదర్శి శ్రీ దోయినపల్లి వేంకటరామారావు సభను పారంభించారు. సర్వశ్రీ డా. యస్. కే. మొయినోద్దీన్, ఎ. జి. కె. మూర్తి, సత్యనారాయణ, యం. జగన్నాథం, వీటీ జనార్దనరావు, సజ్జన సత్యనారాయణ రావు, తోగరాజమోళి, పి. యస్. వి. యన్. శర్మ మరియు ఎడ్మల రామచంద్రా రెడ్డి ప్రభృతులు ఆచార్య వినోబా గారి జీవిత చరిత్రలోని ఘట్టములను వివరిస్తూ ప్రసంగించారు. ప్రకాశం శ్రీ మందాల రాజేశం, వినోబా దీని గూర్చి వ్రాసిన తన స్వీయ కవితలు చదివి వినిపించారు.

దతనంతరం శ్రీ పుంటపాల కళా సమితి వారు సంగీతకచేరి చేశారు. సర్వోదయ అభిమాని శ్రీ ఎ. బి. నిర్వాంగరావు సర్వోదయ కార్యాలయానికి చేసిన సంఘసేవకు గుర్తింపుగి ఖద్దరు శాలువతో సత్కరింపబడెను.

భూదాన ఉద్యమమును ప్రశంసిస్తూనే వక్తలు విన్న విన్న అభిప్రాయములు ప్రకటించిన తరువాత సమావేశ అధ్యక్షులు శ్రీ వై. హనుమంతరావు సమాధానలు చెప్పారు.

నేడే చూడండి నేడే చూడండి

23 వ తేది ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

సుదర్శన్ 35 ఎం ఎం: 11-15 2-15 6-00 9-00

మంజు: 11-00 2-15 6-00 9-00

శోభన: 11-00 2-15 6-00 9-00

మీరా: 11-00 2-15 6-00 9-00

కోణార్క్: 11-45 3-00 6-45 9-45

శ్రీదేవి: 11-45 3-00 6-45 9-45

రాధిక: 11-45 3-00 6-45 9-45

సత్యం 70 ఎం ఎం: 11-45 3-00 6-45 9-45

కాకతీయ పిక్చర్ ప్యాలెస్ ఎ/సి వరంగల్ అశోక్ ఎ/సి హుజురాబాద్

వినోదా డీలక్స్ ఎ/సి ఖమ్మం లలిత మహల్ ఎ/సి సికింద్రాబాద్

అడ్వాన్సు బుకింగ్: సుదర్శన్ 35 ఎం ఎం, శ్రీదేవి మరియు శోభనలలో రోజు ఉ. 11 నుండి 1 గం. వరకు మరియు సా. 4 నుండి 5 గం. వరకు గలదు, మిగిలిన అన్నిథియేటర్లలో ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును.

— శ్రీ వెంకటకృష్ణ

నేడే ఉదయంఆటతో బ్రహ్మాండమైనవిడుదల

నేటి నుండి 23 తేదీ ఆదివారం వరకు రోజూ 4 ఆటలు

గీతా ఆర్ట్స్ పిక్చర్స్ యమలీల SRI BALAJI FILMS

కె.మహేంద్ర కె.వాసు

సత్యం • యం.బి.రఘు • పేరాల • నాయని మహేశ్వరరావు

సుదర్శన్ 70 ఎంఎం ఎ/సి హైదరాబాదు 11-30 2-30 6-00 9-00

శీష్ మహల్ అమీర్‌పేట 10-00 3-00 6.45 9-45

ప్రశాంత్ ఎ/సి సికింద్రాబాదు 11-00 2-15 6-00 9-00

షా థియేటర్ హిమాయత్ నగర్ 11-00 2-00 6-00 9-00

శ్రీరమణ ఎ/సి అంబర్‌పేట 11-00 2-00 6-45 9-45

గీత ఎ/సి రామచంద్రాపురం 11-45 2-45 6-45 8-45

షామ్ ఎ/సి కైరతాబాద్ 11-15 2-15 6-00 9.00

కృష్ణ చిత్రమందిర్ ఖమ్మం 11-45 3-00 6-45 9-45

లత ఎ/సి నాంపల్లి (రోజూ ఉ. 10-45 గం.కు)

రాధిక ఎ/సి వరంగల్ దుర్గాకళామందిర్ వరంగల్ గీత్ ఎ/సి హన్మకొండ

ప్రభాత్ విజయవాడ నటరాజ్ గజపతిపురం (ఉదయం ఆటలు మాత్రమే)

అడ్వాన్సు బుకింగ్:- అన్ని థియేటర్లలోను ప్రతి ఆటకు ఒక గంట ముందుగా ఇవ్వబడును.

— శ్రీ దాలాజి విరింద్ డిస్టా.

నవ వనితా పక్ష పత్రిక కలువబాల తప్పక చదవండి

నేడే బ్రహ్మాండమైన విడుదల



"ఖానూన్ క్యా కరేగా"

KANOON KYA KAREGA

డా॥ దాన్ని పింజోగ్స్, సురేష్ వాడికాయ్, దీప్తి నావల్, ఆషా సచ్‌దేవ్ & వరత్ సక్సేనా.

నేటి నుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు

ప్రభాత్ 35 ఎంఎం 10-45 1-45 5-00 8-00

సంతోష్ 70 ఎంఎం 11-30 3-15 6-15 9-15

సవరంగ్ 11-30 3-00 6-00 9-00

నటరాజ్ 70 ఎంఎం 11-30 2-30 6-00 9-00

అడ్వాన్స్ బుకింగ్:- సంతోష్‌లో ఉ. 11 నుండి 1 గంట వరకు, సవరంగ్, నటరాజ్ ప్రభాత్‌లలో: ఉ. 11 నుండి 1 గం వరకు & సా. 4 నుండి 6 గం. వరకు. —చార్మినార్ ఎంటర్ ప్రైజెస్ రిలీజు.

నేడే బ్రహ్మాండమయిన విడుదల!

తారీ వరోఫ్ మరియు అనిల్ కపూర్ నేటి సంచలన నటులు మొదటి సారిగా కలిసి నటించిన గొప్ప యాక్షన్ చిత్రం.



'అందర్ బాహర్'

తారీ వరోఫ్, అనిల్ కపూర్, మూన్ మూన్‌సేన్ కిమ్, పరీక్షిత్ సహాని, గుల్షన్, గ్రోవర్, కాజల్ కిరణ్ గుర్‌బచన్‌సింగ్ మరియు దాన్ని.

సూర్య 70 ఎంఎం ఎ/సి- తిలక్ రోడ్ అడిక్స్ (ఇప్పుడు క్రొత్త మేనేజమెంటు క్రింద) 11-30 2-30 5-30 8-30

లంబా 70 ఎంఎం 12-00 3-30 6-30 9-30

అమరావతి 11-45 2-45 5-45 8-45

రాజా డీలక్స్ 11-15 2-45 5-45 8-45

విమల్ 11-30 2-30 6-00 9-00

మిలన్ 11-30 2-30 5-30

అడ్వాన్సు బుకింగ్: ప్రతి ఆటకు ఒక గంట ముందుగా యివ్వబడును.

— శక్తి ఎంటర్ ప్రైజెస్ విడుదల